
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
★★★★★
అమరావతి
విజయవాడ
గురువారం 3 ఆగస్టు 2017



జీవనదుల పరిరక్షణే లక్ష్యం



ప్రకాశం బ్యారేజీ వద్ద యాత్రను ప్రారంభిస్తున్న కృష్ణానది పరిరక్షణ కమిటీ సభ్యులు, రామన్ మెగసెసె అవార్డు గ్రహీత డాక్టర్ రాజేంద్రసింగ్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితరులు - మెయిన్...

కంచికచర్ల - నందిగామ ఔటర్‌కు

మోక్షం ఎప్పుడు?

- కేంద్రం నుంచి నిధుల విడుదలలో జాప్యం
- తరచూ ప్రమాదాలు

7



లైట్ ఓకే...

- రూ.4,273 కోట్ల వ్యయం
- రైలులో 2 - 6 కోచ్‌లు
- కిలో మీటరుకు రూ.164.16 కోట్లు
- తగ్గనున్న భూసేకరణ భారం

మెట్రో ఉంటుందా... ఉండదా...?

ఉంటే భారీ మెట్రోనా... లేక లైట్ మెట్రోనా...?

ఇత్యాది ప్రశ్నలకు తెరపడింది. బుధవారం సీఆర్డీయే వారాంతపు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లైట్ మెట్రోకే తన ఓటు వేశారు. జర్మనీకి చెందిన ప్రజా రవాణా రంగ నిపుణుడు ఎడ్వర్ట్ డాట్సన్ సూచనలకు సర్కారు సరేనన్నది. లైట్ మెట్రో నిర్ణయంతో ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ భారం కూడా తగ్గనున్నది. ఇక కేంద్ర నుంచి కూడా అనుమతి వస్తే పనులు పట్టాలెక్క నున్నాయి.

9





వజ్రాయుధం

ముగిసిన స్పెషల్ డ్రైవ్...

- 52,529 మంది నమోదు
- విజయవాడ సెంట్రల్‌లో అత్యధికం, తిరువూరులో అత్యల్పం
- చేర్పులు, మార్పులకు 16,342 దరఖాస్తులు

*ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం. మంచి నేతలను ఎన్నుకోవడానికి సాధనం. అందుకే మాకూ ఓటు కావాలంటూ జిల్లాలో **52,529** మంది దరఖాస్తు చేశారు. కొత్త ఓటర్ల కోసం జూలై 1 నుంచి 31 వరకు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువత కోసం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో అత్యధికంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఓటర్ల నమోదు జరిగింది. అత్యల్పంగా నమోదు తిరువూరులో కనిపిస్తోంది. జాబితాల్లో చేర్పులు, మార్పులకు 16 వేలకు పైగా విజ్ఞప్తులు వచ్చాయి. జూలై 31తో నమోదు ప్రక్రియ పూర్తి కాగా పరిశీలన అనంతరం సెప్టెంబరులో ఓటర్ల తుది జాబితా విడుదల చేయనున్నారు.*

17

ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం

- లూబ్రికెంట్స్ తయారీ పరిశ్రమ దగ్ధం
- సంస్థలో ముందస్తు జాగ్రత్త చర్యలు నిల్
- రూ. కోటి ఆస్తినష్టం

20





సందేహాల నివృత్తి కోసం వచ్చిన వారితో ఆడిట్ కార్యాలయాల్లో సందడి




విజయవాడలో ఎస్.ఏ.నాయుడు కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టిన్, పాన్ సౌలభ్యకేంద్రం

- అబద్దాలు చెబితే అడ్డంగా దొరికిపోతారు
- జిల్లాలో ప్రస్తుతం 40 వేలమందికి పైగా చెల్లింపుదారులు
- చెల్లింపుదారుల కోసం గాలం వేస్తున్న అధికారులు
- టాప్ పన్ను చెల్లింపుదారులు 20 వ్యాపార సంస్థలు
- రూ 6.16 కోట్లు పన్ను చెల్లించిన మిల్క్‌ఫ్యాక్టరీ యాజమాన్యం

పన్నుల వల

పన్నుపరిధిలోకి ఎంత మంది వస్తారోనన్న దానిని అన్వేషించే క్రమంలో వ్యాపారులకు గాలం వేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,89,834 మంది ఇప్పటివరకు ఇ-ఫైలింగ్‌లో రిటర్న్‌లు దాఖలు చేశారు. జిల్లా నుంచి సుమారు 40 వేలమందికి పైగా ఉంటారని అంచనా...

సాంకేతికత పట్టిస్తుంది : ప్రముఖ ఆడిటర్ ఎస్.ఎ.నాయుడు



పన్ను చెల్లింపుదారులు ఇంకా పెరగాలి. పన్ను చెల్లింపు విషయంలో ఎటువంటి జాప్యం పనికిరాదు. అలాగే రిటర్న్‌లలో వివరాలు కూడా తప్పుగా నమోదు చేయకూడదు. వివరాలు తప్పుగా నమోదు చేసి మాకేమిలే అని భరోసాగా కూర్చుంటే ఇబ్బందులలో పడతారు. ఇప్పటి వరకు రెండు మూడు పాన్‌కార్డులను కొందరు వినియోగించారు. అయితే విజయవాడలో ఇటువంటి దాఖలాలున్నట్లుగా సమాచారం లేదు. రెండు మూడు పాన్‌కార్డులుంటే, ఆదాయ వనరులను కూడా వేర్వేరుగా చూపించి టాక్స్ రిటర్న్ కోరేవారు. ఇటువంటి పనులు చేయకుండా ఉండడం కోసమే ఇప్పుడు రిటర్న్‌లకు ఆధార్ లింక్ చేయమని ఆదాయ పన్ను శాఖ సమయం కూడా ఇచ్చింది. ఆధార్ నెంబరుతో ఆ వ్యక్తికున్న ఆస్తుల వివరాలన్నీ బయటికొస్తాయి. దీంతో దాచిపెడితే చిక్కుల్లో చిక్కుకోవాల్సిందే. వాస్తవ వివరాలను వందమందిలో పదిమంది వెల్లడించరని మాకున్న సమాచారం. ఆధార్ లింక్ చేయడం వల్ల ఆడిటర్లకు కూడా మదింపు చేయడానికి చాలా సులువుగా ఉంటుంది. ఆడిటింగ్ కార్యాలయంలో పాన్, టిన్ కార్డులను, ఆధార్ అనుసంధానం కోసం ఒక విభాగాన్ని ఏర్పాటు చేశాం. ఇటువంటి విభాగం మరెక్కడా లేదు. ఆ తరువాత బయట ఉండే రెండు మూడు కంపెనీలలో ఆధార్‌కార్డును తీసుకోవచ్చు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

"ఆదాయ పన్ను రిటర్న్‌లు సకాలంలో దాఖలు చేయండి, పన్ను మినహాయింపులను కూడా ఖచ్చితమైన వివరాలతో కోరండి, పన్ను చెల్లించి దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి సహకరించండి" అనే నినాదాలతో ఆదాయ పన్నుశాఖ ప్రచార హోరు కురిపిస్తోంది. ఈ మేరకు పన్ను చెల్లింపు దారులు ఏ మేరకు సిరులు కురిపిస్తారన్నది వేచి చూడాలి. విజయవాడలో దాదాపు 12 నుంచి 15 వేల మంది పన్ను చెల్లింపు దారులు ఉన్నట్లు అంచనా. ఆదాయ పన్ను శాఖ అధికారులు

ఆదాయ పన్నుశాఖ పరిధిలోకి వచ్చే వారి వివరాలను ప్రభుత్వం ప్రకటించింది. జిల్లా పరిస్థితికి వస్తే అనలిస్టుల అంచనాల మేరకు ఐదు లక్షలకు మించి ఆదాయం ఉన్న వారు సుమారు 25 వేల మంది దాకా ఉన్నారు. వీరి సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. 5 నుంచి పది లక్షల ఆదాయం పొందేవారు సుమారు పది వేల మంది వరకు ఉంటారు. 10 నుంచి 20 లక్షలలోపు ఆదాయం పొందేవారు సుమారు రెండు వేల మంది ఉన్నారని అంచనా. అలాగే 20 నుంచి 40 లక్షల ఆదాయం వచ్చేవారు 2,500 మంది ఉంటారు. 50 లక్షల నుంచి కోటి ఆదాయం ఉన్న వారు సుమారు 900 నుంచి 1000 వరకు ఉంటారని అంచనా. అయితే పూర్తిగా అధికారిక లెక్కలు వస్తే ఈ సంఖ్యలో మార్పు ఉండే అవకాశం ఉంది. ఆదాయ పన్ను శాఖ కూడా ఏరోజు కారోజు దేశవ్యాప్త, రాష్ట్రవ్యాప్తంగా రిటర్న్‌లు దాఖలు చేసిన వారు, పన్ను చెల్లింపుదారుల వివరాలను వెబ్‌సైట్‌లో పెడుతోంది.

గత ఏడాది పెద్ద నోట్ల రద్దు అనంతరం కేంద్ర ప్రభుత్వం నల్లధనాన్ని వెలికితీసేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఎక్కువ మందిని ఆదాయ పన్ను శాఖ పరిధిలోకి తీసుకురావటానికి వివిధ రకాలుగా ఒత్తిడి పెంచింది. బ్యాంకు లావాదేవీల విషయంలో కూడా పలు నియంత్రణలను ఆర్‌బీఐ ప్రకటించింది. నగదు లావాదేవీలలో పారదర్శకత పెరుగుతుండటంతో ప్రజలు కూడా తమ ఆదాయాన్ని ప్రకటించేందుకు సిద్ధపడుతున్నారు. 2017 మార్చితో ముగిసిన ఎసెస్‌మెంట్ సంవత్సరానికి రిటర్న్‌లు దాఖలు చేయడానికి జూలై 31 వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని ప్రకటించినా, రెండు, మూడు రోజుల పాటు సర్వర్ మొరాయించడంతో ఈనెల ఐదు వరకు గడువును పెంచారు. ముందుగా రిటర్న్‌లు దాఖలు చేయాలని, అధార్ నెంబరును అనుసంధానం చేయడానికి ఆగస్టు నెలాఖరు వరకు సమయం తీసుకోవచ్చునని ఆదాయ పన్నుశాఖ ప్రకటించింది. దీనిని రెండు అర్థాలుగా చెబుతున్నారు. సర్వర్ మొరాయించడం ఒక కారణం కాగా, సమయం ఇస్తే ఇంకా మరికొంతమంది రిటర్న్‌లు దాఖలు చేయడానికి అవకాశం ఉంటుందని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

విజయవాడలో అత్యధికంగా పన్ను చెల్లించేవారు సుమారు 20 మంది మాత్రమే ఉన్నారు. వీటిలో అత్యధికంగా పెద్ద పెద్ద వ్యాపారస్తులే ఉన్నారు. జిల్లా పాల ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ కిందటి ఎసెస్‌మెంట్ ఇయర్‌కు రూ 6.16 కోట్లు పన్ను చెల్లించింది. అంతకుముందు ఎసెస్‌మెంట్ ఇయర్‌కు రూ 4.84 కోట్లు పన్ను చెల్లించింది. ఇటీవల కొద్ది రోజుల క్రితం అత్యధికంగా పన్ను చెల్లించిన వారికి ఆదాయపన్నుశాఖ సత్కారం కూడా చేసింది.. మిల్క్ ఫ్యాక్టరీ ఎండీ బాబూరావు సత్కారం అందుకున్న వారిలో ఒకరు. ఆయన మాట్లాడుతూ, పన్ను చెల్లించే విషయంలో తాము చాలా ముందుం టామని తెలి పారు. ముందు పన్ను చెల్లించిన తరువాతే తాము ఏపనైనా చేస్తామని తెలిపారు. ఏటికేడాది పన్ను చెల్లింపు మొత్తం కూడా రెండు నుంచి మూడు కోట్ల వరకు పెరుగుతోందని చెప్పారు. పన్ను చెల్లిస్తే ఉండే ఆనందం ఇంక దేంట్లోను ఉండదని వ్యాఖ్యానించారు.



డాక్టర్ బాబూరావు, మిల్క్ ఫ్యాక్టరీ ఎండీ

చైతన్యానికి సంకేతం




ప్రతి ఏడాది ఆదాయ పన్నుదారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది.. ఇంకా పెరగాలి, ఇది జనచైతన్యానికి సంకేతం. ఆదాయ పన్ను శాఖ నైపుణ్యానికి, ప్రజల నైతిక విలువలకు, పన్ను చెల్లింపు బాధ్యతకు చక్కటి నిదర్శనం. ఈ ఫైలింగ్ ద్వారా రిటర్న్‌లు దాఖలు చేయవచ్చు. పన్నుచెల్లింపుదారులకు అయకార్ సేవా సంస్థలు సహకరిస్తున్నాయి. పన్ను చెల్లించడం బాధ్యతగా భావించాలి. ముఖ్యంగా రిటర్న్‌లు దాఖలు చేసే వారు తమ పుట్టినతేదీని తప్పు వేస్తే ఇబ్బందులు ఎదురవుతాయి.

ఆదాయ పన్నుశాఖ జాయింట్ కమిషనర్ సత్యానంద్

ఎవరెవరు ఏయే రిటర్న్‌లు దాఖలు చేయాలో తెలుసా?

1 వ నెంబరు రిటర్న్ వేతనాలు, ఇల్లు ద్వారా ఆదాయం రూ. 50 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయం వచ్చేవారు
2 వ నెంబరు హిందూ అన్‌డివైడెడ్ ఫ్యామిలీకి సంబంధించినది
3 వ నెంబరు వ్యక్తులు, హిందూ అన్‌డివైడెడ్ ఫ్యామిలీ(హెచ్‌యుఎఫ్), ఆస్తులు, వ్యాపారాలున్నవారు
4వ నెంబరును సుగమ్ అని కూడా పిలుస్తారు. వ్యాపారులు, వృత్తిదారులు
5వ నెంబరు వ్యక్తులుగా కాకుండా హెచ్‌యుఎఫ్ తదితరులు
6వ నెంబరు సెక్షన్ 11 ప్రకారం క్లియర్ చేయని కంపెనీలు
7 139-4ఎ, 139(4బి),139(4సి),139(4డి) 139 (4ఇ),139(4ఎఫ్) కిందకు వచ్చేవారంతా.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 11 నుంచి నుంచి సెప్టెంబర్ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ ఒకటి వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాల కారణంగా ఎటువంటి సేవా టికెట్లు దర్శనాలు, జారీచేయబడవు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపి వేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొంద వచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

సాయం చేస్తారని వెళితే...

• ఏసీబీ ఉద్యోగిని పట్ల జీఆర్పీ సిబ్బంది దురుసు ప్రవర్తన • బ్యాగ్, ల్యాప్‌టాప్ లాక్కొని స్టేషన్‌లో నిర్బంధం • ఎస్పీ, డీఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితురాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

తోటి ఉద్యోగులే కదా అని సాయం కోసం వెళ్లిన ఉద్యోగినికి విజయవాడ జీఆర్పీ స్టేషన్‌లో చేదు అనుభవం ఎదురైంది. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఆమె ఆ సిబ్బంది అసలు రూపం ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా చూడాల్సి వచ్చింది. ఈ సంఘటన రైల్వేస్టేషన్‌లో మంగళవారం రాత్రి జరిగింది. కామయ్యతోపు గ్రామానికి చెందిన ఉషారాణి అవినీతి నిరోధక శాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు. కొంతకాలంగా థైరాయిడ్‌తో బాధపడుతున్న ఆమె పరీక్షలు చేయించుకోవడానికి విశాఖపట్నం వెళ్తుంటారు. వాటిని తీసుకుని హైదరాబాద్‌లోని వైద్యుల వద్దకు వెళ్తారు. ఈ క్రమంలోనే ఉషారాణి కుమార్తెను తీసుకుని విశాఖపట్నం వెళ్లేందుకు మంగళవారం రాత్రి విజయవాడ రైల్వేస్టేషన్‌కు వెళ్లారు. రైళ్లన్నీ రద్దీగా ఉండడంతో టికెట్ తీసుకోలేదు. ఆరో నంబర్ ప్లాట్‌ఫాంపై ఉన్న రైల్వే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. తన గుర్తింపు కార్డును చూపించి, విశాఖపట్నం వరకు బెర్త్ ఇప్పిస్తే టికెట్ తీసుకుంటానని, సాధారణ బోగీలో ప్రయాణించే పరిస్థితి లేదని చెబుతుండగా ఎస్సై మదన్‌మోహన్, కింది స్థాయి సిబ్బంది ఒక్కసారిగా రెచ్చిపోచి నానా దుర్భాషలాడారు. ఉషారాణి చేతిలో బ్యాగ్‌ను, కుమార్తె మెడకు తగిలించుకున్న ల్యాప్‌టాప్ బ్యాగ్‌ను బలవంతంగా లాక్కున్నారు. వారు కదలకుండా లోపలే కూర్చో బెట్టారు. దీంతో ఉషారాణి ఆగ్రహానికి గురై కొన్ని పరుష పదజాలాన్ని ఉపయోగించారు. దీన్ని మాత్రం సిబ్బంది సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. ఈ ఘటనతో షాక్ తిన్న ఉషారాణి ప్రయాణాన్ని రద్దు చేసుకుని ఇంటికి వెళ్లిపోయారు. ప్రతిరోజూ డీఎస్ఆర్ (డైలీ స్టేషన్ రిపోర్టు)ను డీఎస్పీకి చెప్పేసిబ్బంది ఈ ఘటన గురించి మాత్రం చెప్పలేదు. బాధితురాలు ఈ ఘటనపై బుధవారం రైల్వే ఎస్పీ కె.వి.మోహన రావుకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. సమాచారం అందుకున్న సిబ్బంది మరుక్షణమే రాత్రి చిత్రీకరించిన వీడియోను డీఎస్పీకి వాట్సాప్ ద్వారా పంపారు. ఎస్పీ మోహనరావు సీఎంతో జరిగిన సమావేశంలో ఉండటంతో డీఎస్పీ సత్తిబాబుకు దీనిపై ఫిర్యాదు చేశారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న బ్యాగ్‌లను ఇప్పించారు. బాధితురాలిని, ఘటన జరిగినపుడు విధుల్లో ఉన్న సిబ్బందిని పిలిపించి విచారించడంతో పాటు, ప్లాట్ ఫాంపై ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తామని డీఎస్పీ చెప్పారు.



భార్యపై గొడ్డలితో దాడి

చెట్టుకు ఉరేసుకొని భర్త ఆత్మహత్య

దాములూరు (ఇబ్రహీంపట్నం): భార్యపై గొడ్డలితో దాడికి పాల్పడిన భర్త చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన దాములూరులో బుధవారం తెల్లవారుజామున జరిగింది. తీవ్రంగా గాయపడ్డ భార్యను మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దాములూరు గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ (50) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భార్య మస్తాన్‌బీని కొంతకాలంగా వేధింపులకు గురి చేస్తున్నాడు. మస్తాన్‌కు మతిస్థిమితం లేదని కొద్దిరోజుల క్రితం వైద్యం కూడా చేయించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో బుధవారం తెల్లవారుజామున ఘర్షణ పడి ఒక్కసారిగా గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాల పాలైన మస్తాన్‌బీ అపస్మారక స్థితిలో పడిపోయింది. దీంతో ఆమె మృతి చెందిందని భావించిన మస్తాన్ సమీప పొలంలోకి వెళ్లి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భార్య పరిస్థితి విషమం



తీవ్రంగా గాయపడ్డ మస్తాన్‌బీ, ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ మస్తాన్



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీసీపీ క్రాంతి రాణా టాటా

రౌడీషీటర్లు నేరాలకు పాల్పడితే కఠిన శిక్ష: డీసీపీ

గవర్నర్‌పేట (వన్‌టౌన్): నేరాలకు పాల్పడే రౌడీషీటర్లకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని డీసీపీ క్రాంతి రాణా టాటా అన్నారు. గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ ఆవరణలో సౌత్‌జోన్ పరిధిలోని గవర్నర్‌పేట, సూర్యారావుపేట, కృష్ణలంక పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సౌత్‌జోన్‌లో 50 మందిపై రౌడీషీట్లు తెరిచామని, నగరంలో బ్లేడ్ బ్యాచ్, గంజాయి వ్యసనపరులపై గట్టి నిఘా పెట్టామన్నారు.

నేరాలు తగ్గించేందుకు నగర శివారు ప్రాంతాల్లో నిర్బంధ తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు.

ఇన్‌చార్జ్ ఏసీపీ రాజగోపాల్, సీఐలు పవన్‌కుమార్‌రెడ్డి, వినయ్‌మోహన్, చంద్రశేఖర్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

'బాలింతపై యాసిడ్' కేసులో

ప్రభుత్వాసుపత్రి ఎఫ్‌ఎన్‌వో సస్పెన్షన్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

హనుమాన్‌పేటలోని పాత ప్రభుత్వాసుపత్రిలో బాలింత ప్రియాంక కాలుపై యాసిడ్ పోసి గాయపరిచిన ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లీ (ఎఫ్ఎన్‌వో) షరిఫాను అధికారులు బుధవారం సస్పెండ్ చేశారు. మంగళవారం జరిగిన ఈ సంఘటనపై ఆస్పత్రిలో అధికారులు విచారణ చేపట్టారు. ప్రాథమిక విచారణలో తమ పట్ల దురుసుగా ప్రవర్తించిన ఎఫ్ఎన్‌వోపై చర్యలు తీసుకోవాలని, తమకు వైద్యం విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని ప్రియాంక బంధువులు రాసివ్వడంతో ఎఫ్ఎన్‌వోను సస్పెండ్ చేశారు. పెనమలూరు మండలం తాడిగడపకు చెందిన ప్రియాంకకు గత నెల 15వ తేదీన ఆపరేషన్ జరిగింది. అయితే కుట్లు తీయడానికి ఆమెను ఆస్పత్రిలోనే ఉంచారు. అయితే ఆమెకు శనివారం ఎనిమా చేశారు. దీనికి గాను ఆమెను ఎఫ్ఎన్‌వో రూ.200 లంచం అడిగింది. దీంతో ప్రియాంక బంధువులు రూ.50 మాత్రమే ఇవ్వడంతో ఎఫ్ఎన్‌వో తిరస్కరించి, దుర్భాషలాడడంతో వివాదం జరిగింది.

గంజాయి విక్రయిస్తున్న రౌడీషీటర్ అరెస్టు

పాయకాపురం: గంజాయి విక్రయిస్తున్న రౌడీషీటర్‌ను పాయకాపురం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వాంబేకాలనీకి చెందిన రౌడీషీటర్ ఖాసీం (46) కాలనీలో గంజాయి విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి అరకిలో గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

కానూరులో చోరీ

రూ.3.30 లక్షల సొత్తు అపహరణ

కానూరు (పెనమలూరు): కానూరు మురళీనగర్‌లోని ఇంట్లో చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. మురళీనగర్‌కు చెందిన గన్నా శ్రీనివాసరావు స్థానిక ప్రెస్టేజ్ కంపెనీలో గుమస్తాగా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం శ్రీనివాసరావు అతని భార్య ఉద్యోగాలకు వెళ్లిపోయారు. తండ్రి గేదెలను తోలుకుని పొలం వెళ్లాడు. మధ్యాహ్నం శ్రీనివాసరావు తండ్రి ఇంటికి రాగా ప్రధాన ద్వారం లోపల గడియపెట్టి ఉంది. వెనకకు వెళ్లిచూడగా వంటగది తలుపులు తెరిచి సామాన్లు చిందరవందరగా పడి ఉన్నాయి. బెడ్‌రూమ్‌లోకి వెళ్లి చూడగా బీరువాలోని బంగారపు వస్తువులు, రూ.30 వేలు, మొత్తం రూ.3.30 లక్షల సొత్తు దుండగులు అపహరించుకుపోయినట్లు గుర్తించారు. రాత్రి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఎస్సై మహేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బహిష్కరణ రౌడీషీటర్ అరెస్టు

పాయకాపురం: నగర బహిష్కరణలో ఉన్న మరో రౌడీషీటర్‌ను పాయకాపురం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. గత మూడు రోజుల్లో నగర బహిష్కరణలో ఉన్న ఇద్దరు రౌడీషీటర్లను అరెస్టు చేయడం చర్చనీయాంశమైంది. వాంబేకాలనీకి చెందిన మట్టపర్తి శివదుర్గాప్రసాద్ అలియాస్ కోతల శివ(30)పై పాయకాపురం పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటు ఉంది. గత మార్చి నెలలో ఇతనిపై నగర బహిష్కరణ వేటు పడింది. అయినా నగరంలోనే తిరుగుతున్నాడనే అనుమానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎస్సై శివప్రసాద్ నిఘా ఉంచి సింగ్‌నగర్ డిస్నీలాండ్ వద్ద తిరుగుతున్న కోతల శివను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద కిలోన్నర గంజాయి ఉందని, కాలనీలో గంజాయి అమ్ముతున్నాడని పోలీసులు తెలిపారు.

బ్యాంకు ఉద్యోగినంటూ బురిడీ

• ఖాతా వివరాలు తెలుసుకుని రూ.90 వేలు డ్రా

పాయకాపురం: బ్యాంకు ఉద్యోగినంటూ బ్యాంకు ఖాతా వివరాలు తెలుసుకుని రూ.90 వేలు కాజేసిన గుర్తు తెలియని వ్యక్తిపై ఓ మహిళ సత్యనారాయణపురం పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. ముత్యాలంపాడులో నివసిస్తున్న పెనుమత్స రుక్మిణికి గత నెల 31న గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి తాను బ్యాంకు ఉద్యోగినంటూ పరిచయం చేసుకున్నాడు. ఆమె బ్యాంకు ఖాతాతో పాటు భర్త ఖాతా వివరాలు కూడా తెలుసుకున్నాడు. అనంతరం మీ ఏటీఎం కార్డు నెంబర్‌తో పాటు పిన్ నంబర్లు చెప్పాలని ఇది కేవలం రిఫరెన్స్ కోసమేనని నమ్మించాడు. దీంతో ఆమె వివరాలన్నీ చెప్పింది. అనంతరం ఆమె భర్త ఖాతా నుంచి మంగళవారం రూ.90 వేలు డ్రా అయ్యాయి. దీంతో బాధితురాలు జరిగిన విషయమై సత్యనారాయణపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి ఆత్మహత్య

విద్యాధరపురం: భవానీపురం అవుట్ ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడినట్లు బుధవారం రాత్రి భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. అవుట్ ఏజెన్సీ ప్రాంతంలో సంగం శ్రీనివాసరావు దంపతులు కూలి పనులు చేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు సంగం రూప్‌తేజ్ (15) ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. జ్వరం కారణంగా రెండు రోజుల నుంచి కళాశాలకు వెళ్లకుండా ఇంటి వద్ద ఉంటున్నాడు. బుధవారం ఉదయం శ్రీనివాసరావు దంపతులు కూలి పనులకు వెళ్లగా, ఒంటరిగా ఉన్న రూప్‌తేజ్ ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వెలగలేరు రేషన్ దుకాణానికి దరఖాస్తుల ఆహ్వానం

జి.కొండూరు: మండలంలోని వెలగలేరు గ్రామంలో రేషన్ దుకాణం నడిపేందుకు ఎస్టీ కేటగిరికి చెందిన ఆసక్తి గల నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కె.సుధారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 సాయంత్రం 5 గంటల లోపు విజయవాడ సబ్ కలెక్టరుకు దరఖాస్తులు పంపాలని ఆమె పేర్కొన్నారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర:
గౌతమ్‌నంద

'చింతలపూడి' పైలాన్‌కు స్థల పరిశీలన



స్థలం పరిశీలిస్తున్న ఆర్డీవో రంగయ్య, తదితరులు

రెడ్డిగూడెం: గోదావరి జలాలను సాగర్‌కాలువల్లోకి తీసుకొచ్చే చింతలపూడి ఎత్తిపోతల పథకానికి ఈ నెలాఖరులో సీఎం చంద్రబాబు ఆవిష్కరించే పైలాన్‌కు మద్దులపర్వ ఎన్ఎస్పీ కాలువ 5.5 కిలోమీటర్ వద్ద స్థలాన్ని బుధవారం నూజివీడు ఆర్డీవో రంగయ్య, డీఎస్పీ శ్రీనివాస్‌లు పరిశీలించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే స్థలాన్ని కూడా ఎ.కొండూరు రోడ్డులోని శ్రీరాంపురం ఆర్‌అండ్‌బీ రహదారి పక్కన పరిశీలించారు. కార్యక్రమంలో విస్సన్నపేట 25 డీసీ చైర్మన్ నాదెళ్ల చెన్నకేశవరావు, కె.విజయబాబు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలి



ఆహారజ్యోతి కార్యక్రమంలో మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి

రెడ్డిగూడెం: సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పించి ఆరోగ్యవంతమైన పంటలు పండించేందుకు కృషి చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆహారజ్యోతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలు, డ్వాక్రా సంఘాల్లోని సభ్యులు గ్రామాల్లోని రైతులకు సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే లాభాలను వివరించాలని కోరారు. సీడీపీవో ఇందిరాకుమారి మాట్లాడుతూ చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణనాయక్, డాక్టర్ సరళ, వాణిసుజాత, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

డ్వాక్రా సభ్యులు మరుగుదొడ్లు నిర్మించుకోవాలి



ముచ్చనపల్లిలో అవగాహన కల్పిస్తున్న కృష్ణకుమారి

రెడ్డిగూడెం: డ్వాక్రా గ్రూపులో ఉన్న ప్రతి సభ్యురాలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ముచ్చనపల్లి వీవో అధ్యక్షురాలు కృష్ణకుమారి పేర్కొన్నారు. మండలంలోని ముచ్చనపల్లి గ్రామంలో చైతన్య గ్రామాఖ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఐఎస్ఎల్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారికి గ్రూపు నుంచి రూ.15 వేలు మంజూరు చేసి వారికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బుక్ కీపర్ నాగమణి పాల్గొన్నారు.

కీలక పోస్టులకూ ఇన్‌చార్జిలేనా...!

● విజయవాడ రూరల్‌లో ఎంఈవో, ఏఈ, ఈవోఆర్‌డీ పోస్టులు ఖాళీ



విజయవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయ భవనం

విజయవాడ రూరల్: మండలంలో కీలకమైన మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ మూడు పోస్టులను భర్తీ చేయకపోవటంతో ఇన్‌చార్జిలను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నెల రోజుల క్రితం మండల విద్యాశాఖాధికారి పోస్టు ఖాళీ కాగా, గన్నవరం ఎంఈవో బీజే మార్గరెట్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తాజాగా మండల పంచాయతీరాజ్ ఏఈ పోస్టు ఖాళీ అయింది. దీనికీ ఎవరినీ నియమించలేదు. దీంతో జి.కొండూరు మండల ఏఈకి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈఓఆర్‌డీగా ఉన్న ఆర్.దివాకర్ పదోన్నతిపై కైకలూరు ఎంపీడీవోగా నియమితులయ్యారు. దీంతో పాతపాడు పంచాయతీ కార్యదర్శి వీరబాబును ఈవోఆర్‌డీ ఇన్‌చార్జిగా నియమించారు. పాతపాడు గ్రూపుతో పాటు కె.తాడేపల్లి పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఆయన అదనపు బాధ్యతలు తీసుకునేందుకు అంతగా ఆసక్తి కనబరచటంలేదని సమాచారం. కీలకమైన పోస్టుల్లో ఇన్‌చార్జులను నియమించటం వల్ల చాలా సమస్యలు పెండింగ్ పడుతున్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఎంఈవో, ఈవోఆర్‌డీ, ఏఈ పోస్టులకు పూర్తిస్థాయి అధికారులను నియమించాల్సిన అవసరం ఉంది.

100 మందికి కంటి పరీక్షలు

జి.కొండూరు: మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో బుధవారం విజయవాడ రావెళ్ల కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేసి కళ్లజోళ్లు అందించనున్నట్లు సిబ్బంది తెలిపారు.



రోగికి కంటి పరీక్ష చేస్తున్న సిబ్బంది

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

రెడ్డిగూడెం: దివ్యాంగులు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయడం వల్ల వారి నిత్య కార్యకలాపాలు వారే చేసుకోవచ్చని ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగులైన విద్యార్థులకు బుధవారం ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించారు. శిబిరంలో 15 మంది విద్యార్థులకు పిజియోథెరపీ చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ రఘురామ్, ఐఈఆర్‌టీ రవీంద్ర పాల్గొన్నారు.

దాతల వితరణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

రెడ్డిగూడెం: దాతలు ఇచ్చిన వితరణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాతనాగులూరు ఉపసర్పంచ్ పల్లె డేవిడ్‌రాజు పేర్కొన్నారు. మండలంలోని పాతనాగులూరు గ్రామంలో ఎంపీపీ పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు మాధవీలత అందజేసిన టైలు, బెల్టులను విద్యార్థులకు డేవిడ్‌రాజు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పంచాయతీ భవనం

● కట్టుబడిపాలెంలో ఖాళీ చేయాలని అధికారుల సూచన



కట్టుబడిపాలెం పంచాయతీ భవనం, పెచ్చులూడి ఇనుప చువ్వలు కనిపిస్తున్న శ్లాబు

కట్టుబడిపాలెం(జి.కొండూరు): మండలంలోని కట్టుబడిపాలెం పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. 1996లో గ్రామంలో పంచాయతీ భవనం కోసం గ్రామానికి చెందిన బుస్సు కొండయ్య కుమారులు స్థలాన్ని వితరణగా అందించారు. 1996లో సర్పంచ్‌గా బాధ్యతలు తీసుకున్న బసవబోయిన నాగేశ్వరరావు ఏడాదిలో పంచాయతీ భవనాన్ని నిర్మించారు. అయితే సుమారు రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. భవనం శ్లాబు పెచ్చులూడి విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ సిబ్బందిపై పడుతున్నాయి. దీంతో పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు ఇటీవల భవనాన్ని సందర్శించి వెంటనే భవనాన్ని ఖాళీ చేయాలని సూచించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పంచాయతీకి నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

మీ ఇంటికి- మీ భూమిలో 85 దరఖాస్తులు



కూనపరాజుపర్వ గ్రామసభలో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తోటకూర నారాయణరావు

మైలవరం: రైతు సేవలో రెవెన్యూ శాఖలో భాగంగా మీ ఇంటికి-మీ భూమి సదస్సులో బుధవారం వెదురుబీడెంలో 43 అర్జీలను స్వీకరించినట్లు తహసీల్దార్ కేవి శివయ్య తెలిపారు. భూ సమస్యలపై బీసీ, ఎస్టీ రైతులు సదస్సుకు అధికసంఖ్యలో రావడం విశేషం.

జి.కొండూరులో మండలంలోని వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన మీ ఇంటికి-మీ భూమిలో 10 అర్జీలు స్వీకరించినట్లు తహసీల్దార్ కె.సుధారాణి తెలిపారు. గామంలో ఇళ్లు లేని వారిగా 108 మందిని సాధికార సర్వే గుర్తించగా వారిలో 9 మందిని అనర్హులుగా ప్రకటించామన్నారు. అనంతరం రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, హౌసింగ్ ఏఈ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో రైతు భూ సమస్యల పరిష్కారానికి మీ ఇంటికి-మీ భూమి గ్రామసభలు దోహదపడతాయని ఎంపీపీ తోటకూర నారాయణరావు పేర్కొన్నారు. మండలంలోని కూనపరాజుపర్వ గ్రామంలో బుధవారం రెవెన్యూ అధికారులు మీ ఇంటికి-మీ భూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. గ్రామసభలో రైతుల వద్ద నుంచి 32 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శవకుమార్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనారాయణ, టీడీపీ గ్రామ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఆర్ఐ కరీముల్లా పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
మైలవరం
5
విజయవాడ, గురువారం 3 ఆగస్టు, 2017

దేవినేని, పిన్నమనేని మైలవరం రాక రేపు

మైలవరం: మంత్రి దేవినేని ఉమా, ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు శుక్రవారం మైలవరం రానున్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు జరిగే మైలవరం పీఏసీఎస్ భవన శంకుస్థాపనకు వీరిద్దరు విచ్చేయనున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షులు సుంకర సత్యనారాయణ తెలిపారు. జీ ప్లస్ వన్ భవన నిర్మాణానికే డీసీసీ సెంట్రల్ బ్యాంక్ రూ.45 లక్షలు రుణం మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కేడీసీసీ వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు, సీఈవో సత్యనారాయణ, డీజీఎం రంగబాబు తదితరులు హాజరుకానున్నారు.

గోతులమయం.. గొల్లపూడి బైపాస్ రోడ్డు

- గుంతలతో అధ్వానంగా తయారైన రహదారి
- హైదరాబాద్ వాహనాలతో పెరిగిన ట్రాఫిక్
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



గొల్లపూడి బైపాస్ రోడ్డులో గోతులు

మైలురాయి సెంటర్ జంక్షన్ వద్ద ....

గొల్లపూడి: గొల్లపూడి బైపాస్ రోడ్డు గోతులమయంగా తయారవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఐరన్‌యార్డ్ ప్రాంతంలో చాలాచోట్ల గుంతలు పడి రోడ్డు అధ్వానంగా తయారైంది. దుర్గగుడి ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండటంతో పెద్దవాహనాలను ఇటువైపు మళ్లించడంతో బైపాస్ రోడ్డు రద్దీగా మారిపోయింది. హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే వాహనాలు నిత్యం ఈ రోడ్డులో తిరుగుతున్నాయి. దీంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ పెరిగిపోవడంతో గుంతలు పెరిగిపోయాయి. ద్విచక్ర వాహనదారులు ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్న గుంతల్లో పడిపోవాల్సిందే. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

పింగళి విగ్రహం ఏర్పాటు చేయాలి



పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంస్థ సభ్యులు

వెలగలేరు(జి.కొండూరు): జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్య విగ్రహాన్ని నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని వెలగలేరు ఆదర్శ గ్రామీణ సాంస్కృతిక సేవా సంస్థ కార్యదర్శి పోలుదాసు రంఘనాయకులు ప్రభుత్వాన్ని కోరారు. వెలగలేరు గాంధీ బొమ్మ సెంటర్‌లో పింగళి జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం తొలిదశలో మనకంటూ ఒక పతాకం లేకపోవడంతో ఇంగ్లాండ్ దేశపు యూనియన్ ఓక్ పతాకాన్ని ఎగురవేసేవారన్నారు. ఇది అవమానంగా భావించిన పింగళి అహర్నిశలు శ్రమించి జాతీయ పతాకానికి రూపం నిచ్చారన్నారు. ఆయన కృష్ణా జిల్లాకు చెందిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారమన్నారు. నిరాడంబర జీవితాన్ని గడిపిన ఆయన్ని మరచిపోతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఆయన స్మృతి చిహ్నంగా తపాలా బిళ్లను విడుదల చేసిందన్నారు. అలాగే ఆయన్ని రాష్ట్ర ప్రజలు గుర్తు పెట్టుకునేలా అమరావతిలో విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పోలుదాసు వెంకట్రావ్, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కరపత్రం విడుదల చేస్తున్న వైస్ ఎంపీపీ చెరుకూరి వెంకటకృష్ణ తదితరులు

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చెరుకూరి వెంకటకృష్ణ పేర్కొన్నారు. పేద, నిరుపేదల సంక్షేమ కార్యక్రమాల కరపత్రాన్ని బుధవారం గుంటుపల్లి పంచాయతీ కార్యాలయంలో ఆవిష్కరించారు. డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖరరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లోటు బడ్జెట్‌తో రాష్ట్రం విడిపోయినప్పటికీ రైతులకు వ్యవసాయ రుణాలు, డ్వాక్రా మహిళలకు రుణ విమోచన కలిగించిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పింఛన్ల కోసం నెలకు రూ.450 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. ఉపాధి హామీ, పంట సంజీవని, ఇంకుడు గుంతలు, ఎన్టీఆర్ గృహాలు, వ్యవసాయపు సబ్సిడీ రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా చంద్రన్న బీమా ద్వారా ఎంతో మంది కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు. ప్రతి పండుగను ఘనంగా జరుపుకునేందుకు చంద్రన్న కానుకలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెరుకూరి నరసింహాయ్య, సర్పంచ్ డి.రమణ, కార్యదర్శి నల్లాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బాబా గ్రామోత్సవం

మైలవరం: స్థానిక విజయవాడ రోడ్డులోని శ్రీసాయి సేవాశ్రమం 20వ వార్షికోత్సవం, ఆలయ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. బాబాను గ్రామోత్సవం గావించారు. గురువారం ఉదయం కాగడ హారతి, అభిషేకాలు, ఉచిత సామూహిక సత్యవ్రతాలు, చందనోత్సవం, నిర్వహించనున్నట్లు సాయి పురోహిత్ జి. రామదాసు తెలిపారు. గురుదేవులు అమ్ముల సాంబశివరావు రచించిన షిరిడి సాయితత్వ బోధామృతం 3వ భాగం నుంచి సత్సంగ ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్న హారతితో ఉత్సవాలు ముగిస్తాయని తెలిపారు.



మైలవరంలో బాబా ఊరేగింపు

కిచ్చయ్య కుంట నుంచి సాగునీరు విడుదల



కాలువకు సాగునీటిని విడుదల చేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపాలకృష్ణ

కె.తాడేపల్లి(విజయవాడ రూరల్): మండలంలోని కొత్తూరు తాడేపల్లిలోని కిచ్చయ్య కుంటకు రూ.4.11 లక్షలతో నిర్మించిన షట్టర్‌ను గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలిపర్తి గోపాలకృష్ణ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన షట్టర్ పైకి లేపి కిచ్చయ్య కుంట నుంచి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి దేవినేని ఉమా సహకారంతో గ్రామాల్లో పెద్ద ఎత్తున నీరు-ప్రగతి కింద కోట్లాది రూపాయలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు నీటిని సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రవికుమార్ పాల్గొన్నారు.

రోడ్డు పక్కన వాహనాలు నిలిపితే కఠిన చర్యలు

జి.కొండూరు: రోడ్డు పక్కన వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తప్పవని చమురు, గ్యాస్ సంస్థల ప్రతినిధులు, వాహన యజమానులు, డ్రైవర్లను ఎస్సై రాజేష్ హెచ్చరించారు. గ్యాస్ సంస్థల వద్దకు వెళ్లి ఆయన బుధవారం లారీ యజమానులు, డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపక్కన వాహనాలను అడ్డదిడ్డంగా నిలపరాదన్నారు. రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే వాహన యజమానులు ఆయా సంస్థల ప్రతినిధులే బాధ్యత వహించాలన్నారు. కంపెనీల్లో సరైన పార్కింగ్‌ను ఏర్పాటు చేయాలని ఐవోసీ, బీపీసీ, హెచ్‌పీసీఎల్ సంస్థల ప్రతినిధులకు ఆయన సూచించారు.



లారీ యజమానులతో మాట్లాడుతున్న ఎస్సై రాజేష్

‘ఎన్టీఆర్’ వాటర్ ప్లాంట్ పునఃప్రారంభిస్తాం



కృష్ణా జలాల సరఫరా సిబ్బందితో మాట్లాడుతున్న టీడీపీ నేతలు, అధికారులు

జి.కొండూరు: మండల పరిధిలోని కట్టుబడిపాలెం గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ సుజల పథకం వాటర్ ప్లాంటును పునఃప్రారంభిస్తామని టీడీపీ నేతలు తెలిపారు. కృష్ణా జాలల సరఫరా సిబ్బందితో బుధవారం మాజీ సర్పంచ్ బసవబోయిన నాగేశ్వరరావు, కార్యదర్శి విజయ్‌కుమార్, ఆదాంలు మాట్లాడారు. ఈ వాటర్ ప్లాంటు వద్ద వేసిన బోరులోని నీరు సమీపంలోని కంపెనీల వ్యర్థాలతో కలుషితం కావడంతో వాటిని శుద్ధి చేసినప్పటికీ ఆ నీటిని తాగేందుకు ప్రజలు ముందుకు రాకపోవడంతో ఇన్నాళ్లు వాటర్ ప్లాంటు నిరుపయోగంగా ఉందన్నారు. ప్రత్యేకంగా కృష్ణా జలాల కుళాయిలు ద్వారా వచ్చే నీటిని వాటర్ ప్లాంటులోని ఫిల్టర్ల ద్వారా శుద్ధికరించి ప్రజలకు 20 లీటర్ల నీటిని కేవలం రూ.2కే అందిస్తామని తెలిపారు.



బ్యాక్‌లాగ్ పోస్టులకు ఓకే

- చక్రపాణి కమిటీ నివేదిక పరిశీలనకు మరో కమిటీ
- వర్సిటీలో ఎమ్మెస్సీ యోగా కోర్సు ప్రారంభానికి అంగీకారం
- పలు తీర్మానాలకు ఆమోదం తెలిపిన పాలకమండలి సభ్యులు

ఏఎన్‌యూ: వర్సిటీలో గతంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు వర్సిటీ పాలకమండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రజ్యోతి ప్రధాన సంచికలో వెలువడిన వార్తా కథనాలకు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన డాక్టర్ చక్రపాణి కమిటీ నివేదికను పాలక మండలి ఆమోదించింది. ఈ నివేదిక ఆధారంగా ఆ తదుపరి చర్యలు చేపట్టేందుకు ఈసీచే సబ్ కమిటీ ఏర్పాటుకు సిఫార్సు చేసింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కమిటీ హాలులో బుధవారం జరిగిన పాలకమండలి సమావేశంలో చేపట్టిన తీర్మానాలను సభ్యులు ఆమోదించారు. సమావేశం అనంతరం వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య జాన్‌పాల్ ఆయా అంశాలను విలేకర్లకు వివరించారు. జియాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్, మైక్రో బయాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ జరిగాయి. నాన్ టీచింగ్ పోస్టుల విషయంలో, గతంలో పరీక్ష నిర్వహించి ఫలితాలు వెల్లడించ లేదు. ఈ అంశంపై పాలక మండలి సబ్ కమిటీ నియమించడానికి ఆమోదంతో పాటు కమిటీ పరిశీలన అనంతరం తగిన నిర్ణయం తీసుకోవడానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. వర్సిటీలో రెగ్యులర్ ప్రాతిపదికన రెండేళ్ల ఎమ్మెస్సీ యోగా కోర్సు ప్రారంభానికి సభ్యులు ఆమోదం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 41 అమలుకు తీర్మానం చేశారు. ప్రొఫెసర్‌లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియామకానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభానికి గ్రీన్‌సిగ్నల్ పడింది. పోస్టుల రోస్టర్ పాయింట్స్ నిర్ణయించి ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆమోదం లభించిన తరువాత నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియమకానికి ప్రభుత్వం కామన్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని నిర్ణయించింది. జీవో నెంబర్ 107, 121లను అడాప్ట్ చేసుకునేందుకు సభ్యులు తీర్మానించారు. వర్సిటీ పరిధిలో వివిధ హోదాల్లో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఆఖరి వేతనాన్ని బట్టి పెన్షన్ ఫిక్స్ చేయాలని నిర్ణయించారు. ఇటీవల వర్సిటీ ఆర్కిటెక్చర్ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించిన 16 పోస్టులను కాంట్రాక్ట్, అడహాక్ ప్రాతిపదికగా నియమించేందుకు ఆమోదం లభించింది. వర్సిటీ ఫార్మసీ కళాశాలలో 5 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికగా భర్తీ చేయడానికి అనుమతి లభించింది. ఇటీవల మృతి చెందిన వర్సిటీ ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాల కింద పెట్టుకున్న మూడు అర్జీలను ఆమోదించారు. లా విభాగం పూర్వ విద్యార్థుల వినతి మేరకు లీగల్ రీసెర్చ్‌సెంటర్ భవన నిర్మాణానికి అనుమతి లభించింది. సెప్టెంబర్‌లో నిర్వహించే వర్సిటీ స్నాతకోత్సవంలో ప్రముఖులకు డాక్టరేట్ ప్రదానం చేయడానికి మూడు పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపారు. 20 సంవత్సరాల పైబడి బోధనానుభవం ఉన్న అధ్యాపకులకు 50 శాతం వేతనం పెంపుదల చేస్తూ పాలక మండలి ఆమోదం తెలిపింది. వర్సిటీ ఆర్కిటెక్చర్ కళాశాలలో హిస్టరీ విభాగంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు కిరణ్‌కుమార్, సుధాకర్‌పై విచారణ అధికారి ఆచార్య ఎల్ జయశ్రీ అందజేసిన నివేదికకు ఆమోదం లభించింది. డాక్టర్ సుధాకర్‌కు ఉద్యోగం రెన్యూవల్‌కు పాలకమండలి తిరస్కరించింది.

రూసా నిధులతో రీడింగ్ హాలు, స్విమ్మింగ్ పూల్

కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ పరిధిలోని రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్(రూసా) నిధులతో వర్సిటీలో రీడింగ్ హాలు, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేస్తున్నట్లు వీసీ తెలిపారు. గ్రంథాలయం పక్కన రూ.2.08 కోట్లతో లోటస్ మాదిరిగా రీడింగ్ హాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.5 కోట్లతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు త్వరలో చేపడతామన్నారు.

రేపటి నుంచి సుమధుర నవ్వుల పండుగ

విజయవాడ కల్చరల్: సుమధుర కళానికేతన్ సంస్థ, ముమ్మినేని సిద్ధార్థ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో సుమధుర 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 22వ తెలుగు హాస్యనాటికలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గవర్నరుపేటలోని హోటల్ మినర్వా గ్రాండ్‌లో బుధవారం సుమధుర కళానికేతన్ నిర్వాహకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలిరోజు చిలుకలూరిపేటకు చెందిన అమెచ్యూర్ డ్రమెటిక్ అసోసియేషన్ వారి అక్క అలుగుడు చెల్లి సణుగుడు, గుంటూరుకు చెందిన గణేష్ ఆర్ట్స్ థియేటర్స్ తొక్క తీస్తా, బాలాజీ ఆర్ట్స్ వామ్మో గుత్తొంకాయ్ నాటికలు ప్రదర్శించనున్నారు. రెండు, మూడో రోజు కూడా హాస్య నాటికలు ప్రదర్శిస్తారన్నారు. చివరి రోజు ప్రముఖ సినీ నటుడు గిరిబాబుకు జంధ్యాల స్మారక పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంస్థ అధ్యక్షుడు సామంతపూడి నరసరాజు, చైర్మన్ డాక్టర్ ఎన్.మురళీకృష్ణ, సూర్యనారాయణ మూర్తి, మురళి, పి.భాస్కర్‌వర్మ, హెచ్.వి.ఆర్.ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రోతలను రంజింపజేసిన హరికథా గానం

విజయవాడ కల్చరల్: ఎక్స్‌రే సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏపీ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంలో ఏడు రోజుల పాటు ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో నిర్వహిస్తున్న హరికథా సప్తాహంలో మూడో రోజు బుధవారం సీతాకళ్యాణం గానం చేశారు. ప్రముఖ హరికథా భాగవతార్ శిఖామణి తన మాధుర్య గానంతో శ్రోతలను రంజింపజేసింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామకృష్ణ, కొల్లూరి, బోడి ఆంజనేయరాజు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

నేర రహిత నగరంగా చేయడమే లక్ష్యం: డీసీపీ

గుణదల: విజయవాడను నేర రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు డీసీపీ గజరావు భూపాల్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపలకు పాల్పడే వారికి చెక్ పెట్టేందుకు రామవరప్పాడు పంచాయతీ పరిధిలో బుధవారం తెల్లవారు జామున 150 మంది పోలీసు సిబ్బందితో కార్డన్ సెర్చ్ నిర్వహించామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు. రికార్డులు లేని వాహనాలను సీజ్ చేసి ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. ఏసీపీ సత్యానందం, సీఐలు దామోదర్, ఉమామహేశ్వరరావు, ఎస్సైలు, ఏఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...సామాన్య ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మిర్చి రైతులకు నాట్స్ సహకారం

యార్డును సందర్శించిన ప్రతినిధులు

ఆంధ్రజ్యోతి - **గుంటూరు:** అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మిర్చి రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ హామీ ఇచ్చారు. బుధవారం గుంటూరుకు వచ్చిన ఆయన ఎన్‌ఆర్‌ఐ ప్రతినిధులతో కలిసి మిర్చియార్డుని సందర్శించారు. యార్డులో అమలు జరుగుతున్న ఈ-మార్కెటింగ్ విధానాన్ని పరిశీలించి సిబ్బందితో చర్చించారు. అనంతరం యార్డు పరిపాలన భవనంలో జరిగిన సమావేశంలో ప్రసంగించారు. సాంకేతిక సహకారంతో మిర్చియార్డును మరింత అత్యున్నతంగా తీర్చిదిద్దేందుకు, రైతులకు గిట్టుబాటు ధర లభించేందుకు సహకరిస్తామన్నారు. ఇటీవలే యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు అమెరికా పర్యటనలో ఎన్‌ఆర్‌ఐలను కలిసి యార్డు అభివృద్ధిలో భాగాస్వామ్యం కావాలని కోరారని తెలిపారు. యార్డు నుంచి అమెరికాకు ఎగుమతులు పెరగాల్సి ఉందన్నారు. యూఎస్ ప్రమాణాలకు అనుగుణంగా మిర్చిని పండించాలన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా పండించిన మిర్చికి డిమాండ్ ఉందన్నారు. చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ అమెరికాలో నివాసం ఉంటూ మాతృభూమిని మరువకుండా ఈ ప్రాంతంలోని రైతుల స్థితిగతులను తెలుసుకుని వారికి సహకరించేందుకు నాట్స్ ప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈనామ్ పద్ధతిని సజావుగా అమలు చేస్తామన్నారు. నాట్స్ సౌజన్యంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యార్డును కాగిత రహిత పాలనకు తీసుకువస్తామన్నారు. సాంకేతికంగా కల్తీ విత్తనాలు, కల్తీ క్రిమి సంహారక మందులను ఏ విధంగా గుర్తించవచ్చునో చర్చిస్తామన్నారు. ఇప్పటికే భూసార పరీక్ష ద్వారా ఏ పంట ఏ నేలకు సరిపోతుందో అమెరికాలో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎన్‌ఆర్‌ఐ ప్రతినిధి నందూ మాట్లాడుతూ యార్డుతో తనకు దీర్ఘకాలంగా అనుబంధం ఉందన్నారు. యార్డులో గేటు ఎంట్రీ, బిడ్డింగ్, కొనుగోలు లాంటి ప్రతీ అంశాన్ని తాము క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. లోపాలను సవరించేందుకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యార్డు సెక్రెటరీ ఎం దివాకర్, వైస్ చైర్మన్ కొత్తూరి వెంకట్, డైరెక్టర్లు దర్శి వెంకటేశ్వరరావు, బాణావత్ రాజీ, తాళ్ల నాగరాజు, సింగంశెట్టి వీరయ్య, శ్రీరాం రాజీవ్ ఆనంద్, పసుపులేటి శ్రీనివాసరావు, ఎస్ఎస్‌పీ జాదా, మన్నవ వెంకటేశ్వరరావు, షేక్ చినబాజీ, జంపని శ్రీనివాసరావు, ఎగుమతిదారుల సంఘం నాయకుడు జుగరాజ్ భండారి, వినయ్, దిగుమతిదారుల సంఘం నాయకుడు పమిడి కృష్ణ, యార్డు అధికారులు ఇస్మాయిల్, శ్రీకాంత్, ఎన్‌ఆర్‌ఐ శ్రీహరి మందాడి తదితరులు పాల్గొన్నారు.


మిర్చియార్డులో ఈ-మార్కెటింగ్ విధానాన్ని పరిశీలిస్తున్న నాట్స్ ప్రతినిధులు, చైర్మన్ మన్నవ

సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు రుణాలు ఇవ్వాలి

● ఎంఎస్ఈ డీసీ అధ్యక్షుడు రామారావు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు పెద్దఎత్తున బ్యాంకులు రుణాలు ఇవ్వాలని సూక్ష్మ, చిన్న పరిశ్రమల వ్యాపారాల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు బీవీ రామారావు అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల సూక్ష్మ, చిన్న పరిశ్రమలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆ సంస్థ చైర్మన్ రామారావు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమాన్ని ఎస్‌బీఐ డీజీఎం ఎం.నారాయణప్రసాద్ మిశ్రా, ఎల్‌డీఎం మానం సుదర్శనరావు, ఇండియన్ బ్యాంక్‌కు చెందిన బుల్లి కుమార్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. చైర్మన్ రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రప్రభుత్వం క్షేత్రస్థాయిలో సూక్ష్మ, చిన్నపరిశ్రమలకు పెద్దఎత్తున రాయితీలు ఇస్తున్నట్లు చెప్పారు. బ్యాంకులు పారిశ్రామికవేత్తలకు రుణాలిస్తే వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. విభజన తరువాత రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న పరిశ్రమలు పెరిగితే క్షేత్రస్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలస్థాపనకు సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇస్తున్నట్లు చెప్పారు.

ఎస్‌బీఐ డీజీఎం ఎం.నారాయణప్రసాద్ మిశ్రా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు పెద్దఎత్తున రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమల స్థాపనకు జిల్లాలో అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ మానం సుదర్శనరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాల ద్వారా పరిశ్రమలకు రాయితీలిచ్చి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ప్రతినెలా పరిశ్రమల స్థాపన, అభివృద్ధి, మౌలిక వసతులు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రాబ్యాంక్‌కు చెందిన ఆర్‌వీ రాజు మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో చిన్నతరహా పరిశ్రమలు అభివృద్ధి చెందితే పట్టణ ప్రాంతాలకు వలసలు ఆగిపోతాయన్నారు. ఇండియన్ బ్యాంక్‌కు చెందిన కె. బుల్లికుమార్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ రకాల వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నాబార్డు సబ్సిడీలతో వస్తున్నట్లు చెప్పారు. సిండికేట్ బ్యాంక్ ఆర్ఎం ఎస్ . హరీష్‌బాబు మాట్లాడుతూ రాజధాని పరిసర ప్రాంతాల్లో ఐటీ రంగం అభివృద్ధికి కొత్త ప్రణాళికలు వస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పలువురు పారిశ్రామిక వేత్తలు మాట్లాడుతూ బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు ఉన్నా పదేపదే బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యార్థి పీవీ నారాయణ, రొంపిచర్ల మాజీ జడ్పీటీసీ శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంఎస్ఈ డీసీ అధ్యక్షుడు రామారావు, వేదికపై ఎస్‌బీఐ డీజీఎం మిశ్రా, ఎల్‌డీఎం సుదర్శనరావు తదితరులు

సహకార గిడ్డంగులకు స్థలాలు

● పంచాయతీల్లో కేటాయించాలి

● మంత్రి లోకేష్‌కు మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు వినతి



మంత్రి లోకేష్‌తో భేటీ అయిన మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు, గుంటూరు డీసీఎంఎస్ చైర్మన్ ఇక్కుర్తి సాంబశివరావు తదితరులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి క్షేత్రస్థాయిలో సహకార సంఘాలకు గ్రామ పంచాయతీలలో గిడ్డంగుల నిర్మాణానికి స్థలం కేటాయించాలని మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. సహకార వ్యవస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘాలకు గిడ్డంగుల నిర్మాణం, ఇతర అంశాలపై వెలగపూడి సచివాలయంలో బుధవారం మంత్రి లోకేష్‌తో కంచి రామారావు, గుంటూరు డీసీఎంఎస్ చైర్మన్ ఇక్కుర్తి సాంబశివరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మార్క్‌ఫెడ్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసే గిడ్డంగులు ఎక్కువగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో గిడ్డంగులు ఉంటే ధరలు లేని సమయంలో రైతుబంధు పథకం ద్వారా రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఇక్కుర్తి సాంబశివరావు మాట్లాడుతూ డీసీఎంఎస్‌ల ద్వారా కందులు కొనుగోలు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ నిర్వహణలో ఉన్న హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు డీసీఎంఎస్‌ల ద్వారా కందిపప్పు, ఇతర వస్తువులు పంపిణీచేసే అవకాశం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ సహకార వ్యవస్థలను బలోపేతం చేస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో పంచాయతీ రాజ్, సహకార, ఇతర ప్రభుత్వ సంస్థలు సమన్వయంగా పనిచేస్తే రైతులు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మంత్రిని కలిసిన వారిలో రఘు ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



బీఆర్ శెట్టి హెల్త్ ఇన్‌స్టిట్యూట్‌కి కేటాయించనున్న పిచుకలపాలెం రెవెన్యూలోని భూములను పరిశీలిస్తున్న సీఆర్‌డీఏ అధికారులు

రాజధాని సిగలో ఆరోగ్య సంస్థలు

● అమరావతికి రెండు అంతర్జాతీయ హెల్త్ ఇన్‌స్టిట్యూట్‌లు రాక

● 10న బీఆర్ శెట్టి మెడికల్ హెల్త్ కేర్ సెంటర్‌కు సీఎం శంకుస్థాపన

● పిచ్చుకలపాలెంలో వంద ఎకరాల కేటాయింపు

● 16న నవులూరులో ఇండో- యూకే ఇన్‌స్టిట్యూట్‌కు శంకుస్థాపన

తుళ్లూరు: రాజధాని అమరావతి విజ్ఞాన ఖనిగామారబోతుంది. ఇప్పటికే జాతీయస్థాయి గురింపు పొందిన విట్, ఎస్ఆర్ఎం విద్యాసంస్థలు ప్రవేశించి బోధనను ఆరంభించిన సంగతి తెలిసిందే. మరో రెండు అంతర్జాతీయ హెల్త్ విద్యాసంస్థలైన బీఆర్ శెట్టి మెడికల్ సిటీ హెల్త్ కేర్ అండ్ రీసెర్చ్, కింగ్ కాలేజీ ఆఫ్ లండన్‌కు చెందిన ఇండో-యూకే హెల్త్ ఇన్‌స్టిట్యూట్‌లురాజధాని అమరావతిలో ఏర్పడబోతున్నాయి. ఈ నెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబు పిచ్చుకలపాలెం రెవెన్యూలోని వంద ఎకరాల్లో నెలకొల్పుతున్న బీఆర్ శెట్టీ మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఇదే నెల 16న మంగళగిరి మండలం నవులూరు రెవెన్యూలోని 50 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఇండో- యూకే హెల్త్ ఇన్‌స్టిట్యూట్‌కు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. పిచ్చుకలపాలెంలో శెట్టి ఇన్‌స్టిట్యూట్‌కి కేటాయించే భూములను బుధవారం సీఆర్‌డీఏ భూ వ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు, సర్వే అధికారులు, ఎకనామిక్ డెవలప్‌మెంటు డైరెక్టర్ నాగిరెడ్డి, బీఆర్ శెట్టి ప్రతినిధి ప్రజీత్ వాసుదేవన్ పరిశీలించారు. బీఆర్ శెట్టి ప్రధాన ఇన్‌స్టిట్యూట్ అబుదాబీ దేశంలో నెలకొల్పబడి ఉంది. మన దేశంలో కూడా ఇన్‌స్టిట్యూట్‌లు ఉన్నాయి. రాజధాని అమరావతిలో ఆ సంస్థ తన ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పటానికి ఆసక్తి కనబరచటంతో వంద ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది.

కంచికచర్ల, నందిగామ పట్టణాల వెలుపల ఔటర్‌కు మోక్షం ఎప్పుడు?

ఏళ్లు గడుస్తున్నా కంచికచర్ల, నందిగామ పట్టణాల ఔటర్ రోడ్డు (బైపాస్) విస్తరణకు మోక్షం కలగటం లేదు. తరుచుగా ప్రమాదాలు జరుగుతుండటంతో బైపాస్ డేంజర్ జోన్‌గా మారింది. విజయవాడ ఎంపీ కేశినేని నాని కృషి వల్ల విస్తరణ ప్రాజెక్టుకు కేంద్రం పచ్చజెండా ఊపినప్పటికీ నిధులు మాత్రం మంజూరు కాలేదు.



కంచికచర్ల చెరువు కట్ట ప్రారంభమైన అవుటర్ రోడ్డు

● కేంద్రం నుంచి నిధుల విడుదలలో జాప్యం

● తరచూ ప్రమాదాలు

కంచికచర్ల: దశాబ్దన్నర క్రితం విజయవాడ - నందిగామ మధ్య జాతీయ రహదారిని నాలుగులైన్ల రోడ్డుగా అభివృద్ధి చేశారు కానీ కంచికచర్ల, నందిగామ పట్టణాల మీదుగా వెళుతున్న రెండు లైన్ల రోడ్డును నాలుగులైన్లగా విస్తరించలేదు. పట్టణాల వెలుపల కొత్తగా రెండు లైన్ల రోడ్డు నిర్మించారు. వాస్తవానికి వెలుపల రోడ్డు బైపాస్ కాదు. హైదరాబాదు వైపు వెళ్లే వాహనాలు కొత్త రోడ్డు మీదుగా, విజయవాడ వైపు వెళ్లే వాహనాలు ఈ రెండు పట్టణాల్లోని పాత రోడ్డు మీదుగా వెళ్లాలి. ఈ రెండు పట్టణాల వద్ద వాహన చోదకులు వన్‌వే పాటించటం లేదు. వాహనాలు ఎదురురావటం వల్ల తరుచుగా ప్రమాదాలు జరుగు తున్నాయి. 15 ఏళ్లుగా ఈ రెండు పట్టణాల వద్ద కేవలం రాంగ్‌రూట్‌లో ప్రయాణించటం వల్ల జరిగిన ప్రమాదాల్లో వందల మంది మృత్యువాత పడ్డారు. రోడ్డు భద్రతాసమావేశాల్లో రోడ్డు విస్తరణ అంశం పలుసార్లు ప్రస్తావనకు వచ్చినా అమలుకు నోచుకోవడం లేదు.

ఈ అంశమై విజయవాడ ఎంపీ కేశినేని నాని లోక్‌సభలో ప్రస్తావించారు.. ఆయన కృషి వల్ల రెండు లైన్ల కొత్త రోడ్డు విస్తరణకు ఏడాది క్రితం కేంద్రం ఆమోదం తెలిపింది. సమగ్ర నివేదిక పంపాల్సిందిగా జాతీయ రహదారులశాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడెక్కడ కల్వర్టులు, వంతెనలు, అండర్‌పాస్‌లు నిర్మించాలన్నది అధికారులు సర్వే చేశారు. కొద్దినెలల క్రితం ఔటర్ రోడ్డులో పలు చోట్ల డ్రిల్లింగ్ చేసి మట్టి శాంపిల్స్ సేకరించారు. డీపీఆర్‌తో పాటుగా స్ట్రక్చర్ల డిజైన్‌ను కూడా అధికారులు కేంద్రానికి పంపినట్టు తెలిసింది. ఇంతవరకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు.

విస్తరణ ప్రాజెక్టు సాధించి తీరుతా

ఔటర్‌రోడ్డు విస్తరణ ప్రాజెక్టుకు తప్పకుండా కేంద్రం నిధులు మంజూరుచేస్తుంది. ఆరులైన్ల రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు రూ. 600 కోట్లు అవసరం. గ్రామాలకు వెళ్లే రోడ్ల క్రాసింగ్‌ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించాల్సి ఉంది. ప్రమాదాలు జరగకుండా ఉన్నత భద్రతా ప్రమాణాలతో రోడ్డు అభివృద్ధి చేస్తాం. ఈ విషయంలో ఏలాంటి అనుమానాలకు తావులేదు.

- కేశినేని నాని, విజయవాడ ఎంపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, ఇతర నేతలు

చంద్రబాబుకే మళ్లీ పట్టం

● జగన్‌ను సీఎం చేయాలనే సంకల్పం ప్రజలకు లేదు
● ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు

ఆంధ్రజ్యోతి, మచిలీపట్నం : రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకే ప్రజలు మళ్లీ పట్టం కడతారని ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు పేర్కొన్నారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జగన్‌ను సీఎం చేయాలనే సంకల్పం తెలుగుజాతికి ఏ కోశానా లేదన్నారు. తల్లి కాంగ్రెస్ మాదిరే పిల్ల కాంగ్రెస్ వైసీపీకి వచ్చే ఎన్నికల్లో పుట్టగతులుండవన్నారు. పనిపాటా లేని ప్రతిపక్షాలు పార్లమెంటులో పోలవరంపై రగడ చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 28 ప్రాజెక్టులను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేసి నీటి భద్రత కల్పించాలనే లక్ష్యంతో సీఎం ఉన్నారన్నారు. జిల్లాలో 16 నియోజకవర్గాల పరిధిలో 3558 పోలింగ్ బూత్‌ల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈనెల 15 నాటికి నియామకాలు పూర్తవుతాయని, ప్రతి బూత్‌కి ఒక కన్వీనర్‌తోపాటు ప్రతి వందమందికి ఒక సభ్యుడ్ని నియమిస్తున్నట్లు తెలిపారు. పార్టీని మరింత పటిష్టం చేయడానికి ఈ కమిటీలు దోహదపడతాయన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు మాట్లాడుతూ, వ్యవసాయానికి రాష్ట్రం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పవన్‌కల్యాణ్ పట్ల ముద్రగడ వ్యాఖ్యలు సరికావన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సంతృప్తికర పాలన జరుగుతోందన్నారు. సమావేశంలో పార్టీ నేతలు కె.నరేంద్ర, ప్రసాద్, పణికుమార్ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం రేపు

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈనెల 4వ తేదీన విజయవాడ ఏ1 ఫ్యాలెస్‌లో జరుగుతుందని బచ్చుల తెలిపారు. జిల్లా కార్యవర్గంతోపాటు 17 అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం కూడా అదేరోజు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఫసల్ బీమా గడువు పెంచాలి

విజయవాడ సెంట్రల్ : ప్రధాని ఫసల్ బీమా యోజన ద్వారా రైతులు ప్రీమియం చెల్లించే గడువును ఆగస్టు చివరి వరకూ పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రామచంద్రయ్య, కె.వి.వి.ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఖరీఫ్ సీజన్‌లో రైతాంగం పండించే అన్నిరకాల పంటలకు చెల్లించే ప్రీమియం గడువు జూలైతో పూర్తయిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గడువు పొడిగించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసిందన్నారు. అయినప్పటికీ కేంద్రం నుంచి స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం గడువు పొడిగింపు ఆదేశాలిచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 250 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఈ దృష్ట్యా, రైతులను ఆదుకునేలా ప్రీమియం గడువు పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వేతనాలు పెంచరూ...

● ప్రభుత్వాన్ని కోరిన 108 అంబులెన్సు సిబ్బంది

ఆంధ్రజ్యోతి, విజయవాడ : తమ వేతనాలు పెంచాలని 108 అంబులెన్సు సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వారు ప్రజాప్రతినిధులకు వినతిపత్రాన్ని అందజేస్తున్నట్లు అంబులెన్స్ ఉద్యోగుల అసోసియేషన్ బాధ్యుడు సీతారామ్ బుధవారం పేర్కొన్నారు. 12 ఏళ్ల నుంచి తాము సేవలందిస్తున్నామని, 108 అంబులెన్స్‌లకు, కంట్రోల్ రూమ్‌లకు వచ్చే కాల్స్‌కు 24 గంటలూ అటెండ్ అయి రోగులకు సేవలందిస్తున్నామని తెలిపారు. చాలీ చాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమయిందని వాపోయారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం వేతనాలె పెంచి, పెంచిన తేదీ నుంచి బకాయిలు కూడా చెల్లించేలా ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో కూడా అదే తరహాలో వేతనాలు పెంచాలని ఆ వినతి పత్రంలో కోరారు.

పదోన్నతులపైనే ఆశలు

● ఎయిడెడ్ టీచర్లు ● తరువాతే రేషనలైజేషన్

మచిలీపట్నం-టౌన్ : మునిసిపల్ ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్ పాఠశాలల టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ ముగిసిన అనంతరం ఎయిడెడ్ టీచర్ల బదిలీలు, పదోన్నతులపై విద్యాశాఖ దృష్టి సారిస్తోంది. 2004 తరువాత ఎయిడెడ్ పాఠశాలల్లో నియామకాలు, బదిలీలు ఆగిపోయాయి. 13 ఏళ్ల అనంతరం తిరిగి ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల టీచర్ల క్రమబద్ధీకరణపై దృష్టి సారిస్తోంది. యూపీ, హైస్కూళ్లలో అధిక సంఖ్యలో హెచ్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ముందుగా పదోన్నతుల ద్వారా ఆ పోస్టులు భర్తీ చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిసింది. జిల్లాలో 63 ఉన్నత పాఠశాలల్లో 1267 పోస్టులకు 529 మంది ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారు. 67 యూపీ పాఠశాలల్లో 544 పోస్టులకు 244 మంది టీచర్లు పనిచేస్తున్నారు. 413 ప్రాథమిక పాఠశాలల్లో 1311 పోస్టులకు 705మంది ఎస్జీటీలు పనిచేస్తున్నారు. వారిలో అర్హతలకు అనుగుణంగా 177మందికి పదోన్నతులు దక్కే అవకాశాలున్నాయి. ఈనెల ఏడో తేదీలోగా పదోన్నతులు కల్పించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది.

185 పాఠశాలల పరిస్థితి ఏమిటి ?

మండల పరిషత్ పాఠశాలల్లో రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించగా 34 పాఠశాలలు విలీనమయ్యాయి. జిల్లాలో 413 ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల్లో 30 కన్నా తక్కువ ప్రాథమిక పాఠశాలలు 150వరకు ఉన్నాయి. అలాగే 67 యూపీ పాఠశాలల్లో 35 కన్నా తక్కువ 15 పాఠశాలలున్నాయి. 63 ఎయిడెడ్ హైస్కూళ్ళలో 40 కన్నా తక్కువ హైస్కూళ్ళు 20వరకు ఉన్నాయి. ఇలా 185 పాఠశాలల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఈ పాఠశాల పరిస్థితిపై ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు.



డీఈవో కార్యాలయం



సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జాతీయ చేనేత దినోత్సవం

● వీడియో కాన్ఫరెన్స్‌లో చేనేత, జౌళిశాఖ కార్యదర్శి, ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీనివాస్ నరేష్, కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ : తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా విధంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని చేనేత, జౌళిశాఖ కార్యదర్శి, ఇన్‌చార్జ్ కమిషనర్ ఐ.శ్రీనివాస్ నరేష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం చేనేత దినోత్సవ నిర్వహణపై కలెక్టర్ బి.లక్ష్మీకాంతంతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విదేశాల్లో చేనేత వస్త్రాలకు మంచి డిమాండ్ ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ప్రదర్శనలు ఏర్పాటు చేస్తూ, చేనేత కార్మికులకు ఊతం కల్పిస్తున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాల ప్రాధాన్యతపై ఈనెల ఏడో తేదీన చేనేత ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ర్యాలీలో వేలాదిమంది చేనేతకారులచే వివిధ కళారూపాలతో స్వరాజ్ మైదానం నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ అవగాహన ప్రదర్శన ఉంటుందన్నారు. జిల్లా పరిసర ప్రాంతాల నుంచి చేనేత ఉత్పత్తిదారులు అధికసంఖ్యలో హాజర య్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జాతీయచేనేత దినోత్సవం ప్రారంభం 7న

తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల ఏడో తేదీన జరిగే జాతీయ చేనేత దినోత్సవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా సాంస్కృతిక, సంప్రదాయ ప్రదర్శనలు, చేనేత వస్త్రాల ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ చేనేత దినోత్సవ నిర్వాహణ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం బాధ్యతగా తీసుకుని చేయాలన్నారు.

మీఇంటికి- మీభూమితో

రైతుల సమస్యలు పరిష్కారం

● నూతన ఇసుక పాలసీతో వియోగదారులకు లబ్ధి

● జేసీ గంధం చంద్రుడు



విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'మీఇంటికి-మీ భూమి'తో రైతులకు భూమి సంబంధ సమస్యలు పరిష్కరించ నున్నట్లు జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు పేర్కొన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ ఈనెల ఒకటో తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా 'మీ ఇంటికి-మీభూమి' నిర్వహిస్తున్నామన్నారు. తొలివిడత రైతుల నుంచి లక్షా 17 వేల అర్జీలు స్వీకరించగా, లక్షా 9 వేలు పరిష్కరించామన్నారు. ఈనెల 31వ తేదీ వరకు జరిగే 'మీఇంటికి- మీ భూమి' సభలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సామాన్యులకు ఇసుక అందుబాటు ధరల్లో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. జిల్లాలో 24 ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉండగా వాటిలో ఐదు లక్షల 65 క్యూబిక్ మీటర్ల తవ్వకాలు జరిగినట్లు వివరించారు. సామాన్య ప్రజలకు ఇసుక అందుబాటు ధరల్లో ఉంచేందుకు జిల్లా స్థాయి కమిటీ కలెక్టర్ అధ్యక్షతన ధర లు నిర్ణయించనున్నట్లు తెలిపారు. సరిహద్దుల్లో బోర్డర్ చెక్‌పోస్ట్ లు ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి లారీ యజమానులతో కూడా చర్చించి ధరలు నిర్ణయించామన్నా రు. జిల్లాలో ప్రయోగాత్మకంగా రెండు రీచ్‌ల నుంచి ఇసుక రవాణాకు మీసేవ ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే అవకాశం కల్పించామని వెల్లడించారు.

నిధులు దారిమళ్లించొద్దు

● ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు

విజయవాడ సెంట్రల్ : శ్రీకాకుళం జిల్లా ఉద్దానం కిడ్నీ బాధితులకు పింఛన్లను భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధుల నుంచి ఇవ్వాలని జారీ చేసిన మెమోను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు బుధవారం డిమాండ్ చేశారు. ఈ మెమోను తాము వ్యతిరేకిస్తున్నామని, దీన్ని వెనక్కు తీసుకోని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు. హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన నిధులను టీడీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని దుయ్యబట్టారు. సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా, 1996లో కేంద్రం రూపొందించిన చట్టానికి భిన్నంగా కార్మిక సంక్షేమ బోర్డు నిధులను పక్కదోవ పట్టిస్తోందని విమర్శించారు. గతంలో చంద్రన్న బీమా, చంద్రన్న చలివేంద్రాలు పేరుతో దాదాపు రూ.100 కోట్లను వాడుకున్నారని, వాటిని ఇంతవరకు బోర్డుకు చెల్లించలేదన్నారు. తాజా గా ఉద్దానం కిడ్నీ బాధితులకు ఒక్కొక్కరికీ నెలకు రూ.2500 చొప్పున పింఛన్లు బోర్డు నిధుల నుంచి చెల్లించాలని నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ నిర్ణయం చట్టవ్యతిరేకమే కాకుండా కార్మికులకు అన్యాయం చేసే విధంగా ఉందన్నారు. దీన్ని ఏఐటీయూసీ పూర్తిగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వ వనరుల నుంచి ప్రత్యేక నిధులను కేటాయించాలే కానీ కార్మిక సంక్షేమనిధి నుంచి ఖర్చు చేయడాన్ని ఏ పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదన్నారు. మాజీ ఎమ్మెల్సీ పి.జె.చంద్రశేఖరరావు మాట్లాడుతూ సంక్షేమ నిధుల వినియోగంపై ప్రత్యేకంగా కమిటీ ని నియమించి నిర్మాణ రంగానికి చెందిన కార్మికులకు ఏవిధంగా ఖర్చు చేయాలో ఆలోచించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

లైట్ మెట్రో ఓకే!

- రూ.4,273 కోట్ల వ్యయం
- రైలులో 2 నుంచి 6 కోచ్‌లు
- కిలోమీటరుకు రూ.164.16 కోట్లు
- తగ్గనున్న భూసేకరణ భారం



ఆంధ్రజ్యోతి, విజయవాడ

బెజవాడకు మెట్రో కంటే లైట్ మెట్రోయే ఉత్తమమన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. దీంతో మెట్రో రైలును నడపాలా, లైట్ మెట్రోను నిర్మించాలా అన్న సందిగ్ధానికి తెరపడింది. ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడుతో బుధవారం జరిగిన సీఆర్డీఏ వారాంతపు సమావేశంలో లైట్ మెట్రోకే ఓటు వేశారు. దీనివల్ల భూసేకరణ భారం చాలావరకు తొలగిపోతుంది. జర్మనీకి చెందిన ప్రజా రవాణా రంగ నిపుణుడు ఎడ్వర్ట్ డాట్సన్ సూచనలకు సర్కారు సరేనన్నది. విజయవాడకు మెట్రో రైలు అవసరాలు, అందుకు ప్రతికూల, అనుకూల పరిస్థితులపై రెండు వారాలపాటు అధ్యయనం చేసి డాట్సన్ బృందం ఆ నివేదికను బుధవారం సమర్పించింది. ఈ ప్రాజెక్టుకు మొత్తం రూ.4,273 కోట్ల వ్యయం కాగలదని అంచనా వేశారు. ముఖ్యంగా రెండు కారిడార్లలో ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. కారిడార్- 1లో నిడమారు నుంచి పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ వరకు 13.27 కిలోమీటర్లలో లైట్ మెట్రోను నిర్మిస్తారు. కారిడార్-2లో పెనమలూరు నుంచి పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ వరకు 12.76 కిలో మీటర్లలో దీన్ని పూర్తి చేయనున్నారు. ఈ రైలులో ప్రధా నంగా రెండు నుంచి ఆరు కోచ్‌లు ఉంటాయి. ఈ రైలు సరాసరి వేగం 35 కిలోమీటర్లు. కిలోమీటరుకు రూ.164.16కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనాలు రూపొందించారు. మొత్తం 26 కిలోమీటర్లలో ఈ రైలుమార్గాన్ని నిర్మిం చడానికి సర్కారు సిద్ధపడింది. మెట్రో రైలు వల్ల అనేక ఇబ్బందులు ఎదురయ్యే సూచనలు ఉన్నాయని గుర్తిం చారు. భూసేకరణ ప్రధాన సమస్యగా మారింది. అటు నిడమానురు రైతులు, ఇటు ఏలూరు రోడ్డులోని వ్యాపారులు మెట్రోకు భూములు ఇచ్చేది లేదని కరా ఖండిగా చెప్పేశారు. ఒకానొకదశలో ఆందోళనకు సిద్ధపడ్డారు. లైట్‌మెట్రో రైలు వల్ల భూసేకరణ భారం చాలావరకు తగ్గిపోతుందని ప్రభుత్వం భావిస్తోంది. దీనివల్ల రూ.600 కోట్లు ప్రభుత్వానికి ఆదా అవుతుంది. భవిష్యత్తులో ఈ మార్గాన్ని అటు అమరావతికి, ఇటు గన్నవరం విమానాశ్రయం వరకు విస్తరిస్తారు. కేంద్ర ప్రభుత్వం దీనికి పచ్చజెండా ఊపుతుందన్న భావనలో రాష్ట్రప్రభుత్వం ఉంది.

రాజధాని ప్రాంత ఆస్పత్రిలో ఒక్కరే డాక్టరా?



ప్రభుత్వాసుపత్రిలో వసతులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

- మంగళగిరి ప్రభుత్వాస్పత్రిని సమగ్రంగా తీర్చిదిద్దాలి
- ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు డిమాండ్
- సమగ్ర వైద్యశాల సాధన కమిటీతో కలిసి వసతుల పరిశీలన

మంగళగిరి టౌన్: మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని సమగ్ర వైద్యశాలగా తీర్చిదిద్ది ఖాళీగా వున్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ సమగ్ర వైద్యశాల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నాగేశ్వరరావు బుధవారం మంగళగిరి వైద్యశాలను సందర్శించారు. ఆసుపత్రిలో సౌకర్యాలు, వసతులను పరిశీలించి రోగులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంగళగిరి ఆసుపత్రిలో రోజుకు 300 ఓపీ వున్నప్పటికీ ఏళ్ల తరబడి ఒకే డాక్టర్ పనిచేయడం భారంగా మారిందన్నారు. 30 పడకల ఆసుపత్రిగా వున్నప్పటికీ ఆపరేషన్ థియేటర్, ఇతర ల్యాబ్ టెక్నీషియన్ గదుల్లో, ఇన్‌పేషెంట్, అవుట్ పేషెంట్ వార్డుల్లో కనీస సౌకర్యాలు లేవన్నారు. వర్షం వస్తే భవనం మొత్తం తడిచిపోయి శ్లాబు పెచ్చులూడేవిధంగా వుందన్నారు. 24గంటలపాటు ప్రజలకు నిరంతర వైద్యసేవలు అందించాల్సిన ఆసుపత్రిలో ఒకే ఒక్క డాక్టర్ మాత్రమే వుండడంతో సామాన్యులకు వైద్యం అందడం లేదన్నారు. ఈ సమస్యలన్నింటినీ పీడీఎఫ్ ఎమ్మెల్సీల ఫోరంతో కలిసి మంగళగిరి ఆసుపత్రిని అధునాతన ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని, వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. రాజధాని నిర్మాణ పనుల కోసం ఇతర రాష్ట్రాల నుంచి ఎంతోమంది పేదలు, కూలీలు వలస వస్తున్నారని, వారు అనారోగ్యానికి గురైతే ప్రభుత్వాసుపత్రిలో కనీస వసతులు లేవని చెప్పారు.

మంగళగిరి సమగ్ర వైద్యశాల సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ కేవీఎస్ సాయిప్రసాద్ మాట్లాడుతూ పట్టణ, పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఒకప్పుడు మంగళగిరి ఆసుపత్రి చాలా ఉపయోగకరంగా వుండేదన్నారు. ప్రస్తుతం పట్టణ జనాభా లక్షకు పైగా వుందని, రాజధాని ప్రాంతం కావడంతో నిత్యం వేలాది మంది వచ్చి పోతున్నారని, వారికి వైద్యం అందించేందుకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేరని చెప్పారు. ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో ఆసుపత్రిని అభివృద్ధి చేసే వరకు పోరాటం సాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సాధన కమిటీ కోకన్వీనరు నన్నపనేని నాగేశ్వరరావు, సభ్యులు కొల్లి నాగేశ్వరరావు, కంచర్ల కాశయ్య, మాజేటి వంశీకృష్ణ, చింతక్రింది చక్రవర్తి, చెంగయ్య, సుందరయ్య, ప్రజాసంఘాల నాయకులు జేవీ రాఘవులు, ఎం.రవి, పి.బాలకృష్ణ, ఎం.భాగ్యరాజు, జీకే రామారావు, కె.కేశవరెడ్డి, కేఎల్ నారాయణ, ఎస్.బాలకృష్ణ తదితరులు వున్నారు.

ఎప్పుడైనా వచ్చి కలవచ్చు

- బిల్డర్ల అసోసియేషన్ సమస్యలు పరిష్కరిస్తా
- అమరావతి సెంటర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి నారాయణ

ఆంధ్రజ్యోతి, విజయవాడ: బిల్డర్స్ అసోసియేషన్ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రప్రభుత్వం వెనకాడబోదని, ఎలాంటి సమస్య ఉన్నా.. అపాయింట్‌మెంట్ కూడా అవసరం లేకుండా తనను కలవచ్చని మంత్రి పి.నారాయణ తెలిపారు. విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్లో బుధవారం జరిగిన అమరావతి సెంటర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అమరావతి బిల్డర్స్ అసోసియేషన్, బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పడిన అమరావతి సెంటర్‌ను మంత్రి ఆవిష్కరించారు. కొండేటి నాగమణి ప్రార్థనాగీతంతో కార్యక్రమం ప్రారంభం చేసిన అనంతరం బిల్డర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మంత్రి నారాయణ జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఆన్‌లైన్‌లో ప్లాన్‌ల మంజూరుపై సంతృప్తి

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్లాన్ల మంజూరు విషయంలో వినూత్నంగా అమలు చేసిన ఆన్‌లైన్ ప్లాన్‌ల మంజూరు ద్వారా 31 వేల ప్లాన్‌లు మంజూరు చేశామని, మంజూరు చేయించుకున్న వారితో నేరుగా మాట్లాడగా.. 90 శాతం మంది సంతృప్తి వ్యక్తంచేశారని పేర్కొన్నారు.

బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ ప్రెసిడెంట్ బి.శీనయ్య మాట్లాడుతూ అసిసోయేషన్ తరఫున తమ సమస్యలను మంత్రి నారాయణ వద్దకు తీసుకెళ్లిన అన్నింటినీ పరిష్కరించారని, కానీ తమ మెడకు ఉరిలా మారుతున్న నాళాల సమస్యను పరిష్కరించాలని కోరారు. హైదరాబాద్ తరహాలో అమరావతిలో కూడా కొంత స్థలం కేటాయిస్తే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో తాము కూడా పాలు పంచుకుంటామని విన్నవించారు. కాంట్రాక్టర్లంటే నిర్మాణాలకు వెన్నెముక అని, కానీ.. తమకు ఎటువంటి గుర్తింపు ఉండటంలేదని ఆయన వాపోయారు. రాష్ట్రంలోని తక్కిన ప్రాంతాల్లో కూడా తమ అసోసియేషన్‌ను నెలకొల్పేందుకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎస్. నరసింహారెడ్డి, అమరావతి బిల్డర్స్ అసోసియేషన్ ఛైర్మన్ నాగమల్లేశ్వరరావు, ప్రెసిడెంట్ ఎమ్.బి.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



అమరావతి సెంటర్ బ్యానర్‌ను ఆవిష్కరించిన మంత్రి నారాయణ

రౌడీషీటర్ల బెదిరింపులు

చిట్టినగర్: రౌడీషీటర్‌పై బెదిరింపులు పాల్పడిన రౌడీషీటర్లపై కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. జక్కంపూడి కాలనీలోని ఫ్లాట్ 48లో ఉంటున్న కిలారి సురేష్ అలియాస్ బుగ్గలోడు రౌడీషీటర్. ఒక నేరంలో అతడు రెండు నెలల క్రితం జైలుకి వెళ్లాడు. పాయకాపురం, అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన రౌడీషీటర్లు నేలటూరి రవి, కోతల శివ, ఆశీర్వాదం, కోతల కోటేశ్వరరావుతో జైలులో వివాదం జరిగింది. వీరంతా కొద్దిరోజుల క్రితం బయటకు వచ్చారు. నెలరోజుల క్రితం సురేష్, స్నేహితుడు రమేష్, నాగుతో కలిసి అజిత్‌సింగ్‌నగర్‌లో శ్మశనవాటికకు వెళ్లారు. అక్కడకు కోతల శివ, కోతల కోటేశ్వరరావు గంజాయి మత్తులో వచ్చి వీరితో గొడవ పడ్డారు. వాళ్లంతా కొట్టుకున్నారు. ఇటీవల నేలటూరి రవి, కోతల శివ, ఆశీర్వాదం, కోతల కోటేశ్వరరావు కత్తులతో జక్కంపూడి కాలనీలో సురేష్ ఇంటికి వెళ్లి అతడి తల్లిని బెదిరించారు. సురేష్‌ను చంపేస్తామని హెచ్చరించారు. దీనిపై అతడు కొత్తపేట పోలీసులను ఆశ్రయించినప్పటికీ కేసు నమోదు చేయలేదు. దీంతో సురేష్ ఉన్నతాధికారులను ఆశ్రయించాడు. వారి ఆదేశాలతో కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

'కృష్ణా' పరిరక్షణ యాత్ర

- హంసలదీవి నుంచి బీజాపూర్ వరకు
- దుర్గమ్మను దర్శించి కదిలిన పర్యావరణ ప్రేమికులు

విజయవాడ : కృష్ణా నదీ పరిరక్షణకు బుధవారం పర్యావరణ ప్రేమికులు యాత్ర ప్రారంభించారు. కృష్ణా జిల్లా హంసలదీవి నుంచి కర్ణాటకలోని బీజాపూర్ వరకు యాత్ర కొనసాగుతుందని వారు వెల్లడించారు. బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకుని అనంతరం దుర్గాఘాట్‌లో కృష్ణమ్మ నీళ్లను తలపై చల్లుకుని యాత్ర ప్రారంభించారు. ఇందులో జలపురుష్ రాజేంద్రసింగ్, పర్యావరణవేత్త విక్రమ్‌శౌరి, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'కృష్ణమ్మ ఎగువ ప్రాంతంలో పరవళ్లు తొక్కుతుంటే... దిగువ ప్రాంతంలో బిక్కుబిక్కుమంటోంది. తీర ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో కట్టడాలు, నిర్మాణాలు పెరుగుతున్నాయి. దీనివల్ల ఆ ప్రాంతంలో భవిష్యత్తులో దుర్భిక్ష ఛాయలు కనిపిస్తాయి' అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ యాత్ర ఈ నెల 17, 18 తేదీల్లో బీజాపూర్‌కు చేరుకుంటుందని, అక్కడ బహిరంగ సభను నిర్వహిస్తామని చెప్పారు.



పసిడి నాణ్యతను పసిగట్టేద్దాం

శ్రావణ మాసం వచ్చిందంటే పసిడి అమ్మకాలు గణనీయంగా పెరుగుతాయి. శ్రావణ లక్ష్మి పూజలకు, వివాహాది శుభకార్యాలకు బంగారు ఆభరణాలను ఎక్కువగా కొనుగోలు చేస్తారు. కొందరు స్వర్ణకారుని వద్ద తమకు నచ్చిన రీతిలో ఆభరణాలు చేయించుకుంటారు.అయితే బంగారం అమ్మకాల్లో జరుగుతున్న మోసాల నేపథ్యంలో వినియోగదారులను ఎన్నో అనుమానాలు వెంటాడుతున్నాయి. తాము కొనుగోలు చేసిన వస్తువులో పసిడి ఎంత శాతం ఉందోనన్న సందేహం చాలా మందిలో ఉంటుంది. అనుమానాలను నివృత్తి చేసుకోవాలంటే ఆభరణాలను గోల్డ్ టెస్టింగ్ సెంటర్లలో పరీక్షించుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

- బంగారు ఆభరణంలో పసిడి శాతంపై ఎన్నో అనుమానాలు
- గోల్డ్ టెస్టింగ్ సెంటర్‌లో పరీక్షిస్తే మేలు
- వస్తువు ఫొటోతో పాటు సర్టిఫికెట్ ఇస్తున్న సెంటర్లు
- ఎంత శాతం బంగారం ఉందో తెలుసుకునే అవకాశం
- వినియోగదారులు మోసపోకుండా ఉండేందుకు చక్కని మార్గం

బంగారు ఆభరణాల్లో పసిడి శాతాన్ని తెలపడానికి వినియోగదారులకు గోల్డ్ టెస్టింగ్ సెంటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల్లో గోల్డ్ టెస్టింగ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. విశాఖ పాత నగరం కురుపాం మార్కెట్ ప్రాంతంలోనే సుమారు 10 గోల్డ్ టెస్టింగ్ సెంటర్లు ఉన్నాయి. ఈ సెంటర్లలో ఆభరణంలో పసిడి శాతాన్ని పరీక్షిస్తారు. ఆ ఆభరణంలో ఎంత శాతం బంగారం ఉందో ఇట్టే తెలిసిపోతుంది.



పరీక్ష ఇలా..

బంగారాన్ని పరీక్షించే యూనిట్‌కు కంప్యూటర్, స్కానింగ్ మెషీన్ ఉంటాయి. ఈ సెంటర్ ఏర్పాటు చేయాలంటే ముందుగా ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందాలి. ఈ యంత్రం బంగారం, వెండి, రాగి, ఇరీడియం తదితర 24 మెటల్స్‌ను పరీక్షించగలదు. వినియోగదారుడు బంగారు ఆభరణాన్ని తీసుకువస్తే ఐదు నిమిషాల్లో పరీక్షించి సర్టిఫికెట్ జారీ చేస్తారు. బంగారు ఆభరణంలో ఎంత శాతం బంగారం ఉందో ఇట్టే చెప్పేస్తుంది. బంగారు ఆభరణం ఫొటోతో కూడిన సర్టిఫికెట్ జారీ చేసినందుకు రూ.50లు చార్జి చేస్తారు. వేలాది రూపాయలతో కొనుగోలు చేసిన ఆభరణం నాణ్యత తెలుసుకోవడానికి రూ.50లు ఖర్చు చేయడానికి వినియోగదారులు వెనకాడడం లేదు. గోల్డ్ టెస్టింగ్ అనంతరం ఆభరణంలో మోసం ఉంటే సర్టిఫికెట్‌లో తేలిపోతుంది. అదే జరిగితే వినియోగదారుడు ఆభరణం విక్రయించిన బంగారు దుకాణం యజమానిని నిలదీయవచ్చు. లేనిపక్షంలో వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చు. తద్వారా తనకు జరిగిన మోసం నుంచి బయటపడవచ్చు.

ఆభరణంతో పాటు సర్టిఫికెట్


ఆభరణాల నాణ్యతపై నెలకొన్న అనుమానాల దృష్ట్యా స్వర్ణకారులు వారు తయారు చేసి ఆభరణంతో పాటు గోల్డ్ టెస్టింగ్ సెంటర్ సర్టిఫికెట్‌ను వినియోగదారులకు అందజేస్తున్నారు. చాలా మంది వినియోగదారులు తమకు నచ్చిన ఆభరణాలను స్వర్ణకారులకు ఆర్డర్ చేస్తుంటారు. ఆభరణంతో పాటు నాణ్యత సర్టిఫికెట్ కూడా ఇస్తుండడంతో స్వర్ణకారులపై నమ్మకం ఏర్పడి తరువాత కూడా వారి వద్దే ఆభరణాలను చేయించు కుంటున్నారు.



గోల్డ్ టెస్టింగ్ మెషిన్

నాణ్యత ఇట్టే తెలిసిపోతుంది

పసిడి ఆభరణంలో ఎంతమేర బంగారం ఉందో పరీక్షించి వ్యాపారులు సర్టిఫికెట్ ఇస్తున్నారు. ఆ సర్టిఫికెట్‌లో ఆభరణం ఫొటో కూడా ఉంటుంది. దీనివల్ల వినియోగదారునికి తాము కొనుగోలు చేసిన ఆభరణంపై నమ్మకం ఏర్పడుతుంది. మోసపోకుండా ఉండేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. చాలా మంది వినియోగదారులు ఆభరణాలను పరీక్షించుకుని సర్టిఫికెట్ పొందుతున్నారు.



ఆభరణాలకు ఇస్తున్న సర్టిఫికెట్

వినియోగదారులకు మేలు

ఆభరణం చేయించుకున్న తరువాత గోల్డ్ టెస్టింగ్ సెంటర్‌లో పరీక్షించుకోవడం ఎంతో మంచిది. బంగారు ఆభరణం నాణ్యత పక్కాగా తెలుస్తుంది. దుకాణదారులు ఇప్పుడు ఆభరణాలకు సర్టిఫికెట్ ఇస్తున్నందు వల్ల వారిపై వినియోగదారులకు నమ్మకం ఏర్పడుతోంది.



అమెరికా సంయుక్త రాష్ట్రాలు, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, స్వీడన్. జర్మనీ, సింగపూర్ తదితర పాశ్చాత్య దేశాల్లోని మేటి విశ్వవిద్యాలయాలు విదేశాల్లో ఉన్నత విద్య కొనసాగించాలని ఉవ్విళ్లూరే భారతీయ విద్యార్థులకు ఎర్రతివాచీ పరుస్తున్నాయి. లెక్కలు, ఆంగ్లంలో మన యువత కనబర్చే ప్రతిభాపాటవాలు ఆయా దేశాల్లోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధించేలా చేస్తున్నాయి. అమెరికా పరిస్థితుల దృష్ట్యా కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ వైపు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. మంచి కెరీర్, ఆకర్షణీయమైన జీవనశైలి, ఉపాధి అవకాశాలు విదేశీ విద్య దిశగా మన విద్యార్థులు పయనించేలా చేస్తున్నాయనేది నిపుణుల విశ్లేషణ.

రూటు మార్చారు

- కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీలకు పెరుగుతున్న మేధోవలస
- అమెరికాపై తగ్గిన మోజు
- అంతర్జాతీయ ప్రమాణాల సాధనకే నవ్యాంధ్ర విద్యార్థుల మొగ్గు
- మంచి జీవితం, భారీ వేతనాల అవకాశమే ఆకర్షణ

● ఎడ్యుకేషన్

ఆంధ్రజ్యోతి, విజయవాడఫీచర్స్

భారతదేశంలోని ప్రముఖ నగరాలతో పాటు నవ్యాంధ్రలోని విజయవాడ, గుంటూరు. విశాఖ వంటి నగరాల్లో ఆయా విశ్వ విద్యాలయాల ప్రతినిధులు, కన్సల్టెంట్లు ఏటా అవగాహన సదస్సులు, ముఖాముఖీలు నిర్వహిస్తూ విద్యార్థులను ఆకర్షిస్తున్నారు. అమెరికాలో ఉన్న పరిస్థితుల రీత్యా కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల నుంచి ఆ దేశానికి వెళ్లే వారు 80 శాతం మేర తగ్గారని నిపుణుల అంచనా. గతంలో ఏటా ఈ జిల్లాల నుంచి 30వేల మంది ఒక్క యూఎస్‌కే వెళ్లే వారని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య ఏడు వేలకు పడిపోయింది. ప్రస్తుతం కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ వెళ్లే వారి సంఖ్య ఈ విద్యా సంవత్సరంలో 30 శాతం పెరిగింది. అమెరికాయేతర దేశాలకు గతంలో ఏటా 15 వేల మంది విద్యార్థులు వెళితే ప్రస్తుత విద్యాసంవత్సరంలో 22 వేలకు పెరిగిందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వివిధ దేశాల్లోని విద్యావకాశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కావాల్సిన అర్హత, దృక్పథం తదితరాలపై నిపుణుల సూచనల సమాహారమే ఈ కథనం...

వీసా తిరస్కృతులతో ఇతర పాశ్చాత్య దేశాలపై చూపు

విదేశీ విద్య అభ్యసించాలనే ఆసక్తి కనబర్చేవారిలో అత్యధికులు అమెరికా సంయుక్త రాష్ట్రాలవైపే చూస్తారనేది నిర్వివాదాంశం. వీసా జారీలో అమెరికన్ కాన్సులేట్‌లు నిబంధనలు కఠినతరం చేయడంతో నూటికి 90 శాతం మంది తిరిగి వస్తున్నారు. ఎం.ఎస్ చేసిన తర్వాత ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఓపీటీ)ని ట్రంప్ రెండేళ్లకు కుదించడంతో అమెరికా వెళ్దామనే యువతను డైలమాలో పడేసింది. గ్రాడ్యుయేట్ రికార్డ్ ఎగ్జామ్(జీఆర్‌ఈ), టెస్ట్ ఆఫ్ ఇంగ్లీష్ యాజ్ ఏ ఫారిన్ లాంగ్వేజ్(టోఫెల్), ఐ.ఇ.ఎల్.టి.ఎస్(ఐల్స్) వంటి పరీక్షల్లో విద్యార్థులు సాధించిన స్కోర్లు ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడమే అత్యధిక వీసా తిరస్కృతులకు కారణంగా నిపుణులు పేర్కొంటున్నారు. దరఖాస్తులో లేని అర్హతలు నమోదు చేయడం, అమెరికాలోని విశ్వవిద్యాలయాల్లో ఆ కోర్సు ఎందుకు చేయాలనుకుంటున్నారో వివరించడంలో వైఫల్యం వీసాల తిరస్కృతికి కారణాలుగా నిలుస్తున్నాయి. ఫీజుల చెల్లింపునకు బ్యాంకుల్లో నిధులు చూపడంలో మధ్య తరగతి భారతీయ విద్యార్థులు అపసవ్య విధానాలు అవలంబిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో వడపోత విధానాలను పటిష్టం చేయడంతో అమెరికాలో విద్యాభ్యాసం సాధారణ విద్యార్థులకు ప్రస్తుత తరుణంలో గగన కుసుమంగా కన్పిస్తోంది. అమెరికాలో ప్రస్తుత తరుణంలో గ్రీన్‌కార్డ్ జారీ నిబంధనలను కఠినతరం చేయడం అమెరకా యానంపై నీలినీడలు కమ్ముకునేలా చేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ట్రంప్ చర్యలతో కలవరం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరితో ఆ దేశం వెళ్లడానికి విద్యార్థులు కొంత వెనుకంజ వేస్తున్నారు. తల్లిదండ్రుల్లో కూడా తమ పిల్లలను పంపడంపై అభద్రతాభావం నెలకొంది. దీంతో ఆస్ట్రేలియా, స్వీడన్, జర్మనీ, యూకే, కెనడా వంటి దేశాల వైపు ఆసక్తి చూపుతున్నారు. గేట్, క్యాట్‌ల ద్వారా ఇండియాలోని పేరెన్నిక గన్న బిజినెస్‌స్కూల్స్, ఐఐటీలు, ఎన్ఐటీలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థుల సంఖ్య పదింతలు పెరిగిందని నగరంలోని ప్రముఖ శిక్షణ సంస్థ ప్రతినిధి తెలిపారు.

వీసా తిరస్కరణకు గురి కాకుండా ఉండాలంటే....

వాస్తవానికి అమెరికాలో అందరూ భయపడేంత పరిస్థితులు లేవని నిపుణులు పేర్కొంటున్నారు. వీసాకు వెళ్లే క్రమంలో డాక్యుమెంటేషన్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. కాన్సులేటు అధికారులు అడిగిన ప్రశ్నలకు నిజాయతీగా సమాధానం ఇవ్వాలి. బ్యాంకులో ఫీజుల చెల్లింపునకు చూపే గ్యారంటీ మూలధనాన్ని కోర్సు పూర్తయ్యే వరకు తీయరని నమ్మకం కల్గించేలా ఆర్థిక సామర్థ్యం ఉందని ఆధారాలు సమర్పించాలి. ఆంగ్లంలో భావవ్యక్తీకరణ సామర్థ్యాలు మెరుగుపర్చుకోవాలి. కోర్సు చదివే సమయంలో కేవలం 20 గంటలు మాత్రమే అధికారికంగా పనిచేసే వెసులుబాటు ఉంటుంది. అనధికారికంగా పనిచేయరని నమ్మకం కలిగించాలి.



విదేశీ విద్యకు స్వదేశీ కన్సెల్టెంట్ల ముఖాముఖీ

విదేశీ విద్యా సంస్థలు ప్రధానంగా చూసేవి ఇవే

సీటు ఇవ్వడానికి విదేశీ విశ్వవిద్యాలయాలు ప్రధానంగా ఐదు ప్రమాణాలు పాటిస్తాయి. ● జీఆర్‌ఈ, టోఫెల్, ఐల్స్ , పియర్సన్ ఇంగ్లీష్ ప్రొఫీషియన్సీ టెస్ట్ లలో స్కోర్స్ ● స్టేట్‌మెంట్ ఆఫ్ పర్సన్(తమ విశ్వవిద్యాలయంలో చదవాలని ఎందుకు ఆసక్తి కలిగింది అనే దానిపై లేఖ)● ఇండియాలో తాము చదివిన కళాశాల డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ రికమెండేషన్ లేఖ● అకడమిక్స్(పదవ తరగతి, ఇంటర్, గ్రాడ్యుయేషన్‌లలో మార్కులు)● వర్క్ ఎక్స్‌పీరియన్స్(పని అనుభవం(డిగ్రీ పూర్తయిన తర్వాత తాము చదివిన, చదవాలనుకునే రంగంలో ప్రత్యక్ష పని అనుభం ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తున్నారు).

విదేశీ విద్యపై మోజుకు కారణాలివే : నిపుణుల విశ్లేషణ

ఉపాధి కల్పించే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విదేశాల్లోని విశ్వవిద్యాలయాలు కోర్సులను ఎప్పటికప్పుడు రీ డిజైన్ చేయడం విద్యార్థుల కెరీర్ కలల సాకారానికి దోహదం చేస్తుందని నిపుణుల అంచనా. విదేశీ విశ్వ విద్యాలయాలు మన ప్రతిష్టాత్మక ఐఐటీలు, ఎన్ఐటీలు, బిస్కూల్స్‌తో పోలిస్తే ప్రపంచ అగ్రశ్రేణి విద్యాసంస్థలే ముందంజలో ఉండటం మన విద్యార్థులకు మరింత ఆకర్షణీయంగా మారింది.

ఈ జాగ్రత్తలు పాటిస్తే మంచిది

విదేశీ విశ్వవిద్యాలయాల ఎంపికలో వాటి రేటింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. బీటెక్ మొదటి ఏడాది నుంచే ఆంగ్ల పరిజ్ఞానాన్ని పరీక్షించే అత్యంత కీలకమైన జీఆర్‌ఈ, టోఫెల్, ఐల్స్, పీటీఈ వంటి పరీక్షలకు తర్ఫీదు పొందితే విద్యాలయాల్లో సీట్లు సాధించవచ్చంటున్నారు. ఆస్ట్రేలియా, యు.కె, కెనడా దేశాల్లో విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ పొందడానికి ఐల్స్, పీటీఈల్లో సాధించే స్కోర్లను, అమెరికా విద్యాలయాలు జీఆర్‌ఈ, ఐల్స్, టోఫెల్ స్కోర్లను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. జర్మనీ, స్వీడన్ వంటి దేశాలు స్థానిక భాష నేర్చుకుని వచ్చిన వారికే అడ్మిషన్లు ఇస్తున్నాయని నిపుణుల మాట. విదేశీ విద్య కన్సల్టెన్సీలను ఆశ్రయించడంలో అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇస్తే మంచిది.

భావ వ్యక్తీకరణ సామర్థ్యాలపై చిన్ననాటి నుంచే శ్రద్ధ



భావవ్యక్తీకరణ నైపుణ్యాలపై చిన్ననాటి నుంచే శ్రద్ధ పెట్టాలి. ఆంగ్ల భాషలో ప్రావీణ్యంతోనే అత్యధిక విశ్వవిద్యాలయాలు అడ్మిషన్లు ఇస్తున్నాయి. అమెరికా తర్వాత ఆస్ట్రేలియా, కెనడా వెళ్లడానికి అత్యధిక శాతం మంది ఆసక్తి చూపుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రమాణాలు లేని ఇంజినీరింగ్ విద్య, ప్రయోగశాలలు లేకపోవడం వంటివి విదేశీ విద్య దిశగా వెళ్లేలా చేస్తోంది.

– పి.వి.నరసింహ, డైరెక్టర్, టైమ్ ఇనిస్టిట్యూట్, విజయవాడ

ఇంటర్ నుంచే విదేశీ విద్యపై పెరుగుతున్న ఆసక్తి



ఆసక్తి, అభిరుచి ఉన్న కోర్సుల్లోనే చేరాలి. ఉపాధిలో రాణించడానికి ఇది అవసరం. ఏటా వెయ్యికి పైగా అభ్యర్థులు విజయవాడ, గుంటూరులలోని కన్సెల్టెన్సీల నుంచి విదేశీ విద్య అభ్యసనానికి వెళ్తున్నారని తెలుస్తోంది. యూజీ స్థాయిలోనే బీఎస్ చేయడానికి ఇంటర్ తర్వాత నుంచే అభ్యర్థుల సంఖ్య గత ఐదేళ్లుగా ఏటా పెరుగుతోంది. యూజీలో చేరడానికి గణిత, ఆంగ్ల సామర్థ్యాలు పరీక్షించే శాట్, ఐల్స్, టోఫెల్ పరీక్షల్లో మంచి స్కోర్లు సాధించాల్సి ఉంది. పాఠశాల స్థాయి నుంచి ఐఐటీ శిక్షణ తీసుకున్న విద్యార్థులు విదేశాల్లోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఉపకార వేతనాలతో బీఎస్ కోర్సులు చేస్తున్నారు.

వి.శ్రీకాంత్, మేనేజరు ప్రఖ్యాత కన్సల్టెంట్ సంస్థ

అంతర్జాలం ఆసరాతో....



ఐల్స్‌లో 6.5 స్కోరు సాధించా. విదేశాల్లో ఐటిలో ఎంఎస్ చేయాలని ఆసక్తి ఉంది. అంతర్జాలంలో విదేశీ విద్యకు సంబంధించి సమస్త సమాచారం లభిస్తోంది. వాటి ఆసరాగా కన్సల్టెంట్లను సంప్రదించి ఆస్ట్రేలియాలోని డీకన్ విశ్వవిద్యాలయం, రాయల్ మెల్‌బోర్న్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీలలో అడ్మిషన్‌కు ప్రయత్నిస్తున్నాను. నవంబర్ 26న నిర్వహించనున్న క్యాట్ ద్వారా ఐఐఎంలలో ఎంబీఏ చేసే అవకాశం వస్తే ఆస్ట్రేలియా వెళ్లను.

టి. సూర్య అఖిల్, బీటెక్ సీఎస్‌ఈ

అమెరికాలో అనిశ్చితితో కెనడాకు వెళ్లాలని...

ఎంటెక్ మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రొఫెషనల్స్‌లో చేయాలని ఉంది. అమెరికాలో పరిస్థితి అనిశ్చితంగా ఉండటంతో కెనడా వెళ్లాలనుకుంటున్నా. ఆస్ట్రేలియాలో ఇంజినీరింగ్‌కు ఉపాధి అవకాశాలు అపారంగా ఉన్నాయని తెల్సింది.

డి.హిమజ, బీటెక్, అన్నామలై విశ్వవిద్యాలయం

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఎం.ఎస్ చేయాలని

ప్రపంచ స్థాయి ప్రమాణాలు ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఎంఎస్ చేయాలని బీటెక్ ఆఖరి సంవత్సరంలో లక్ష్యం విధించుకున్నా. క్యాడ్, మెషిన్ డిజైన్లలో ఎంఎస్ చేస్తా. ఐల్స్, పీఈటీ, జీఆర్‌ఈలు రాసా. ఆస్ట్రేలియాలో సీఎస్‌యూలో సీటు సాధించా.

ఏ.మనోజ్, బీటెక్ సీఎస్‌ఈ, జేఎన్‌టీయూ, కాకినాడ

ముగియనున్న కాలపరిమితి

● నేడు స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం
● ఏడాది కాలంలో అధికారులను పరుగులు పెట్టించిన కమిటీ
● పలు సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి, పరిష్కారాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నేటితో ముగియనున్న స్టాండింగ్ కమిటీ సమావేశానికి పక్కా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏ నిమిషాన ఏం జరుగుతుందో అన్న టెన్షన్ మేయర్ చాంబరు మొత్తం ఆవరించింది. అధికారులతో సుదీర్ఘ సమావేశాలు, ప్రణాళికల రూపకల్పనలతో మేయర్ చాంబరు మారిపోయింది. ప్రస్తుత కమిటీ చివరి సమావేశంలో పొందుపరిచిన షాపింగ్ కాంప్లెక్సుల అంశం పొందుపరచడమే ఇందుకు కారణమని పలువురు అధికారులు బహిరంగంగానే చెబుతుండటం విశేషం.

2016, ఆగస్టు 21న నామినేట్ అయిన స్టాండింగ్ కమిటీ సభ్యుల కాలపరిమితి గురువారం జరగనున్న సమావేశంతో ముగియనుంది. ఇదే చివరి సమావేశం కావడంతో సభ్యులందరూ పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను అజెండాలోకి తీసుకురావాలని గత సమావేశంలోనే అధికారులకు సూచించారు. గత పది నెలలుగా తీవ్రమైన చర్చనీయాంశంగా మారిన షాపింగ్ కాంప్లెక్సుల అంశాన్ని కూడా అధికారులు పొందుపరిచారు. ప్రస్తుత స్టాండింగ్ కమిటీని రద్దు చేసి త్వరలో నూతన కమిటీ నియామకానికి సన్నాహాలు కూడా ప్రారంభమయ్యాయి.

సబ్‌లీజుదారులను వెలికితీయాలన్న స్టాండింగ్ కమిటీ నిర్ణయానికి నాలుగు నెలల తర్వాత కాసింత కదలిక మొదలైంది. నగరంలోని మూడు సర్కిళ్లలో 569 షాపులకు సంబంధించి 372 మంది లీజు రెన్యువల్ అగ్రిమెంటు రిజిస్ట్రేషన్‌కు రాగా, 64 మంది పేరు మార్పుల కోసం సుముఖత చూపుతున్నట్లుగా, మరో 142 మంది ఇతర లీజుదారులు ఉన్నట్లుగా అధికారులు అజెండాలోని ప్రతిపాదన ద్వారా పేర్కొన్నారు. గడువు ఇచ్చిన 45 రోజుల్లోగా దరఖాస్తులు చేసుకోవాలంటూ నాలుగు నెలల క్రితం కమిటీ ఇచ్చిన ప్రతిపాదన ఆమోదాన్ని కమిటీ కాలపరిమితి ముగియనున్న సమయంలో అధికారులు పొందుపరచడంపై పలు అనుమానపు ఛాయలు అలుముకుంటున్నాయి.

మరో మెలిక

లీజు అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్‌కు వచ్చిన 372 మంది అగ్రిమెంట్లను రిజిస్ట్రేషన్ చేయించేందుకు చాలా సమయం పడుతుందని, రోజుకు పది అగ్రిమెంట్లను మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించేందుకు వీలవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ కారణంగా షాపుల వారికి రిజిస్ట్రేషన్లు లేకుండానే లీజును పొడిగించాలంటూ అధికారులు స్టాండింగ్ కమిటీలో అంశాన్ని పొందుపరిచారు. నాలుగు నెలల క్రితం నిర్వచించిన అంశాన్ని ఇన్నాళ్లు పొడిగించి చివరి సమావేశంలో ఈ తరహా మెలికను కమిటీ ముందుంచడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి? ఎవరికి మద్దతు పలికేందుకు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారో అంటూ కార్పొరేషన్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే.. రిజిస్ట్రేషన్ ఎత్తివేతకు వీఎంసీలోని పలువురు ప్రముఖులు పక్కా ప్రణాళికను అమలు చేసినట్లుగా స్పష్టం అవుతోంది. ఒకవేళ ఆ ప్రతిపాదనలో నిజముంటే ప్రస్తుతం చూపుతున్న సంఖ్యలను గతంలో సేకరించిన ఎస్టేట్ అధికారులు ఇప్పటి వరకు నిమ్మకు నీరెత్తినట్లుగా ఎందుకు వ్యవహరించారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అధికారులతో విడతల వారీ సమావేశాలు

మేయర్ చాంబరు అధికారుల సమావేశాలతో బుధవారం కిక్కిరిసిపోయింది. ఎన్నడూ లేనిది నగర కమిషనర్ కూడా మేయర్ ఛాంబరులో మునిసిపల్ షాపింగు కాంప్లెక్సులపై సుదీర్ఘ చర్చ జరిపారు. ఉదయం పూట ఇంజనీరింగు అధికారులతో సమావేశాలు నిర్వహించిన మేయర్ కోనేరు శ్రీధర్, సాయంత్రం కమిషనర్‌తో సంప్రదింపులు జరిపారు. బుధవారం సమావేశాలు జరిగినంత సేపు కార్పొరేషన్ ఇతర ఉద్యోగులను కూడా లోపలికి అనుమతించలేదు.

ఏ నిమిషానికి..

చివరి సమావేశం సందర్భంగా కమిటీ సభ్యులు 'ఏ నిమిషానికి.. ఏమి బాంబును పేలుస్తారో' అన్న కంగారు ప్రతీ ఒక్క అధికారిలోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ఏ అంశంపై మాట్లాడినా.. సమాధానం చెప్పేందుకు సిద్ధమవుతున్నారు. అందుకు తగ్గ ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకున్నారు. దీనిపై బుధవారం పూర్తిగా కసరత్తు చేసిన అధికారులు ప్రశ్నా పత్రాలకు తగ్గ సమాధాన పత్రాలను కూడా సిద్ధం చేసుకున్నారట. పైగా కాలపరిమితి పూర్తి కాకుండానే తమ కాలపరిమితి ముగిసిందంటూ కమిటీని రద్దు చేస్తున్నట్లుగా పలువురు సభ్యులు వాపోతున్నారు. దీనిపై మేయర్ కోనేరు శ్రీధర్‌తో మాట్లాడాలన్న ప్రయత్నానికి చుక్కెదురయినట్లు తెలుస్తోంది. ఇలాంటి కమిటీలో ఉన్నా.. లేకున్నా.. ఒకటే అన్న విసుగు పుట్టిందని పలువురు సభ్యులు తమ అభిప్రాయాలను బాహాటంగానే వినిపిస్తున్నారు.

ఎల్పీజీ సబ్సిడీ ఎత్తివేతకు నిరసనగా

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

విజయవాడ సెంట్రల్: ఎల్పీజీ సబ్సిడీ ఎత్తివేతతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేతను నిరసిస్తూ గవర్నర్‌పేటలోని ఆంధ్రరత్నభవన్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ గృహ వినియోగ వంటగ్యాస్ సిలిండర్‌పై ప్రతి నెలా రూ. 4 పెంచుతూ మార్చి నాటికి సబ్సిడీని ఎత్తివేయాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని వ్యతిరేకించారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీసీసీ ప్రధాన కార్యదర్శులు మీసాల రాజేశ్వరరావు, నరహరశెట్టి నరసింహారావులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఒక వైపు ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ మరోవైపు రాజ్యసభ సీట్లు గెలిచేందుకు ధనరాజకీయాలు నడుపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకులు కుర్షీదా, ప్రమీలాగాంధీ, ఏపీసీసీ అధికార ప్రతినిధి వి. గుర్నాథం, కార్యదర్శులు అన్వర్ హుస్సేన్, దుర్బేదుల హుస్సేన్, బోడపాటి బాబురావు, వెన్న రమేష్, పెద్దిరెడ్డి ప్రదీప్, కృష్ణమురళీ, ఆర్.అప్పలస్వామి, వి.సత్యనారాయణ, ఎం.చిన్న, హనుమంతరావు ప్రసాద్‌జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ సిలెండర్‌పై సబ్సిడీ ఎత్తివేతను నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

అన్నదాన పథకానికి విరాళం

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో అన్నదాన పథకానికి పటమట లంకకు చెందిన మద్దినేని కిషోర్ బాబు కుటుంబ సభ్యులు రూ.1,00,116 లను విరాళంగా ఆలయ సిబ్బందికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారిని అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం వారికి అమ్మవారి శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం బహుకరించారు.



మద్దినేని కిషోర్‌కు అమ్మవారి చిత్రపటం బహుకరిస్తున్న ఆలయ ఉద్యోగి

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..


ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



హెచ్ఐవీ

(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99




అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14




స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)



ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండవాళ్ళు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరకనివాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1




విద్య

కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99




కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93




లైంగికత

మహిళలు - 52
పురుషులు - 48



విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



నవ్వుల్ నవ్వుల్

వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ....
2. లఆస్యం ....
3. మాదంప్ర ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000



జవాబులు


చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

బొమ్మ గీయండి







మాట్లాడుతున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలి

కార్పొరేట్ సంస్థలకు కలెక్టర్ లక్ష్మీకాంతం సూచన

విజయవాడ: పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు లాభాల్లో రెండు శాతం నిధులు సంఘ సేవకు వినియోగించాలన్నారు. జిల్లాలో 80 పరిశ్రమలు, 80 క్రషర్స్ ఉన్నాయని వాటి యజమాన్యాలు ఆయా గ్రామాల అభివృద్ధికి సేవ చేయాలన్నారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, మొక్కల నాటే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్మాణం చేపడుతున్న పంచాయితీ భవనాలు, అంగన్‌వాడి కేంద్రాల నిర్మాణం పనుల్లో కూడా భాగస్వామ్యం కావాలన్నారు. గత 20 ఏళ్లుగా తన జీతంలో 5 శాతం సమాజ సేవకు ఖర్చు చేస్తున్నానని సామాజిక దృక్పథంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ మేనేజర్ ఎ.సుధాకర్,వై.శరత్, గనుల శాఖ, పంచాయితీ శాఖ, ఐసీడీఎస్ అధికారులు, సూపరింటెండెంట్ ఇంజినీర్లు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ జె.నివాస్

ప్రజలకు పూర్తి స్థాయిలో సాఫ్ట్‌వేర్ అందుబాటు

నగర కమిషనర్ జె.నివాస్

విద్యాధరపురం: నిత్యావసరాలపై సర్వీసు ప్రొవైడర్లను సమకూర్చి కమ్యునిటీ లైవలీహుడ్ సెంటర్ టోల్‌ఫ్రీ ద్వారా ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని నగర కమిషనర్ జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ తన క్యాంప్ కార్యాలయంలో పట్టణ సమాజాభివృద్ధి శాఖాధికారులు, మెప్మా, సాఫ్ట్‌వేర్ రూపొందించే సిబ్బందితో సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రజలకు నిత్యావసర జీవన విధానంలో అవసరమయ్యే అన్ని సేవలను ఈసిఎల్‌హెచ్ సెంటర్ ద్వారా అందుబాటులో కల్పించేలా సాఫ్ట్‌వేర్‌ను తయారు చేయాలని ఆదేశించారు. కార్పొరేషన్, మెప్మా సంయుక్తంగా పైలెట్ ప్రాజెక్టుగా సీవీఆర్ మునిసిపల్ హైస్కూలులో ఏర్పాటు చేస్తున్న సిటీ లైవలీ హుడ్ సెంటర్‌లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చినట్లు తెలిపారు. ఈ సెంటర్‌లో ఎలక్ట్రిషియన్, ప్లంబర్స్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, మెకానికల్, మిషన్స్ వంటి సర్వీసు ప్రొవైడర్స్‌తో పాటుగా బ్యూటిషన్‌లో శిక్షణ పొందిన వారి ద్వారా మొబైల్ బ్యూటి పార్లర్ తదితర అవసరమయ్యే సుమారు 70 మంది సర్వీస్ ప్రొవైడర్ల జాబితాలను సేకరించినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సెంట్రలైజ్ టోల్‌ఫ్రీ నెంబర్ కూడా అందుబాటులో రానున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవీవీ సత్యనారాయణ, మెప్మా అధికారి ప్రభావతి, సాఫ్ట్‌వేర్ ప్రతినిధులు, సీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ బర్త్ ఎడ్యుకేటింగ్‌పై అవగాహన నేడు

విజయవాడ సెంట్రల్: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహిళలు, గర్భిణీలు తల్లిపాల విషయంలో తమకున్న సందేహాలను నివృత్తి చేసుకునేందుకు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ రెయిన్‌బో హాస్పటల్‌లో లాక్టేషన్, చైల్డ్ బర్త్ ఎడ్యుకేటింగ్ కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహిస్తున్నట్లు రెయిన్‌బో ఆసుపత్రి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రముఖ సైకాలజిస్ట్, బ్రెస్ట్ ఫీడింగ్ కౌన్సిలర్ రేఖ సుదర్శన్ బ్రెస్ట్ ఫీడింగ్‌పై అవగాహన కలిగిస్తారని పేర్కొన్నారు.

లంచగొండులపై ఏసీబీ దృష్టి

పర్యవేక్షణ నుంచి తప్పించండి : పాత ఆస్పత్రి ఉప పర్యవేక్షకుడు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

పాత, కొత్త ప్రభుత్వ ఆస్పత్రులలో సిబ్బంది, కొందరు వైద్యులు లంచాలు తీసుకుంటున్న వైనంపై అధికారులు సీరియస్ అయినట్లుగా సమాచారం. ప్రభుత్వ ఆస్పత్రిలో లంచగొండులపై అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) దృష్టి పెట్టింది. కొత్త ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో శవాలకు పోస్టుమార్టం నిర్వహించేందుకు ఒక్కో కేసులో పదివేలు లంచం తీసుకుంటున్నట్లు ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నట్లుగా తెలిసింది. ఆస్పత్రిలో ఇప్పటికే నిఘా పెట్టినట్లుగా సమాచారం. ఇదే సమయంలో పాత ఆస్పత్రిలో కూడా లంచాలు తీసుకుంటున్నట్లుగా ఆరోపణలు రావడంతో ఇటు జిల్లా యంత్రాంగం కూడా సీరియస్ అయ్యింది. ఈ నేపథ్యంలో పాత ఆస్పత్రిలో ఉప పర్యవేక్షకుడుగా ఉన్న అధికారి తనను పర్యవేక్షణను నుంచి తప్పించాలని సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్‌కు లేఖ రాసినట్లుగా తెలిసింది.

కొత్త, పాత ఆస్పత్రి పర్యవేక్షణకు కొత్త ఆస్పత్రిలోనే సూపరింటెండెంట్ ఉంటారు. ఆయనకే అన్ని అధికారాలు ఉంటాయి. ఆయనే రెండు ఆస్పత్రులలో పాలనా వ్యవహారాలను, అభివృద్ధికి సంబంధించి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆయన ప్రతిరోజూ పాత ఆస్పత్రికి రాలేని పరిస్థితి. పాత ఆస్పత్రిలో డిప్యూటీ పర్యవేక్షకుడుగా సీనియర్‌కు బాధ్యతలు అప్పగించారు. అయితే ఆయన డిప్యూటీ పర్యవేక్షకుడిగా ఉంటున్నా ఇక్కడ విద్యార్థులకు తరగతులు నిర్వహించడం, ఇతరత్రా విషయాల్లో బిజీగా ఉంటారు. దీంతో ఉద్యోగులపై అజమాయిషీ అంతంత మాత్రంగానే ఉంటోంది.

పాత ఆస్పత్రిలో కింది స్థాయి ఉద్యోగులు చాలా మంది లంచాలకు అలవాటు పడ్డారని, వారికి కౌన్సెలింగ్ ఇచ్చినా కూడా తీరు మార్చుకోకపోవడం వల్లే ప్రియాంక వంటి సంఘటనలు తరచు చోటు చేసుకుంటున్నాయంటున్నారు. కొంతమంది సిబ్బంది పెట్టే ఇబ్బంది అంతా ఇంతా కాదని కాన్పుకు వచ్చిన మహిళలు అంటున్నారు. ఆస్పత్రిలో ఏ సంఘటన జరిగినా ముందుగా విచారణ చేపడతామని, లేదా రాతపూర్వకంగా తమకు ఎవరూ రాసివ్వడం లేదని అధికారులు చెప్పడం సర్వసాధారణమైంది. రోగులకు సేవలు చేయాల్సిన వైద్యులు, సిబ్బంది కొందరు ముడుపులు తీసుకుంటున్నారన్న వైనంపై ఏసీబీ నిశిత దృష్టి పెట్టినట్లుగా సమాచారం. మరోవైపు కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు కూడా సీరియస్‌గా ఉన్నట్లు తెలిసింది.

ఆన్‌లైన్ విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన

విద్యాధరపురం: నగర ప్రజలకు మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 24 ఇఆర్‌పి మాడ్యూల్స్ మైగ్రేషన్, ఆన్‌లైన్ విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ప్రాపర్టీ ట్యాక్స్‌బోర్డు మెంబర్ సెక్రటరి ఆషా జ్యోతి, సీడీఎంఏ జేడీ (ఐటి) సోమరాజు, ఏపీయూఎఫ్ఐడీసీ ఈడీ అరమయ్య అన్నారు. బుధవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాలులో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు నగర కమిషనర్ జె.నివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్స్, మున్సిపాలిటీలలో ఒకే విధమైన సేవలను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో రూపొందించిన 24 ఇఆర్‌పి మాడ్యూల్స్‌పై అధికారులు సిబ్బందికి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. నగర పాలక సంస్థ ఆస్తి పన్ను విధింపు, కోర్టు, లీగల్ కేసులు, గవర్నన్స్, పారిశుధ్యం, భవన నిర్మాణ అనుమతులు, కౌన్సిల్ ఎజెండా, హ్యూమన్ రీసోర్స్ వంటి అంశాలపై శిక్షణ కల్పించారు. అనంతరం ఆషాజ్యోతి, సామరాజు, అమరయ్య మాట్లాడుతూ ఈ మాడ్యూల్స్ ఆన్‌లైన్ ద్వారా సీఎం డాష్ బోర్డుకు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (జనరల్) డి.చంద్రశేఖర్, డీసీ జి.సుబ్బారావు(రెవెన్యూ) తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పీట

ప్రభుత్వాసుపత్రి: పేద ప్రజల సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వాసుపత్రిలో పార్థివ దేహాల రవాణా వాహనాలను (ఉచిత సేవ) ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశినేని, గద్దె మాట్లాడుతూ పేదల సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అందులో భాగంగా ప్రభుత్వాసుపత్రికి అనారోగ్యంతోనో లేక రోడ్డు ప్రమాదాలకు గురై ఆసుపత్రికి వచ్చి మృతి చెందిన పార్థివ దేహాలను వారి నివాసాలకు చేర్చేందుకు ఈ వాహనాలు ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుతం మూడు వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, త్వరలో మరో రెండు వాహనాలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ.150 కోట్లతో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తోందని, త్వరలో పేదలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన వైద్యం లభించనున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చక్రధర్‌రావు, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, టీడీపీ అర్బన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గల్లా రవి, కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యురాలు చెన్నుపాటి ఉషారాణి, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు దివి ఉమామహేశ్వరరావు, సాంబశివరావు, ఉసేన్‌బీ, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మహాప్రస్థానం ఉచిత సేవ ప్రారంభించిన ఎంపీ నాని, ఎమ్మెల్యే గద్దె



మాట్లాడుతున్న మేయర్ కోనేరు శ్రీధర్

కాంట్రాక్టర్ల బిల్లుల వివరాలు తెలపండి : మేయర్

విద్యాధరపురం: నగర పాలక సంస్థలో పని చేస్తే బిల్లులు రావని కాంట్రాక్టర్లు భయపడుతున్నారని, అందువలన కార్పొరేషన్ ఖచ్చితంగా ఎంత చెల్లించాలనే వివరాలను ప్రజలకు తెలియజేయాలని నగర మేయర్ కోనేరు శ్రీధర్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం మేయర్ శ్రీధర్ తన చాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లకు నగర పాలక సంస్థ రూ. 50 కోట్ల వరకు బకాయిలు చెల్లించాలని ప్రచారం చేస్తున్నారని, దీని వలన కొత్తగా వచ్చే కాంట్రాక్టర్లు బిల్లులు రావని భయపడుతున్నారని తెలిపారు. సర్కిల్ వారీగా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన మొత్తాలను ఆఫీసు రికార్డుల ప్రకారం లెక్కలు చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జి.వి.రమణారావు, టీడీపీ ఫ్లోర్ లీడర్ హరిబాబు, కార్పొరేటర్లు రామయ్య, కె.వెంకటేశ్వరరావు, సీఈ ఆర్.అంకయ్య, ఎస్ఈ జె.వి.రామకృష్ణ, ఈఈ పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 32-00, వంకాయ (గులాబీ) 30-00,వంకాయ(గుండ్రం) 26-00, బెండ కాయలు18-00, పచ్చిమిర్చి-సన్నం 24-00, కాకరకాయలు 18-00, బీర నాటు/ 10-00, క్యాబేజీ 15-00, క్యారెట్ 48-00, దొండకాయలు 17-00, బంగాళా దుంపలు 13-00/10-00, ఉల్లిపాయలు 16-00, గోరు చిక్కుళ్ళు 22-00, దోస 18-00, సొరపెద్ద/చిన్న 10-00/8-00, పొట్ల 12-00 /10-00, అరటి1క 8-00/7-00, చిక్కుళ్ల హైబ్రిడ్ 24-00, చామదుంప 26-00, మునగ పెద్దది/ చిన్నది 5-00/4-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 25-00, బీట్ రూట్ 25-00, క్యాప్సికం 46-00, కీరదోస 24-00, ఫ్రెంచ్ బీన్స్ 54-00, నిమ్మకాయలు డజను 12-00/10-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 10-00/5-00, పొదీన 3-00/ 7-00, ముల్లంగిదుంప (ఒకటికి)8-00

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	03	04	05	06
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	43	46	46	45
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	37	47	47	46
3567	ఉ.06.30	(మియాపూర్,గ+)	27	46	38	46
3581	ఉ.07.30	(బీహెచ్ఈఎల్,గ)	40	44	37	40
3657	ఉ.10.30	(మియాపూర్,గ)	36	45	42	42
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	34	28	35	38
3559	మ.13.00	(ఏఎస్‌రావు,గ)	24	30	38	39
3571	మ.13.30	(బీహెచ్ఈఎల్)	34	44	41	38
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	36	37	39	39
3583	మ.14.30	(మియాపూర్,గ+)	42	44	45	41
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	19	29	30	28
3573	మ.15.30	(మియాపూర్,గ+)	34	46	47	42
3585	సా.4.30	(మియాపూర్,గ)	41	30	42	45
35133	సా.5.00	(మియాపూర్,గ)	46	45	45	45
35135	సా.05.30	(మియాపూర్,గ)	46	47	47	45
35085	సా.06.30	(మియాపూర్,గ)	43	47	47	45
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	38	35	01	36
35155	రా.10.00	(మియాపూర్,గ)	22	22	22	18
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	07	12	11	09
3938	రా.10.00	(మధురవాడ,గ)	42	44	40	41
9377	రా.11.15	(మియాపూర్,గ)	35	0	38	13
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	32	47	42	32
3599	రా.10.45	(మియాపూర్,గ)	46	45	42	40
3633	రా.10.30	(మియాపూర్,గ+)	39	46	44	41
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	32	27	35	35
3838	రా.11.00	(మియాపూర్,గ+)	46	44	46	38
3569	రా.11.15	(మియాపూర్,గ)	34	37	34	03
3545	రా.11.30	(బీహెచ్ఈఎల్)	40	47	45	36
3872	సా.5.00	(బెంగళూర్, గ)	26	29	28	06
3874	సా.6.00	(బెంగళూర్, గ)	32	32	28	06
35115	రా.8.30	(వీజేఏ-సీఎస్ఐ,గ)	31	33	26	04
3918	రా.9.30	(వీజేఏ-సీఎస్ఐ, గ)	29	36	34	06
3876	రా.8.00	(కుప్పం, గ)	27	37	32	32
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	39	46	45	44
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	35	46	46	42
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	36	38	37	36
6058	రా.9.45	(కడప ఇంద్ర)	21	34	37	32
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	26	28	35	34

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?
ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్



5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటౌ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?
ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ



24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?
ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)



37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్ట్‌లెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.

ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

రాజ్యసభ సెక్రటేరియెట్


రాజ్యసభ సెక్రటేరియెట్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.


మొత్తం ఖాళీలు: 115
పోస్టులు - ఖాళీలు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఇంగ్లీష్ / తెలుగు 1, ఒడియా 1), అసిస్టెంట్ లెజిస్లేటివ్ / కమిటీ / ప్రోటోకాల్/ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 20, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్) 11, సెక్యూరిటీ అసిస్టెంట్(గ్రేడ్ 2) 21, సెక్రటేరియెట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ 30, హిందీ 7, ఉర్దు 2), ట్రాన్స్‌లేటర్ 19, ప్రూఫ్ రీడర్ 3)
అర్హత: డిగ్రీ/ సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నిమిషానికి 40 ఇంగ్లీష్/ హిందీ పదాల టైపింగ్.
వయసు: పోస్టును అనుసరించి దరఖాస్తు నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: రెండేళ్లు
ఎంపిక: ప్రిలిమినరీ & మెయిన్ ఎగ్జామ్స్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా
ప్రిలిమినరీ ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18
వెబ్‌సైట్: www.rajyasabha.nic.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a + 7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
= 2 × 75 – 70 = 80 km/hr
∴ Required distance travelled by Train L on tuesday
= 80 × 3.5 = 280 km
2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L = $\frac{245}{3.5}$
= 70 km/hr
Speed of Train M = $\frac{180}{2.5}$
= 72 km/hr
Speed of Train N = $\frac{285}{5}$
= 57 km/hr
Speed of Train O = $\frac{405}{4.5}$
= 90 km/hr
Speed of Train P = $\frac{315}{3}$
= 105 km/hr
Required % = $\left(\frac{57}{105} \times 100\right)$%
= 54.28% ≈ 54%
4. (2) Speed of Train M on Monday
= 72 km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
= 70 km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% = $\left(\frac{54}{89} \times 100\right)$%
= 64.28% ≈ 64%
5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method

Mobile + 25% Laptop – 15%
+5%
[5–(–15)] = 20% [25 –5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile = $\frac{78000}{2} \times 1$
= ₹ 39,000
7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
= 10 × 12 : 6 × 12 : 9 × 6
= 20 : 12 : 9
Required difference = $\frac{12300}{41} \times 3$
= ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
⇒ $x = y$
2 × 30 × 4 × 10 = 45 × 8 × d
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
= 4050
⇒ $0.21x + 0.54x + 0.60x = 4050$
⇒ $x = \frac{4050}{1.35}$ = ₹ 3,000
10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a + 7) = 30$
⇒ $a^2 + 7a - 30 = 0$
⇒ $a^2 + 10a - 3a - 30 = 0$
⇒ $a(a + 10) - 3(a + 10) = 0$
⇒ $(a - 3)(a + 10) = 0$
⇒ $a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
⇒ $b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$
12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
⇒ $6a^2 - 18a - 14a + 42 = 0$
⇒ $6a(a - 3) - 14(a - 3) = 0$
⇒ $(6a - 14)(a - 3) = 0$
⇒ $a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
⇒ $6b^2 + 18b + 7b + 21 = 0$
⇒ $6b(b + 3) + 7(b + 3) = 0$
⇒ $(6b + 7)(b + 3) = 0$
⇒ $b = \frac{-7}{6}, -3$ clearly $a > b$
13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
⇒ $a^{15} \times a^{-12} = \frac{640}{5}$
⇒ $a^3 = 128$ ⇒ $a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
⇒ $\frac{b^{15}}{b^{13}} = \frac{192}{24}$ ⇒ $b^2 = 8$
⇒ $b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$
14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
⇒ $5a^2 - 27a + 36 = 0$
⇒ $5a^2 - 15a - 12a + 36 = 0$
⇒ $5a(a - 3) - 12(a - 3) = 0$
⇒ $(5a - 12)(a - 3) = 0$
⇒ $a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
⇒ $25b^2 - 60b - 30b + 72 = 0$
⇒ $5b(5b - 12) - 6(5b - 12) = 0$
⇒ $(5b - 6)(5b - 12) = 0$
⇒ $b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$
15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
⇒ $9a^2 + 54a + 27a + 162 = 0$
⇒ $9a(a + 6) + 27(a + b) = 0$
⇒ $(9a + 27)(a + 6) = 0$
⇒ $a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
⇒ $b^2 - b - 12 = 0$
⇒ $b^2 - 4b + 3b - 12 = 0$
⇒ $b(b - 4) + 3(b - 4) = 0$
⇒ $(b + 3)(b - 4) = 0$
⇒ $b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

ఓటే వజ్రాయుధం

- స్పెషల్ డ్రైవ్‌లో 52,529 మంది నమోదు
- విజయవాడ సెంట్రల్‌లో అత్యధికం
- తిరువూరులో అత్యల్పం
- 31తో ముగిసిన స్పెషల్ డ్రైవ్



ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం

పద్దెనిమిదేళ్ళు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల సంఘం జూలైలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. గత నెల 1 నుంచి 31 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 52,529 మంది ఓటు కావాలంటూ ముందుకొచ్చారు. కళాశాలలు, తదితర చోట్ల నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌కు ఈ స్పందన కనిపించింది. మండలాల వారీగా జరిగిన ఈ కార్యక్రమం జులై 31తో ముగిసింది. ఆయా మండల తహసీల్దార్లు పంపిన నివేదికను బట్టి కలెక్టరేట్‌లో గల ఎన్నికల విభాగం నమోదు వివరాలను తెలిపింది. యువత కోసం ముఖ్యంగా ఈ డ్రైవ్ నిర్వహించి నప్పటికీ ఓటు హక్కు లేని వారందరి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలో 16 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా అత్యధికంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి 7222 మంది ఓటు కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అదే విధంగా అత్యల్పంగా తిరువూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో తక్కువ నమోదు జరిగింది. ఈ నియోజకవర్గంలో కేవలం 1726 మంది మాత్రమే నమోదు చేసుకున్నారు.. తిరువూరు తరహాలో పెడనలోను తక్కువగా 1998 మంది నమోదు జరిగింది. మిగిలిన నియోజకవర్గాల్లో రెండు వేల నుంచి నాలుగు వేల మంది నమోదు చేయించుకున్నారు.

చేర్పులు, మార్పులకు...

కొత్తగా ఓటు నమోదుతో పాటు ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 16342 దరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో చేర్పులు కోసం 14232 దరఖాస్తులు రాగా మార్పులు కోసం 2110 వచ్చాయి. వీటితో పాటు ఓటరు జాబితా నుంచి చనిపోయిన వారి పేర్లు తొలగించారు. ఆ కోవలో మొత్తం 16 నియోజకవర్గాల నుంచి 23809 పేర్లు తొలగించారు.

మహిళలే అధికం

స్పెషల్ డ్రైవ్ ద్వారా నెల రోజులపాటు జరిగిన ఓటరు నమోదులో పురుషుల కంటే మహిళలే పై చేయిలో ఉన్నారు. పురుషుల నమోదు 25751 కాగా మహిళల నమోదు 26759 గా ఉంది. గన్నవరం, గుడివాడ, కైకలూరు, మచిలీపట్నం, పామర్రు, పెనమలూరుతో పాటు విజయవాడలోని మూడు నియోజక వర్గాలలో మహిళల నమోదు అధికంగా ఉంది. కాగా, తిరువూరు, నూజివీడు, పెడన, అవనిగడ్డ, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేటలో పురుషుల నమోదు అధికంగా జరిగింది.

నియోజకవర్గం	జనవరినాటికి ఓటర్లు	స్పెషల్ డ్రైవ్‌లో నమోదు
తిరువూరు	1,84,848	1726
నూజివీడు	2,16,901	2301
గన్నవరం	2,24,642	2070
గుడివాడ	1,64,736	2306
కైకలూరు	1,77,627	4384
పెడన	1,50,700	1998
మచిలీపట్నం	1,46,046	4089
అవనిగడ్డ	1,89,548	3964
పామర్రు	1,64,612	4017
పెనమలూరు	2,02,231	3584
విజయవాడ పశ్చిమ	1,64,778	3324
విజయవాడ సెంట్రల్	1,64,196	7222
విజయవాడ తూర్పు	1,88,788	4675
మైలవరం	2,22,269	2126
నందిగామ	1,73,648	2402
జగ్గయ్యపేట	1,66,777	2360
మొత్తం	**29,02,347**	**52,529**

మైలవరం ఏఎంసీ చైర్మన్ పీఠం ఎవరికో?

మంత్రి ఉమా నిర్ణయమే కీలకం



మైలవరం : మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఈసారి ఎవరికి దక్కనుందోనన్న ఉత్కంఠ స్థానికుల్లో నెలకొంది. ప్రస్తుతం ఛైర్మన్ ధనేకుల సాంబశివరావు (బుల్లిబాబు) పదవీకాలం ఈనెల 10తో ముగియనుంది. బుల్లిబాబును కొనసాగిస్తారో? లేదా అన్నది మంత్రి ఉమా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. బుల్లిబాబు 2015 ఆగస్టులో మార్కెట్ యార్డు ఏడో ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్నారు.. మధ్యలో పదవీకాలాన్ని పొడిగించినప్పటికీ ఈసారి మార్పు తప్పదని టీడీపీ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుతం ఏఎంసీ ఛైర్మన్ పదవిని ఆశించే వారు ఎక్కువమందే ఉండటం విశేషం. పలు సామాజిక వర్గాల నుంచి ఆశావహుల జాబితా చాంతాడంత ఉండటం విశేషం. 2014లో ఏఎంసీ ఛైర్మన్ పదవి కోమటి సుధాకర్‌ను వరించింది. ఆయన తిరస్కరించారు. ఆ తర్వాత ఏడాదికి జి.కొండూరు మండలం చిననందిగామకు చెందిన ధనేకులకు పదవి దక్కింది. ప్రస్తుతం రాయల లీలాప్రసాద్, గంజి కృష్ణారెడ్డి, గొల్లపూడి వెంకటేశ్వరరావు, బొందల పాటి సుధాకర్, అప్పిడి కోటిరెడ్డి, బూదేటి రామారావు, గుంటక వెంకటేశ్వరరెడ్డి, కొల్లి నాగేశ్వరరావులు ఛైర్మన్ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా ఈ తరుణంలో బీసీ సామాజిక వర్గాలకు ఏఎంసీ ఛైర్మన్ పదవిని కట్టబెడతారన్నది ప్రచారం జరుగుతోంది. బీసీ వర్గాల్లో ఉయ్యూరు నరసింహారావు, బసవబోయిన నాగేశ్వరరావు, తాతా పోతురాజు తదితరులున్నట్లు తెలుస్తోంది. ప్రతిష్టాత్మక మైన మైలవరం ఏఎంసీ ఛైర్మన్ నుంచి ఎవరూ ఆశించినప్పటికీ మంత్రి ఉమా చూపు ఎవరిపై ఉంటుందో వారికే ఛైర్మన్ పదవీ యోగం ఉండటం ఖాయం. ఏఎంసీ ఛైర్మన్ పదవితో పాటు భర్తీ కావలసిన మైలవరం ప్రభుత్వాసుపత్రి కమిటీ ఛైర్మన్, ఎస్టైన్‌మెంట్ కమిటీ, ఫుడ్ కమిటీలకు ఛైర్మన్‌ల నియామకం జరుగుతుందని చెబుతున్నారు.

మొరాయించిన సర్వర్

- రెండు రోజులుగా ముందుకు సాగని పంపిణీ
- జిల్లాలోను ఇదే దుస్థితి
- అసహనం వ్యక్తం చేస్తున్న కార్డుదారులు



విజయవాడ: రేషన్ పంపిణిలో ఈ పోస్ సర్వర్ తరచూ మొరాయిస్తుండటం వల్ల దుకాణం చుట్టూ తిరగాల్సి వస్తోందని కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి జిల్లాలోను, నగరం లోనూ ఏర్పడింది. నగరంలో 250 రేషన్ దుకాణాల్లో దాదాపు రెండు లక్షల కార్డులున్నాయి. వీటికి ప్రతి నెలా మొదటి తేదీ నుంచి రేషన్ పంపిణీ ప్రారంభం అవుతుంది. ఒకటి, రెండు తేదీల్లో దాదాపు 20 శాతం పంపిణీ పూర్తి అయ్యేది కానీ ఈ నెల ఇంకా ఐదు శాతం కూడా దాటలేదని డీలర్లు చెబుతున్నారు. కార్డుదారులను కదిలస్తే ప్రతి నెలా ఏదో ఒక సమస్య చెబుతున్నారని అసలు అధార్ అనుసంధానం వచ్చిన తరువాత ఇంకా ఈ పోస్ మీద రేషన్ ఏమిటని కార్డుదారులు చిర్రుబుర్రులాడుతున్నారు. ప్రతి నెల మూడు, నాలుగు సార్లు సర్వర్ సమస్యలు రావడంతో కార్డుదారులు డీలర్లను తిడుతున్నారని డీలర్ల సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వర్ ఒక రోజు పనిచేయకపోవడం వల్ల తరువాత రోజు జనం రెట్టింపు అవుతున్నారని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు మెసేజ్‌లు పెట్టినా పెద్దగా ఉపయోగం ఉండటం లేదని హైదరాబాద్‌లో ఎన్ఐసీలో మరమ్మతులు చేస్తారని ఇదిగో వస్తుంది, అదిగో వస్తోందని చెబుతున్నారని డీలర్లు వాపోతున్నారు.

సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కినా రేషన్ తీసుకునే సమయంలో కార్డుదారులకు తిప్పలు తప్పడం లేదు. ప్రతి నెల ఒకటి, రెండు తారీఖుల్లో రేషన్ తీసుకుందామని దుకాణాలకు రాగానే సర్వర్ పనిచేయడం లేదనో లేక కాసేపు పని చేస్తే మరి కాసేపు మొరాయించడమో చేస్తుండటంతో కార్డుదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

10న విద్యా సంస్థల బంద్

విజయవాడ, సెంట్రల్ : రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల పదో తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ చేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు, పీడీఎస్ఓ విద్యార్థి సంఘాల నేతలు తెలిపారు. ఎంజీ రోడ్డులోని ఎంబీవీకెలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్. నూరుమహమ్మద్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జె.విశ్వనాథ్, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఏ. రవిచంద్ర, రామకృష్ణ, పీడీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి బాజి సైదా పాల్గొన్నారు. రోజుకు రూ.25లతో ఏ విధంగా భోజనం అందించడానికి అవకాశం ఉంటుందో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. కళాశాల హాస్టళ్లకు ప్రభుత్వం సొంత భవనాలను నిర్మించాలన్నారు. వివిధ డిమాండ్ల సాధనకు జరుగుతున్న బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

జీఎస్టీ రద్దు చేసే వరకు పోరాటం

ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు



పాతబస్తీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బి.మల్లేశ్వరరెడ్డి

వన్‌టౌన్ : వస్త్రాలపె జీఎస్టీని రద్దు చేసే వరకు వస్త్రవ్యాపారుల పోరాటం కొనసాగుతుందని టెక్స్‌టైల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బూసిరెడ్డి మల్లేశ్వర రెడ్డి తెలిపారు.పాతబస్తీలోని ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్ ఫెడరేషన్ రాష్ట్ర (ఎపిటిఎఫ్) కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం జరిగింది. మల్లేశ్వరరెడ్డి మాట్లాడుతూ కేంద్రం గతంలో ఎన్నడూ లేనివిధంగా వస్త్రాలపై జిఎస్టి విధించిందన్నారు. ఈ నెల ఐదో తేదిన జీఎస్టీ కోర్ కమిటి సమావేశం కానుందని, ఈ సమావేశంలోనైనా వస్త్రాలపై జీఎస్టీటీ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీఎస్టీ రద్దుకాకపోతే రానున్నకాలంలో ప్రతి మూడు జిల్లాలకొక నిరసన సభను భారీ ఎత్తున నిర్వహిస్తామన్నారు. జీఎస్టీ రద్దు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని ఆల్ ఇండియా టెక్స్‌టైల్ జీఎస్టీ సంఘర్షణ సమితి నిర్ణయించిందన్నారు. వస్త్రలత అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ రఘురామ్, బి.నరసింహారావు, నాయకులు పానకాలరావు, వి.బాలప్రసాద్, ఎన్.పూర్ణచంద్రరావు, ఏ.సాంబశివరావు, ఓ.భవానీశంకర్ పాల్గొన్నారు.

పింగళిని ప్రజలు మరువరు


పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆనంద సూర్య తదితరులు

గొల్లపూడి : పింగళి వెంకయ్యను భారతదేశ ప్రజలు ఎప్పటికి మరిచిపోరని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వి.ఆనందసూర్య అన్నారు. గొల్లపూడిలోని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్‌లో పింగళి వెంకయ్య 141 జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని కార్యా లయంలో ఎగురవేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయన మాట్లాడుతూ .బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రి ఆశించిన విధంగా ఉండే విధంగా ముందుకు తీసుకువెళుతున్నామని తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసాద్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య తమ స్వగ్రామం ఒకటేనని తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు

6న ఏఆర్ గ్రౌండ్స్‌కు రావాలి

గుణదల: కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు శిక్షణకు ఈనెల ఆరో తేదీన ఏఆర్‌గ్రౌండ్స్‌కు హాజరుకావాలని సీపీ గౌతం సవాంగ్ తెలిపారు. ఆరోజు ఉదయం 8గంటలకు హాజరయ్యే అభ్యర్థులు సెలక్షన్ పత్రం, రిఫండబుల్ మెస్ చార్జీల నిమిత్తం రూ 4వేల నగదు, బెడ్‌షీట్, పిల్లో...తాళం(లాక్‌అండ్‌కీ) తీసుకుని హాజరు కావాలని కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియత ములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగి స్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విష యాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్ర మలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సా హకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమా నుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురి స్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారి స్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణ, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియత ములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగి స్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరి స్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతి ఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొంది స్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమి త్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంట ర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకా రంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్ర మలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	బాహుబలి-2
అన్నపూర్ణ	నిన్నుకోరి
అప్సర	గౌతమ్‌నంద
శ్రీదుర్గాకళామందిర్	బిజినెస్‌మెన్
జయరామ్	శమంతకమణి
కళ్యాణచక్రవర్తి	వైశాఖం
కపర్ది	ఫిదా
నవరంగ్	ముబారకన్
నీలిమ	ఫిదా
రాజ్	గౌతమ్‌నంద
రామ్‌గోపాల్	గౌతమ్‌నంద
రాజకుమారి	గౌతమ్‌నంద
రాఘవేంద్ర	గౌతమ్‌నంద
స్వర్ణప్యాలెస్	వాసుకి
శకుంతల	దండుపాళ్యం-2
శైలజ	గౌతమ్‌నంద
శ్రీనివాసమహల్	వాసుకి
స్వాతి	గౌతమ్‌నంద
సౌమ్య	ఫిదా
వెంకటేశ్వరప్యాలెస్	మాయామాల్
వెంకటస్వర్ణప్యాలెస్	దువ్వాడ జగన్నాథమ్
యువరాజ్	ఫిదా

పాయకాపురం

రవీంద్ర సినిమాస్	గౌతమ్‌నంద/ ఫిదా
స్వర్ణలక్ష్మి	వాసుకి
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నాకు నేనే

పటమట

దుర్గామహల్	వాసుకి
రామకృష్ణ	ఏమండి ఆయన ఊరెళ్లాడు
వినాయక్	ఫిదా
విజయలక్ష్మి (కానూరు)	గౌతమ్‌నంద

పోరంకి

బాలాజీ సినీవిల్లా	ఫిదా
వెంకటకృష్ణ	గౌతమ్‌నంద
శ్రీనివాస	వాసుకి

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	గౌతమ్‌నంద
శ్రీచంద్ర	ఫిదా
శ్రీరామచంద్ర	వాసుకి

గన్నవరం

శాంతి	ఫిదా
శ్రీవెంకటేశ్వర	గౌతమ్‌నంద

ఇబ్రహీంపట్నం

బాలాజీ	ఫిదా
శ్రీవెంకటేశ్వరడీలక్స్	గౌతమ్‌నంద
శివకృష్ణ(కొండపల్లి)	గౌతమ్‌నంద

ఊర్వశి ఐనాక్స్: గౌతమ్‌నంద, వాసుకి, వలేరియన్ అండ్ ది సిటీ ఆఫ్ 1000 ప్లానెట్స్, ముబారకన్, హిందూసర్కార్, ఫిదా

మిరజ్ సినిమాస్: గౌతమ్‌నంద, వాసుకి

వైస్ర్కీన్స్: గౌతమ్‌నంద, వాసుకి, నిన్నుకోరి

పీవీఆర్ సినిమాస్: గౌతమ్‌నంద, వాసుకి, ఫిదా, ముబారకన్, నిన్నుకోరి

క్యాపిటల్ సినిమాస్: గౌతమ్‌నంద, వాసుకి, ఫిదా, నిన్నుకోరి, శమంతకమణి, బాహుబలి-2, ముబారకన్, హిందూ సర్కార్, డంకిర్క్

ఎల్ఈపీఎల్ఐనాక్స్: గౌతమ్‌నంద, వాసుకి, ఫిదా, డంకిర్క్, ముబారకన్, వలేరియన్ అండ్ ది సిటీ ఆఫ్ 1000 ప్లానెట్స్, నిన్నుకోరి

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	73, 80, 90	ఫారం ధర	69
చికెన్ విత్ స్కిన్	144	రిటైల్ ధర	83
		చికెన్ విత్ స్కిన్	116
చికెన్ స్కిన్‌లెస్	154	చికెన్ స్కిన్‌లెస్	137

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.08

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.2,97,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,600
వెండి (కిలో)	రూ.39,600
వెండి (10 గ్రా)	రూ.396

ఒకే పన్ను విధానంతో ఆర్థికాభివృద్ధి

జీఎస్‌టీపై అవగాహన సదస్సులో జేసీ గంధం చంద్రుడు


మాట్లాడుతున్న జేసీ గంధం చంద్రుడు

విజయవాడ: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్‌టీ ఒకే పన్ను విధానంతో దేశంలో ఆర్థికాభివృద్ధి జరుగుతుందని జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు అన్నారు. మాకినేని బసవపున్నయ్య స్మారక వేదికలో బుధవారం జీఎస్‌టీ విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆస్తులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగాలంటే ఆదాయం అవసరం అవుతుందన్నారు. జీఎస్‌టీతో కొందరికి నష్టం కలిగినప్పటికీ ఈ విధానం దేశ ఆర్థిక ప్రగతికి దోహదపడుతుందన్నారు. పారిశ్రామిక, వ్యాపార సంస్థలు జీఎస్‌టీపై పూర్తి అవగాహనతో ప్రభుత్వానికి తమ వంతు సహకారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. వర్తకుల పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉంటుందని, దేశ అభివృద్ధికి కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఎం.మురళీ కృష్ణ, విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు, సెల్స్ టాక్స్ జాయింట్ కమిషనర్ వై.కిరణ్ కుమార్, వి.రఘునాథ్ రెడ్డి ,వివిధ రంగాల వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

సిటీ డైరీ

వర్క్‌షాప్

విషయం: ఫినైట్ ఎలిమెంట్ అనాలసిస్ ఆఫ్ స్ట్రక్చర్స్ సాఫ్ట్‌వేర్ వర్క్‌షాప్
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: వీవీపీ సిద్దార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆడిటోరియం

ధర్నా

విషయం: మున్సిపల్ టీచర్ల సమస్యలపై ప్యాప్టో ధర్నా
సమయం: ఉదయం 10.30 గంటలకు
వేదిక:మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం

సమావేశం

విషయం: మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్ కోరుతూ ఐద్వా రౌండ్‌టేబుల్ సమావేశం
సమయం: ఉదయం 11 గంటలకు
వేదిక : ఎంబీ భవన్, రాఘవయ్య పార్కు వద్ద

హరికథాగానం

విషయం: రుక్మిణీ కళ్యాణం హరికథాగానం
సమయం:సాయంత్రం6.30గంటలకు
వేదిక : సంగీత కళాశాల


డీఆర్ఎం ధనుంజయకు సమస్యలు వివరిస్తున్న కొండపల్లి మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరరావు

కొండపల్లి రైల్వే స్టేషన్‌లో మౌలిక వసతులు

డీఆర్ఎం ధనుంజయ హామీ

ఇబ్రహీంపట్నం: కొండపల్లి రైల్వే స్టేషన్‌లో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు విజయవాడ డీఆర్ఎం ధనుంజయ ఇచ్చారు. బుధవారం కొండపల్లి రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఆయన పలు అంశాలను పరిశీలించారు.

రాయనపాడు నుంచి కొండపల్లి రైల్వే స్టేషన్ వరకు మూడవ కొత్త లైను పనుల పురోగతిని స్థానిక అధికారులతో కలసి సమీక్షించారు. అనంతరం రైల్వే స్టేషన్‌లో మౌలిక వసతుల కల్పన గురించి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. కొండపల్లి మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరరావు డీఆర్ఎంను కలిసి పలు సమస్యలను రాతపూర్వకంగా అందజే శారు. ప్రధానంగా మన్మాడ్, శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని ఎక్స్‌ప్రెస్‌లు ఆగే విధంగా చర్యలు తీసు కుంటున్నామని, మన్మాడ్, శాతావాహన ఎక్స్‌ప్రెస్‌లకు సంబంధించి పూర్తి హామీ ఇవ్వలేనని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలు తప్పనిసరిగా తీసుకుం టామని తెలిపారు. ఆగి ఉన్న రైళ్ల కింద నుంచి దూరి వెళ్లకుండా జాగ్రత్తలు తీ సుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చావ భాస్కరరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సుచార్జీల తగ్గింపుపై విస్తృత ప్రచారం


తగ్గించిన చార్జీలను బస్సులపై ముద్రించి ప్రచారం చేస్తున్న వైనం

బస్‌స్టేషన్ (వన్‌టౌన్) : ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ ఆదాయాన్ని పెంచటానికి సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈ నెల 1వ తేదీ నుంచి సిటీ బస్సులు, మెట్రో బస్సుల చార్జీలను అధికారులు తగ్గించారు. ఈ చార్జీల వివరాలను ప్రయాణికులకు తెలియపరచటానికి అధికారులు విస్తృత ప్రచారం చేప ట్టారు. సిటీ బస్సుల్లో ఎక్కిదిగితే రూ.7 లు, మెట్రోబస్సుల్లో రూ.9 ఉండగా ప్రస్తుతం తగ్గించిన చార్జీ ప్రకారం ఈ రెండు బస్సులలో ఎక్కిదిగితే రూ.5లు వసూలు చేస్తున్నారు. చార్జీల వివరాలను ప్రయాణికులకు తెలియపరచటానికి సంబంధిత అధికారులు బస్సులపై తగ్గించిన చార్జీలు, అంతకు ముందువున్న చార్జీలను ముద్రించి ప్రచారం చేస్తున్నారు. అంతేకా కుండా కండక్టర్లు కూడా ప్రయాణికులకు చార్జీల తగ్గింపుపై వివరిస్తున్నారు. ఈ విధానం వలన సంస్థకు ఆదాయం పెరిగిందని పలువురు కండక్టర్లు తెలుపుతున్నారు.

బీఎస్ఎన్ఎల్ రాఖీ కానుక

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

బీఎస్ఎన్ఎల్ తాజాగా రాఖీ పండుగ సందర్భంగా రాఖీ పే సోగత్(కానుక) పేరిట రూ.74 ధరతో ప్రీపెయిడ్ ఓచర్‌ను ప్రవేశపెట్టింది ఈ ఓచర్ గురువారం మార్కెట్లోకి రానున్నది. దీంతో ఒక జీబీ డాటా, ఆన్‌నెట్‌లో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, ఇతర నెట్‌వర్క్‌లకు రూ. 74 పూర్తి టాక్‌టైం సౌకర్యాన్ని ఐదు రోజుల వాలిడితో వినియోగించుకోవచ్చు, ఈ ఓచర్ 12 రోజుల పాటు మాత్రమే అమలులో ఉంటుంది. రూ.189, రూ. 289, రూ.389లతో 18 శాతం అదనపు వాల్యూతో కాంబో ఓచర్లను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది.

మాదకద్రవ్యాలతో భవిత అంధకారం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఆర్.కె.అయోధ్య

మానసిక వైద్య నిపుణుడు అయోధ్య

ఆంధ్రజ్యోతి, విజయవాడఫీచర్స్: మాదక ద్రవ్యాలు, ఆల్కహాల్, పొగాకు ఉత్పత్తుల వాడకంతో యువత బంగారు భవిష్యత్తు అంధకారంలో పడుతుందని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ఆర్.కె.అయోధ్య పేర్కొన్నారు. బుధవారం నగరంలోని హోటల్ మనోరమలో మత్తును కాదు జీవితాన్ని ప్రేమించండి నినాదంతో ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానసికమైన అలౌకిక, ఆనందాల కోసం మాదకద్రవ్యాల వైపు మొగ్గు చూపడం శ్రేయస్కరం కాదని సూచించారు. తమ మానస సైక్రియాట్రిక్ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. నగరంలో సైకిల్ ర్యాలీలు, ప్రదర్శనలు, వాకథాన్ల ద్వారా డ్రగ్స్‌పై సమర శంఖం పూరిస్తామని ప్రకటించారు. మాదక ద్రవ్యాలు, మద్యపాన వ్యసనపరులకు డీఎడిక్షన్ థెరపీ, ఎవర్షన్ థెరపీ, రీహాబిలేషన్, మెయింటెనెన్స్ థెరపీల ద్వారా కొన్ని వారాలు, నెలల వ్యవధిలో సాధారణ వ్యక్తులుగా మారే అవకాశంఉందన్నారు. సమావేశంలో సైకాల జిస్టులు అమర్, శ్రావణి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విజయవాడ - రామవరప్పాడు రైల్వేలైన్ మరమ్మతులు 5నుంచి

పటమట: విజయవాడ - రామవరప్పాడు రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న ఎనిమిదవ నెంబర్ లెవల్ క్రాసింగ్ వద్ద ఈ నెల 5 ఉదయం 7 గంటల నుంచి 7 ఉదయం 7 గంటల వరకు మరమ్మతులు చేపడుతున్నారని, ఈ విషయాన్ని వాహనదారులు గమనించాలని జిల్లా లారీ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర రమేష్ బాబు ఒక ప్రకటనలో సూచించారు. రైల్వేకు చెందిన ఎస్ఎస్ఐ బి.సురేష్ కుమార్ తమకు లేఖ ద్వారా తెలిపారన్నారు.

'పామర్తి'కి ప్రపంచ రికార్డు ప్రదానం



తాడిగడప (పెనమలూరు): బైక్‌ని ఒక చేత్తో నడుపుతూ మరో చెత్తో వినాయకుడి విగ్రహం పెయింటింగ్ వేసిన ఈ బొమ్మని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో రికార్డు సెట్టర్ వారు గుర్తించి ప్రపంచ రికార్డుని కళాకారుడు పామర్తి శివకు ప్రకటించారు. ఈ సందర్భంగా యూఎస్ఏ వారు శివకు సర్టిఫికెట్‌ని అందజేశారు. పెనమలూరు మండలం తాడిగడపకి చెందిన పామర్తి శివ బుద్ధుడు పెయింటింగ్‌ని మూడు గంటల్లో వేసి రికార్డు సాధించాడు. ఆ తరువాత ఎన్నో మైక్రో కార్వింగ్స్ చేసి రికార్డుకైవసం చేసుకున్నాడు. శివ ఆర్ట్స్ అకాడమీ తరుపున ఎందరో విద్యార్థులను ఆర్టిస్టులుగా తీర్చి దిద్దినందుకు అకాడమీ ఆఫ్ గ్లోబల్ పీస్ అమెరికా వారు డాక్టరేట్ ఇచ్చి సన్మానించారు. ప్రస్తుతం ఇటీవల పోరంకి నుంచి కంకిపాడు బైక్‌పై వెళుతూ 33 నిమిషాల్లో వినాయకుడు బొమ్మ వేసి రికార్డు సృష్టించాడు. ఇప్పటికి 37 ప్రపంచ రికార్డులు సాధించిన శివ దీంతో 38 ప్రపంచ రికార్డులకు చేరుకున్నాడు. ప్రభుత్వం తనను ప్రోత్సహిస్తే మరిన్ని పెయింటింగ్ వేసి దేశానికి, రాష్ట్రానికి మంచి గుర్తింపు తెచ్చి పెడతానంటున్నాడు. కళాకారులను తీర్చిదిద్దటానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తే ఎందరినో ఈ దేశానికి కళాకారులను అందిస్తానంటున్నాడు శివ అభివాభతున్నాడు.

గరికపాడు వ్యవసాయ క్షేత్రానికి రైతులు



విజ్ఞానయాత్రకు వెలుతున్న రైతులు

మైలవరం: వ్యవసాయ రంగంలో కొత్త విధానాలు, సాగులో మెళకువలు తెలుసుకునేందుకు మైలవరం వ్యవసాయ సబ్ డివిజన్ రైతులకు బుధవారం విజ్ఞాన యాత్ర ఏర్పాటు చేశారు.

ఆత్మ ఆధ్వర్యంలో దాదాపు 20 మంది రైతులు గరికపాడు వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. కొత్త వంగడాలను దిగుబడులు వగైరాలపై వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించనున్నారు. రైతుల వెంట ఆత్మ చైర్మన్ గొల్లపూడి నాగేశ్వరరావు, బీటీఎం కె. సుజాత, ఏటీఎం రామునాయక్, తదితరులున్నారు.

ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం

● లూబ్రికెంట్స్ తయారీ పరిశ్రమ దగ్ధం ● సంస్థలో ముందస్తు జాగ్రత్త చర్యలు నిల్ ● రూ. కోటి ఆస్తినష్టం



ప్రమాదాన్ని పరిశీలిస్తున్న డీజీఎఫ్ఎస్ కె.సత్యన్నారాయణ

ఆటోనగర్ : విజయవాడ జవహర్ ఆటోనగర్‌లోని ఐదవ రోడ్డులో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆత్మ లూబ్రికెంట్స్ అండ్ స్పెషాలిటిస్ ప్రై లిమిటెడ్ సంస్థ ఈ ప్రమాదంలో దగ్ధం అయ్యింది. ఆత్మలూబ్రికెంట్స్ సంస్థ ఇంజన్‌ఆయిల్, గ్రీజులను తయారు చేస్తుంది. బుధవారం ఉదయం ఆరు గంటల సమయంలో పరిశ్రమలో మంటలు రావడంతో వాచ్‌మన్ గమనించి తమ యజమానులకు, ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించాడు. కొద్దిసేపటికే మంటలు వ్యాపించి భారీగా ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగ, మంటలు వ్యాపించడంతో అక్కడకు చేరుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. పెట్రోలియం ఉత్పత్తులు తగల బడటం గమనించిన అగ్నిమాపక శాఖ అధికారులు ఆధునిక పద్ధతిలో ఫోమ్‌ను ఉపయోగించి మంటలను అదుపులోకి తెచ్చారు. కొత్తపేట, కృష్ణలంక, పిడబ్ల్యుడి గ్రౌండ్స్, ఆటోనగర్ నుంచి వచ్చిన అగ్నిమాపక వాహనాలు, సిబ్బంది తీవ్రంగా కష్టపడి దగ్ధం అవుతున్న పరిశ్రమ, భవనాలపై నీరు, ఫోమ్‌ను వెదజల్లి మంటలను అదుపుచేశారు. అయితే ఈ ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. ప్రమాదంలో కోటి రూపాయల ఆస్తి నష్టం జరిగిందని, విలువైన మిషనరి, లూబ్రికెంట్స్ దగ్ధం అయినట్లు సమాచారం. దీనిపై అగ్నిమాపక శాఖ అధికారులు మాట్లాడుతూ, సంస్థ యజమానులు అగ్నిమాపక శాఖ నిబంధనలను అమలు చేయలేదన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదని తెలిపారు. అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌ఓసి కూడా తీసుకోలేదు. మిషనరిలో గ్రీసు, ఆయిల్ వుండటం వలన మంటలు భారీగా చెలరేగాయి. తమ సిబ్బంది అప్రమత్తంగా వుండటం వల్ల ప్రమాద తీవ్రత తగ్గింది. ఆయిల్ తయారీ పరిశ్రమలో లూబ్రికెంట్స్ నిలవవుండే ఐదు ట్యాంకులు వున్నాయి. అవి ప్రమాదానికి గురైతే చాలా పెద్ద ప్రమాదం జరిగేది. అవి కేవలం వంద మీటర్లలోపు వున్నాయని నాగశ్రీనివాస్, సత్యన్నారాయణలు తెలిపారు. అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ (డిజిఎఫ్ఎస్) కె.సత్యన్నారాయణ, ఆర్ఎఫ్ఓ మురళిమోహన్, డిఎఫ్ఓ నిరంజన్‌రెడ్డి, ఎడిఎఫ్ఓ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఓలు కె.శ్రీనివాసరావు, గోపాలరావు, బి.శ్రీనివాస్‌లు పర్యవేక్షించారు.

అగ్నిప్రమాద నివారణ చర్యలు లేవు..

ఆత్మలూబ్రికెంట్స్ సంస్థ కొన్ని సంవత్సరాలుగా వ్యాపారం చేస్తు బుగ్గి అయ్యావని తెలిపారు. నగరంలో అగ్నిమాపక శాఖ అనుమతులు పొందని పరిశ్రమలు 480 వున్నాయి. వాటన్నింటికి లీగల్ నోటిసులు పంపించాము. వారు ఎన్‌ఓసి తీసుకొకపోతే ఆ పరిశ్రమలను మూసివేస్తామని తెలిపారు. ఫైర్ సేఫ్టీ పకడ్బందిగా లేకపోవడం వలనే ఆత్మలూబ్రికెంట్‌లో అగ్నిప్రమాదం జరిగిందని, సరైన అగ్నిమాపక పరికరాలు పరిశ్రమలో ఏర్పాటు చేయలేదని తెలిపారు.

– డీజీఎఫ్ఎస్ కె.సత్యన్నారాయణ

నగరంలో 'డ్రైవ్ ఇన్'



కారులో వెళ్లడం... పార్కింగ్ చేయడం... లోపలకు వెళ్లి టేబుల్ ముందు కూర్చుని ఆర్డర్ ఇచ్చి తిని రావడం... నగర ప్రజలకు బోర్ కొట్టేసింది. కారులో నుంచి కాలు కదపకుండా ఆర్డర్ ఇవ్వాలనుకునే ట్రెండ్‌ను కోరుకుంటున్నారు. ఇలాంటి అభిరుచులు ఉన్న వారికి కొత్తకొత్త రుచులను అందించడానికి టీఎల్ఎఫ్ డ్రైవ్ ఇన్ రెస్టారెంట్‌ను తీసుకొచ్చింది. గురునానక్ కాలనీలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ బుధవారం సాయంత్రం రెస్టారెంట్‌ను ప్రారంభించారు.

– ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్



పూల మార్కెట్‌కు పోటెత్తిన మహిళలు

● రెండ్రోజుల ముందే శ్రావణ శోభ ● చుక్కలనంటిన పూల ధరలు
● బహిరంగ మార్కెట్‌లో మరింత ప్రియం...

ఆంధ్రజ్యోతి, విజయవాడ : 'అమ్మో.. ఎల్లుండే శ్రావణ శుక్రవారం పూలు తెచ్చేసుకోవాలి. రేపయితే ధర మండిపోతుంది.. కొనలేము.. ఇవాళే మంచిది పద..' అంటూ మహిళలు పూల మార్కెట్లకు బుధవారం పరుగులు తీశారు. దీంతో శ్రావణ శుక్రవారం సందడి మార్కెట్లో రెండు రోజుల ముందుగానే ప్రస్ఫుటమైంది. నిన్న మొన్నటి వరకు మార్కెట్ వైపు తలెత్తి చూడని వాళ్లు కూడా పూల మార్కెట్‌కు పరుగులు తీశారు. రెండో శుక్రవారం నిర్వహించే వరలక్ష్మీ వ్రతం దృష్ట్యా పూల విక్రయాలు నగరంలో భారీగానే జరిగాయి. శ్రావణ మాసం ప్రారంభంతోనే పెరిగిన పూల ధరలు వరలక్ష్మీ వ్రతం కారణంగా ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. హోల్‌సేల్ మార్కెట్లో అధికంగా ఉన్న ధరలు బహిరంగ మార్కెట్లో మరెంత ధర పెరుగుతాయోనని మహిళాలు రెండు రోజుల ముందే పూల మార్కెట్‌లకు పోటెత్తారు.



పంటకాల్వ 'ఫ్లైఓవర్'కు లైన్ క్లియర్

● భూసార పరీక్షలు ప్రారంభం ● రూ.11 కోట్లతో రెండు లైన్ల వంతెన ● త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం



సిద్ధార్థ కళాశాల ఆవరణలో పంట కాల్వను పూడ్చి చదును చేసిన దృశ్యం



భూసార పరీక్షల నిమిత్తం మట్టి సేకరణ

కానూరు (పెనమలూరు రూరల్): కానూరు సనత్ నగర్ జంక్షన్ నుంచి తాడిగడప వందడుగుల రోడ్డును కలిపే పంట కాల్వ రోడ్డులో వీఆర్ సిద్ధార్థ కళాశాల వద్ద ఆగిన ఫ్లైఓవర్ నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. ఫ్లైఓవర్‌కు కళాశాల యాజమాన్యం, సీఆర్డీఏ అధికారుల ఏకగ్రీవంగా అంగీకారం తెలపడంతో ఫ్లైఓవర్ డిజైన్‌కు వరంగల్ నిట్ కళాశాల నుంచి టెక్నికల్ అనుమతులు లభించాయి. తొలుత పిల్లర్ల నిర్మాణానికి భూసార పరీక్షలు చేస్తున్నారు. కళాశాల ఆవరణలో పంట కాల్వ ప్రారంభం నుంచి నాలుగు ప్రదేశాల్లో చేపడుతున్న భూసార పరీక్షలు గురువారంతో ముగియనున్నాయి. 30 మీటర్ల మేర భూ అంతర్భాగంలోని మట్టిని సేకరిస్తున్నారు. వంతెన నిర్మాణ పనులను కళాశాల యాజమాన్యమే చేపడుతుంది.

అందుకు రూ.11 కోట్లు వెచ్చిస్తుంది. విద్యార్థులు కళాశాలకు రావడానికి ఇబ్బందులు పడకుండా, పై వంతెన నుంచి వెళ్లే వాహనాల ధ్వని, వాతావరణ కాలుష్య ప్రభావం విద్యార్థులపై పడకుండా పటిష్ఠంగా ఫ్లైఓవర్ వంతెనను కళాశాలకు చెం దిన టెక్నికల్ విభాగం అధ్యాపకులు రూపొందించారు. కళాశాల ఆవరణ నుంచి 4.5 మీటర్ల మేర ఎత్తులో రెండు లేన్లుగా వంతెన నిర్మించనున్నారు. వంతెనకు రెండు వైపులా పాదచారుల కోసం ఫుట్‌పాత్‌లు నిర్మించనున్నారు. వంతెన దిగువన పంటకాల్వ నుంచి మురుగు నీరు తాడిగడప వందడుగుల రోడ్డు వైపునకు పారే విధంగా డ్రెయినేజీని కళాశాల యాజ మాన్యమే నిర్మించనుంది. ఈ డ్రెయినేజీ పక్కన ల్యాండ్‌స్కేపింగ్ చేసి గ్రీన్‌బెల్టు నిర్మించాలనే అంశాన్ని కూడా చేర్చారు.

నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరణ

ఫ్లైఓవర్ పనులను త్వరలో ప్రారంభించనున్నారు. సనత్ నగర్ నుంచి తాడిగడప వందడుగుల రోడ్డు వరకు పంట కాల్వ రోడ్డు ప్రస్తుతం 30 అడుగుల రోడ్డుగా నిర్మించి రహదారికి రెండు వైపులా డ్రెయినేజీ నిర్మించారు. ఈ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించడానికి, సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి ఈ ఏడాది మే నెలలో సీఆర్డీఏ రూ.15 కోట్లు విడుదల చేసింది. టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారు.

త్వరలో పనులు ప్రారంభిస్తాం

కళాశాలకు వచ్చే విద్యార్థులు వంతెన దిగువ నుంచి అవతల ఉన్న క్యాంపస్‌కు వెళ్లే క్రమంలో, తరగతి గదుల్లో పాఠాలు వినేటపుడు వాహనాల ధ్వని వల్ల బోధనకు ఇబ్బందులు కలుగకుండా పటిష్ఠంగా ఈ వంతెన నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. మాకు విద్యార్థుల భవిష్యత్తే ప్రధానం. ఈ వంతెన నిర్మాణానికి అయ్యే రూ.11 కోట్ల వ్యయాన్ని కళాశాల యాజమాన్యమే భరిస్తుంది. భూసార పరీక్షలను కళాశాల ల్యాబ్‌లోనే జరుపుతాం. త్వరలో పనులు ప్రారంభించి ఏడాది లోగా వంతెన నిర్మాణాన్ని పూర్తిచేస్తాం

– డాక్టర్ బి.పాండు రంగారావు,
వీఆర్ సిద్ధార్థ స్టూడెంట్స్ ఎఫైర్స్ డీన్

మా ఇళ్లు తొలగిస్తామంటున్నారు : జేసీకి మహిళలు మొర

అజ్జంపూడి (గన్నవరం) : 'మా ఇళ్లు తొలగిస్తామని చెబుతున్నారంటూ' మహిళలు జేసీ గంధం చంద్రుడుకు మొర పెట్టుకున్నారు. అజ్జంపూడిలో బుధవారం 'మీఇంటికి-మీభూమి'కోసం వచ్చిన ఆయనన్ను గ్రామంలోని మహిళలు వచ్చి ఎయిర్‌పోర్టు విస్తరణలో తమ ఇళ్లు పోతున్నాయని, న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఆర్ ప్యాకేజీ ద్వారా ఇళ్లు కోల్పోయిన వారికి పక్కా గృహాలు కట్టిస్తుందని, భయపడాల్సిన పని లేదన్నారు.



జేసీకి వివరిస్తున్న మహిళలు

కీలక పోస్టులకూ ఇన్‌చార్జ్‌లేనా!

● ఎంఈవో, ఏఈ, ఈవోఆర్డీ పోస్టులు ఖాళీ

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలంలో కీలకమైన మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయకపోవడంతో ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వు లు జారీచేశారు. నెల రోజుల క్రితం మండల విద్యాశాఖాధికారి పోస్టు ఖాళీకాగా, గన్నవరం ఎంఈవో బీజే మార్గరేట్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తాజాగా మండల పంచాయతీరాజ్ ఏఈ పోస్టు ఖాళీ అయింది. దీనికి ఎవరినీ నియమించలేదు. దీంతో జి.కొండూరు మండల ఏఈకి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈవోఆర్డీ ఆర్.దివాకర్ పదోన్నతిపై కైకలూరు ఎంపీడీవోగా నియమితులయ్యారు. దీంతో పాతపాడు పంచాయతీ కార్యదర్శి వీరబాబును ఈవోఆర్డీ ఇన్‌చార్జ్‌గా నియమించారు. పాతపాడు గ్రూపుతోపాటు కె.తాడేపల్లి పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇదిలావుండగా, ఆయన అదనపు బాధ్యతలు తీసుకునేందుకు ఆసక్తి కనబర్చడం లేదని తెలిసింది. కీలక పోస్టుల్లో ఇన్‌చార్జ్‌లను నియమించడం వల్ల చాలా సమస్య లు పెండింగ్ పడుతున్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఎంఈవో, ఈవోఆర్డీ, ఏఈ పోస్టులకు పూర్తిస్థాయి అధికారులను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బీమా సొమ్ము చెల్లింపుపై హర్షం

హనుమాన్‌జంక్షన్ రూరల్ : బీమా సొమ్ము చెల్లింపుపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. బాపులపాడు మండలంలో మినుము పంటపై రైతులు బీమా ప్రీమియం చెల్లించగా పంట నష్టం జరగడంతో బీమా సొమ్ము అందించడంలో కంపెనీ జాప్యం చేసింది. దీంతో తెలుగు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు, మండల వ్యవసాయఅధికారి బి.శ్రీనివాస్ చొరవ చూపి ఉన్నతాధికారులకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందించి తక్షణం సొమ్ము చెల్లించాలంటూ గత నెలలో బీమా సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. అయినా సంస్థ పట్టించుకోకపోవడంతో కలెక్టర్ వ్యక్తం చేస్తూ ఏజెంటును అరెస్టు చేయాలని ఆదేశించారు. దీంతో దిగివచ్చిన సంస్థ మంగళ, బుధవారాల్లో 520మందికి బీమా సొమ్మును వారి ఖాతాల్లో జమ చేశారు. హెక్టార్‌కు రూ.12 వేలు చొప్పున ఎకరానికి రూ.4800 రైతుల ఖాతాలో జమ చేశారు. రెండు, మూడు రోజుల్లో మరి కొంతమందికి జమవుతుందని వ్యవసాయశాఖ అధికారి బి.శ్రీనివాస్ చెప్పారు. తెలుగు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మినుము ధర పతనంపై ఆందోళన

హనుమాన్‌జంక్షన్ : గత ఏడాది రెండో పంటగా సాగుచేసిన మినుము రైతులు ఇప్పుడు ధర భారీగా పతనం కావడంతో ఆందోళన చెందుతున్నారు. రెండేళ్లుగా పండించిన మినుము బస్తాల్లో రైతుల ఇళ్ల వద్ద మూలుగుతున్నాయి. రెండేళ్ల క్రితం బస్తా ధర రూ.14వేలు పలకడంతో రైతులు వేరేపంట జోలికి వెళ్లకుండా అధికంగా మినుము పంటనే సాగుచేశారు. ఈ ఏడాది మొదట్లో క్వింటాలు రూ.9 వేలకు కొన్న వ్యాపారస్తులు క్రమేణా ధరలు తగ్గించేశారు. దీంతో అంతకుముందు అత్యధిక ధరకు అమ్ముకున్న రైతుకు ఈ ఏడాది తగ్గిన ధరకు అమ్మడం ఇష్టంలేక ఇళ్లలోనే దాచుకున్నారు. దాదాపు మూడు, నాలుగు నెలలుగా పతనమవుతున్న మినుము ధర ప్రస్తుతం క్వింటాలు రూ.5వేల లోపు వ్యాపారులు అడుగుతున్నారని రైతులు లబోదిబో అంటున్నారు. తగ్గిన దిగుబడులతో అప్పులపాలైన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తోంది. రైతుల వద్ద పేరుకు పోయిన మినుమును ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతు సంఘం నేతలు డిమాండ్ చేస్తున్నారు.

పాదరక్షలు అందజేత



పాదరక్షలు అందజేస్తున్న హెచ్ఎం ప్రసాద్

గన్నవరం : జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సౌజన్యంతో 300మందికి పాదరక్షలను హెచ్ఎం జె.వి.డి.వి. ప్రసాద్ బుధవారం అందజేశారు. పేద విద్యార్థులకు దాతలు సహకారం అందించడం మంచి విషయమన్నారు. ఉపాధ్యాయులు ఎం.నారాయణరావు, సురేష్‌కుమార్, పీడీలు చంద్రశేఖర్, రమేష్‌కుమార్ పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్త రాజశ్రీ

జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడి

తెంపల్లి (గన్నవరం) : పంటలు నాటే సమయంలో జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.రాజశ్రీ అన్నారు. తెంపల్లిలో వేరుశనగ పంటలను బుధవారం పరిశీలించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కొందరు రైతులు అవగాహన లేక విత్తనశుద్ధి చేయకుండానే నాటడం వల్ల తెగుళ్ల సోకుతున్నా యన్నారు. వ్యవసాయ శాఖ సూచనలు, సలహాలు పాటించి పంటలను యాజమాన్య పద్ధతిలో సాగుచేస్తే దిగుబడులు పెంచుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త పి.వెంకట సుబ్బయ్య, ఎంపీడీవో ప్రియదర్శిని పాల్గొన్నారు.



గ్రంథాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న జేసీ చంద్రుడు, ఎమ్మెల్యే వంశీ

విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు

● జేసీ గంధం చంద్రుడు

గన్నవరం : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జేసీ గంధం చంద్రుడు అన్నారు. మండల పరిషత్ ఆవరణలో నిర్మించిన గ్రేడ్-1 గ్రంథాలయ ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సభకు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్రా సీతారామారావు అధ్యక్షతన సభలో జేసీ మాట్లాడుతూ గ్రంథాలయంలో 66రకాల పత్రికలతోపాటు 30 వేల వివిధ పుస్తకాలు అందుబాటు లో ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ నియోజకవర్గం లో మూడు చోట్ల గ్రంథాలయాలకు కొత్త భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వైకృష్ణారావు, ఎంపీపీ పట్రా కవిత, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ, వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, సర్పంచ్ నీలం ప్రవీణ్‌కుమార్, తహసీల్దారు ఎం.శ్రీనివాస్, గ్రంథాలయ అధికారి కె.నాగరాజు పాల్గొన్నారు.



దాతలు అందజేసిన బల్లలపై ప్రజా ప్రతినిధులు

దాతల సహకారం మరువలేనిది

రాజీవ్‌నగర్ (గన్నవరం) : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని ఎంపీపీ పట్రా కవిత అన్నారు. బుద్దవరం శివారు రాజీవ్‌నగర్ ఎంపీపీ పాఠశాలకు ఆశాజ్యోతి ఫౌండేషన్ (ఎన్ఆర్ఐ) ఆధ్వర్యంలో రూ.లక్ష విలువజేసే బల్లలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడపుట్టి ప్రవాస భారతీయులైన గంటా నంద కుమార్, ఆళ్ల చైతన్య, మైనేని శ్రీనివాసులు సంపాదనలో కొంత గ్రామాభివృద్ధికి కేటాయించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ డైరెక్టర్ ఆళ్ల పట్టాభి మాట్లాడుతూ మండలంలో ఆరుగ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలకు రూ.5 లక్షలతో బల్లలు అందజేసినట్లు తెలిపారు. వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, ఎంఈవో బిజె మార్గరెట్, సర్పంచ్ టి.మరియమ్మ, విశ్రాంత ప్రిన్సిపాల్ గొంది రామకోటేశ్వరరావు పాల్గొన్నారు. దావాజీగూడెం, అల్లాపురం పాఠశాలలకు కూడా బల్లలు అందజేశారు. సర్పంచ్ అనగాని రవి, హెచ్ఎం నవభారతి పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుగా నున్న బైపాస్

● రోడ్డు వినియోగంలో లేకపోవడమే కారణమా ● పట్టించుకోని అధికారులు



నున్న బైపాస్‌లో డంప్ చేసిన చెత్త

నున్న (విజయవాడ రూరల్) : విజయవాడ రూరల్ మండలం నున్న బైపాస్ రోడ్డు చెత్త డంపింగ్ యార్డుగా మారిపోయింది. ఎవరు పోశారో తెలియదుగానీ ట్రాక్టర్లతో చెత్తను బైపాస్ రోడ్డు పక్కనే పడేశారు. రెండు మూడు ట్రాక్టర్లలో చెత్తను డంప్ చేయడంతో అది రోడ్డుమధ్యలోకి వచ్చేంది. రోడ్డు వినియోగంలో లేకపోవడం వల్లే చెత్త డంపింగ్ చేస్తున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. నున్నలో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు రూ.10.50 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మించారు. కానీ అది ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. కొన్నితప్ప భారీ వాహనాలన్నీ గ్రామం నుంచే రాకపోకలు సాగిస్తున్నాయి. ఫలితంగా యథావిధిగానే గ్రామంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని స్థానికులు వాపోతున్నారు. బైపాస్ రోడ్డు వినియోగంపై ఇటీవలే మీ కోసంలో ఫిర్యాదు చేయగా, అధికారులు కుంటి సాకులు చెబుతున్నారే గానీ, దాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేయకపోవడం గమనార్హం.

కాల్వకు సాగునీటి విడుదల

● రూ.4.11 లక్షలతో షట్టర్



సాగునీటిని కాల్వకు విడుదల చేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి.గోపాలకృష్ణ

కె.తాడేపల్లి (విజయవాడ రూరల్) : విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలోని కిచ్చయ్య కుంటకు రూ.4.11 లక్షలతో నిర్మించిన షట్టర్‌ను గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలిపర్తి గోపాలకృష్ణ బుధవారం ప్రారంభించారు. షట్టర్ పైకి లేపి కిచ్చయ్యకుంట నుంచి సాగునీటిని కాల్వకు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సహకారంతో గ్రామాల్లో పెద్ద ఎత్తున 'నీరు - ప్రగతి' కింద కోట్లాది రూపాయలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో తాడేపల్లి ఎంపీటీసీ సభ్యుడు కె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు



గ్రామ సభలో అర్జీ అందజేస్తున్న సుంకర పద్మశ్రీ

ఆత్కూరు (ఉంగుటూరు) : గ్రామాల్లో రైతులకు ఎదురౌతున్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ అన్నారు. ఆత్కూరు పంచాయతీ కార్యాలయంలో బుధవారం 'మీఇంటికి-మీ భూమి' గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలపై గ్రామస్తులు పలు అర్జీలు అందజేశారు. ఆత్కూరులో అందరికీ అందుబాటులో ఉంటున్న మీసేవా కేంద్రాన్ని ఎటువంటి సమాచారం లేకుండా నిలిపివేయడం సరికాదని, దాన్ని పునరుద్ధించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ అర్జీ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుర్రా సుబ్బారెడ్డి, సర్వేయర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఏవోకు సన్మానం



ఏవో శ్రీనివాసరావును సత్కరిస్తున్న రైతులు

హనుమాన్‌జంక్షన్ రూరల్ : బాపులపాడు మండలం తిప్పనకుంటలో మండల వ్యవసాయశాఖ అధికారి డి.శ్రీనివాసరావును రైతులు సత్కరించారు. బుధవారం సొసైటీ భవనంలో ఆయనను మండల తెలుగురైతు సంఘం అధ్యక్షుడు కొమ్మారెడ్డి రాజేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. పెసర, మినుముసాగులో తెగులువల్ల నష్టపోయిన రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులకు నష్టపరిహారం అందించిన ఘనత ఆయనకే దక్కిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా రైతునాయకుడు ఆంజనేయులు, ఎంపీపీ టి.కోమలి, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరమాచినేని సత్యప్రసాద్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణరావు సేవలు ఆదర్శప్రాయం

హనుమాన్‌జంక్షన్ : పంచాయతీ కార్యదర్శిగా సేవలందించిన చోడే లక్ష్మణరావు ఆదర్శప్రాయుడని డాక్టర్ దుట్టారామచంద్రరావు కొనియాడారు. వీరవల్లెగూడెం పంచాయతీ కార్యదర్శిగా చేసి పదవీ విరమణ చేసిన లక్ష్మణరావు అభినందన సభ బుధవారం హనుమాన్‌జంక్షన్‌లో జరిగింది. మానవతా సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో పలువురు మాట్లాడుతూ లక్ష్మణరావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎన్.సుభాష్‌చంద్రబోస్, చలసాని ఆంజనేయులు, వీరమాచినేని సత్యప్రసాద్, ఎమ్డీవో కేశవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు.

ఆంధ్రజ్యోతి
5
గన్నవరం
విజయవాడ ● గురువారం 3 ఆగస్టు 2017
• గన్నవరం • బాపులపాడు • ఉంగుటూరు • విజయవాడ రూరల్

బాపులపాడులో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

హనుమాన్‌జంక్షన్ రూరల్ : మండల కేంద్రమైన బాపులపాడులో గురువారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ బుధవారం పేర్కొన్నారు. ఉదయం ఏడు నుంచి 12.30 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు వివరించారు. విజయవాడ రోడ్డు, ఐటీఐ కళాశాల రోడ్డు, బాపులపాడులో సాంకేతిక మరమ్మతులు నిమిత్తం సుమారు ఆరు గంటల సేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

ఫ్యూడల్ వ్యవస్థను పోషిస్తున్నారా?

● ఐదు నిమిషాల పనికి తాత్సారం ఎందుకు? ● అక్షరం తప్పు కోసం రైతులను తిప్పుతారా? ● రెవెన్యూ అధికారులపై జేసీ ఆగ్రహం



తహసీల్దారుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జేసీ గంధం చంద్రుడు

అజ్జంపూడి (గన్నవరం) : 'ఫ్యూడల్ వ్యవస్థను పోషిస్తున్నారా? మీ సొంత రాజ్యం నడుపుతున్నారా...' అంటూ జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు గన్నవరం తహసీల్దారు ముత్యాల శ్రీనివాస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని అజ్జంపూడి లో 'మీ ఇంటికి-మీ భూమి' కార్యక్రమం పరిశీలించేందుకు బుధవారం వచ్చిన ఆయన రైతుల సమస్యలపై ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. అన్నింటిలో చిన్న చిన్న తప్పులు ఉండడాన్ని గమనించి 'మీరు పని చేయడం లేదు. షేమ్‌లెస్ ఫెలోలుగా తయారయ్యారు, కనీస బాధ్యత కూడా లేకుండా ఉన్నారని' మండిపడ్డారు. రెవెన్యూ రికార్డులో రామకృష్ణ అనే రైతుపేరు ఉండగా ఆ ఖాతాలో ఓ మహిళ ఆధార్ నెంబర్ ఎందుకు నమోదైందని వీఆర్వోలను నిగ్గదీశారు. అందుకు వారు నీళ్లు నమలడంతో ఇక్కడున్న సమస్యలన్నీ ఐదు నిమిషాల్లో పరిష్కరించి రైతులకు అందించవచ్చని, ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. తెంపల్లికి చెందిన రైతు రామచంద్రరావు పట్టాదారు పాస్‌బుక్ కోసం మీసేవకు వెళ్లగా ముందు తహసీల్దారుతో సంతకం చేయించుకురావాలని తిప్పుతున్నారని వివరించాడు. దీంతో మరింత అసహనానికి లోనై మీ సొంత రాజ్యాన్ని అమలు చేస్తే కుదరదని హెచ్చరిస్తూ ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 'మీ ఇంటికి-మీభూమి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భూముల విలువ పెరగడంతో కొన్ని లోపాలు వస్తాయని, వాటిని సరిచేసి పరిష్కార పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. దాన్ని రైతులు సరి చూసుకుని పరిష్కారమయితే సంతకం చేసి ఇవ్వాలని లేకుంటే లోపాన్ని తెలియజేయాలన్నారు.



బాపులపాడు హైస్కూల్లో జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు



అప్పనవీడు హైస్కూల్లో...

ఘనంగా పింగళి జయంతి

హనుమాన్‌జంక్షన్ : జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతిని బుధవారం హనుమాన్‌జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు. బాపులపాడు, అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జాతీయ పతాకాలతో విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించి, వందేమాతరం గీతాలాపన చేశారు. బాపులపాడు హైస్కూల్లో శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో 70 జాతీయ పతాకాలతో విద్యార్థులు కవాతు నిర్వహించారు. విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేతపట్టి భారతదేశ చిత్రపటం ఆకారంలో నిలబడి ప్రతిజ్ఞ చేశారు. పింగళి వెంకయ్య చిత్రపటానికి సత్యప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈవో జాన్సన్, హెచ్ఎం విజయ పాల్గొన్నారు.

అప్పనవీడులో...

అప్పనవీడు హైస్కూల్లో మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పింగళి జయంతి నిర్వహించారు. జాతీయ జెండా ప్రచారగాయకుడు ఎస్.ఎస్.సుభానీ తయారు చేసిన 70 జాతీయ జెండాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మానవతా సంస్థ నిర్వాహకులు ప్రదర్శన నిర్వహించారు.

కార్యక్రమంలో ఎం.కోటేశ్వరరావు, పి. వెంకటశేషాచలం తదితరులు పాల్గొన్నారు.

కుందావారికండ్రిక సొసైటీలో చోరీకి యత్నం

● కిటికీ ఊచలు వంచి లోపలికి ప్రవేశించిన వైనం ● లాకర్ తాళం బద్దల కొట్టేందుకు విఫలయత్నం
● లాకర్‌లోని రూ.3.50 లక్షలు భద్రం ● ఊపిరి పీల్చుకున్న పోలీసులు



వంచిన సొసైటీ కిటికీ ఊచలు

కుందావారికండ్రిక (విజయవాడ రూరల్) : విజయవాడ రూరల్ మండలం నున్న సమీపంలోని 59వ డివిజన్ కుందావారి కండ్రిక కో ఆపరేటివ్ సొసైటీలో మంగళవారం అర్ధరాత్రి తర్వాత చోరీ యత్నం జరిగింది. సొసైటీలో నగదు, ఇతర పత్రాలు భద్రంగానే ఉన్నాయి. ఈ ఘటన బుధవారం ఉదయం వెలుగు చూసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నున్న-అంబాపురం ఆర్ అండ్ బీ రోడ్డు పక్కన ఉన్న సొసైటీ కిటికీని పగలకొట్టి, ఊచలు వంచి కార్యాలయంలోకి ప్రవేశించారు. లాకరు గది తాళాలు పగలగొట్టి అందులోని సొమ్మును దొంగిలించేందుకే గుర్తు తెలియని వ్యక్తులు ప్రయత్నించారని పోలీసులు అనుమానిస్తున్నారు. మంగళవారం ఎరువుల అమ్మకం ద్వారా వచ్చిన లక్షన్నరతోసహా మూడున్నర లక్షల రూపాయలు లాకరులో ఉంచారు. సొసైటీ కార్యాలయం ఊడ్చేందుకు రోజువారీ వర్కర్‌గా పనిచేస్తున్న తిరుపతిరావు తాళాలు తీయగా, లోపల చిందరవందరగా ఉండటంతో సొసైటీ అధ్యక్షుడు అంజనరావు, ఉపాధ్యక్షుడు పెద వెంకటరత్నంకు సమాచారం అందించారు. అనంతరం నున్న రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సైలు శ్రీనివాస్, దాస్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. సీసీఎస్ ఏసీపీ వర్మ వచ్చి పరిశీలించారు. క్లూస్ టీంను రంగంలోకి దించి లాకర్‌ను ఓపెన్ చేసి



సొసైటీ క్యాషియర్ వెంకటేశ్వరరావును ప్రశ్నిస్తున్న సీసీఎస్ ఏసీపీ వర్మ

చూడగా అందులోని రూ.3.50 లక్షలు, ఇతర పత్రాలు భద్రంగానే ఉన్నాయి. దీంతో సొసైటీ పాలకవర్గం, అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. సొసైటీ క్యాషియర్ బి.వెంకటేశ్వరరావు, రోజు వారీ వర్కర్ తిరుపతిరావు, ఇతర సిబ్బందిని పోలీసులు విచారణ చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ శ్రీధర్‌కుమార్

ర్యాగింగ్ ప్రోత్సహించినా నేరమే

● సీఐ శ్రీధర్‌కుమార్

గన్నవరం : ర్యాగింగ్ చేసినా, ప్రోత్సహించినా నేరమేనని గన్నవరం ఇన్‌చార్జ్ సీఐ శ్రీధర్ కుమార్ అన్నారు. వీకేఆర్ కళాశాలలో యాంటి ర్యాగింగ్‌పై బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ సినిమాలు చూసి తెలిసీ తెలియని పనులు చేస్తుంటారని అది మంచిపద్ధతి కాదన్నారు. అందరూ చదువులో రాణించాలన్నారు. సరదా ముదిరితే ర్యాగింగ్‌కు దారి తీస్తుందన్నారు. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా సన్మార్గంలో నడిచి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కొడాలి రాజేశ్వరి, ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, ఎస్సై సత్య శ్రీనివాస్, కానిస్టేబుల్ రమేష్ పాల్గొన్నారు.

నలుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

హనుమాన్‌జంక్షన్ : హనుమాన్‌జంక్షన్‌లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న నలుగురిపై ఎస్సై పి.విజయ్‌కుమార్ కేసు నమోదు చేశారు. 16వ నంబర్ జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించిన ఆయన నలుగురు వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపుతుండడం గుర్తించి వారి వాహనాలు స్వాధీనం చేసుకుని నూజివీడు కోర్టుకు తరలించారు.



సమావేశంలో మాట్లాడుతున్న
సర్పంచ్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనగాని రవి

బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

గన్నవరం : బీసీల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని సర్పంచ్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనగాని రవి అన్నారు. మండల బీసీ సెల్ విస్తృత సమావేశం పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పడమట సురేష్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి బీసీల అభ్యున్నతికి కృషి చేసిందన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ మాట్లాడుతూ టీడీపీ హయంలోనే బీసీలకు మేలు జరుగుతోందన్నారు. ఎంపీపీ పుట్రా కవిత, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతోనే గ్రామాభివృద్ధి

అల్లాపురం (గన్నవరం) : దాతల సహకారంతోనే గ్రామాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దామని సర్పంచ్ అనగాని రవి అన్నారు. అల్లాపురం పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం ఏర్పడి నాలుగేళ్లు ముగిసిన సందర్భంగా బుధవారం కేక్‌కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాతలు, ప్రభుత్వం సహకారంతో రూ.2 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, టీడీపీ గ్రామ అధ్యక్షుడు సాంబశివ వెంకన్న బాబు, బాల శౌరి, అవుటపల్లి విమల్‌కుమార్, మాజీ సర్పంచ్ డి.వెంకట రత్నం పాల్గొన్నారు.



సర్పంచ్ రవిని సన్మానిస్తున్న గ్రామస్తులు

పీవీపీ సిద్ధార్థ అధ్యాపకుడు కృష్ణప్రసాద్‌కు డాక్టరేట్



కానూరు (పెనమలూరు రూరల్‌): పీవీపీ సిద్ధార్థ కళాశాల అధ్యాపకుడు పి.ఇ.ఎస్‌.ఎన్‌.కృష్ణ ప్రసాద్‌కు కంప్యూటర్‌ సైన్స్‌ అండ్‌ ఇంజనీరింగ్‌లో రాయలసీమ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ కె.శివాజీబాబు ఒక ప్రకటనలో తెలిపారు. డిజైన్‌ అండ్‌ డెవలప్‌మెంట్‌ ఆఫ్‌ ఇంటెలిజెన్స్‌ సిస్టమ్స్‌ త్రూ కాంటెస్ట్‌ సెన్సిటివ్‌ అసోసియేటివ్‌ న్యూరల్‌ మెమొరీస్‌ అనే అంశంపై పరిశోధన జరిపినందుకు ఈ డాక్టరేట్‌ ప్రదానం చేశారని పేర్కొన్నారు.

వన్‌ బీలో పేరుంటే చాలు

కుందేరు (కంకిపాడు): వన్‌ బీలో రైతు పేరు న మోదైతే చాలని, ఇకపై పట్టాదారు, టైటిల్‌ డీడ్‌ వంటి రెండు పుస్తకాలతో పెద్దగా పని ఉండదని కలెక్టర్‌ బి.లక్ష్మీకాంతం తెలిపారు. మండలంలోని కుందేరులో మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభ బుధవారం జరి

కలెక్టర్‌ లక్ష్మీకాంతం

గింది. ఈ సందర్భంగా కలెక్టర్‌ మాట్లాడుతూ రైతు సేవలో రెవెన్యూ శాఖ పనిచేస్తుందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న పట్టాదారు, టైటిల్‌ డీడ్‌ సమస్యలను తక్షణం పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. వన్‌ బీలో తప్పులు, సవరణలు ఉంటే ఈ సభల్లో అర్జీలు పెట్టుకుంటే తక్షణం పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ శాఖలో ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తుంటే 1100కు ఫోన్‌ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 50 వేల నుంచి 60 వేల మంది ప్రజలు ఆక్రమిత భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నారని చెప్పారు. 15 సంవత్సరాల నుంచి ఆక్రమిత భూముల్లో నివసిస్తున్న వారు మీ సేవలో అర్జీలు పెట్టుకుంటే రెగ్యులర్‌ చేస్తామన్నారు. భావితరాలకు కాలుష్య రహిత దేశాన్ని అందించేందుకు ప్రతిఒక్కరూ పది మొక్కలు నాటాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసి మొ క్కలు నాటారు. సబ్‌ కలెక్టర్‌ హరీష్‌, సర్పంచ్‌ బొమ్మారెడ్డి ఉదయకుమారి, జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణ ప్రసాద్‌, ఏఎంసీ చైర్మన్‌ కొణతం సుబ్రహ్మణ్యం, తహసీల్దార్‌ ఎల్లారావు, టీడీపీ మం డల అధ్యక్షుడు కొండవీటి శివయ్య, బొమ్మారెడ్డి కోటిరెడ్డి, చలసాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మొక్కనాటి నీరు పోస్తున్న కలెక్టర్‌



కుందేరులో మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభలో ప్రసంగిస్తున్న కలెక్టర్‌ లక్ష్మీకాంతం



కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు శివరామకృష్ణ ప్రసాద్‌

రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్‌

కుందేరు (కంకిపాడు): మండలంలోని గ్రామాల్లో ప్రాధాన్యక్రమంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణ ప్రసాద్‌ అన్నారు. కుందేరులో రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్‌ నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే ఎమ్మె ల్యే బోడె ప్రసాద్‌ సహకారంతో మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ దేవినేని రాజా, సర్పంచ్‌ బొమ్మారెడ్డి ఉదయ్‌కుమార్‌, టీడీపీ మండల అధ్యక్షుడు కొండవీటి శివయ్య, టీడీపీ నాయకులు బొమ్మారెడ్డి కోటిరెడ్డి, చలసాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీషు కమ్యూనికేషన్‌ స్కిల్స్‌పై శిక్షణ

గంగూరు (పెనమలూరు): గంగూరు ధనేకుల ఇంజనీరింగ్‌ కళాశాలలో అధ్యాపకులకు ఇంగ్లీషు కమ్యూనికేషన్‌ స్కిల్స్‌పై బుధవారం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌ కడియాల రవి మాట్లాడుతూ అధ్యాపకులకు ఇంగ్లీషు కమ్యూనికేషన్స్‌లోని మెళకువలు, ఆయా అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి ప్రపంచంలో కమ్యూనికేషన్‌ స్కిల్స్‌కు ఎంతో ముఖ్యమైన పాత్ర ఉందన్నారు. అధ్యాపకులు తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకొని విద్యార్థులకు ఉత్తమమైన శిక్షణ అందించాలని సూచించారు. కళాశాల చైర్మన్‌ ధనేకుల రవీంద్రనాథ్‌ ఠాగూర్‌, కార్యదర్శి ధనేకుల భవానీప్రసాద్‌, అధ్యాపకుల బృందం, శిక్షణ తరగతి నిపుణులు, కార్యక్రమ సమన్వయకర్త ఎన్‌.అశోక్‌ తదితరులు పాల్గొన్నారు.

యోగా శిక్షణ తరగతులు ప్రారంభం

పోరంకి (పెనమలూరు): కామయ్యతోపు కానూరు మెయిన్‌ రోడ్డులోని అకాడమీలో, పోరంకి మహాలక్ష్మీపురం కాలనీలో బుధవారం యోగా శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఆరోగ్యం, ఆనందంతో కూడిన ప్రశాంత జీవనానికి ఆసన, ప్రాణామయ క్రియలు, ధ్యాన ఏకాగ్రతాభ్యాసములు, విశ్రాంతి పద్ధతుల్లో అనుష్ఠాన యోగా వేదంత శిక్షణ ఇస్తున్నట్లు యోగా గురువు వి.వి.ఎస్‌.ఎస్‌.ఆర్‌.మూర్తి తెలిపారు. బ్యాచ్‌-1కు ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు, బ్యాచ్‌ - 2కు 6.30 గంటల నుంచి 7.30 గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఆసక్తి కలిగిన వారు 70323 34580 నంబర్‌కు ఫోన్‌ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అలాగే మహిళలకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు నిర్వహిస్తున్నామన్నారు.



పంటకాల్వ రోడ్డులో చెత్తను తరలిస్తున్న పంచాయతీ కార్మికులు

పంట కాల్వ రోడ్డులో చెత్త తరలింపు

కానూరు (పెనమలూరు రూరల్‌): స్థానిక పంట కాల్వ రోడ్డులో చెత్త డంపర్‌బిన్‌ల వద్ద పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు ట్రాక్టర్లలో బుధవారం డంపింగ్‌యార్డుకు తరలించారు. అనంతరం సనత్‌ నగర్‌ లైనర్స్‌ ఇండియా పక్కన పంట కాల్వలో పూడికతీత పనులు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి అప్పలనరసమ్మ పర్యవేక్షించారు.

యనమలకుదురులో విద్యుత్‌ కోత నేడు

యనమలకుదురు (పెనమలూరు రూరల్‌): యనమలకుదురులో గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వంశీకృష్ణ తెలిపారు. డొంకరోడ్డులో డ్రెయినేజీ నిర్మాణంలో భాగంగా విద్యుత్‌ స్తంభాలను తొలగిస్తున్న నేపథ్యంలో పైడియ్య వీధి నుంచి హైదరీ నగర్‌ వరకు విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు.

కొత్త ఆటోనగర్‌లో...

కానూరు (పెనమలూరు రూరల్‌): కానూరు పరిధిలోని కొత్త ఆటోనగర్‌లో గురువారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కొడాలి మేఘనాథ్‌ ఒక ప్రకటనలో తెలిపారు. పవర్‌ ట్రాన్స్‌ఫార్మర్లు మారుస్తున్న సందర్భంగా విద్యుత్‌ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

నేడు, రేపు పీవీపీ సిద్ధార్థలో సెమినార్‌

కానూరు (పెనమలూరు రూరల్‌): పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్‌ కళాశాలలో ఫినెట్‌ ఎనాలిసిస్‌ ఎలిమెంట్స్‌ సాఫ్ట్‌వేర్‌పై గురువారం సెమినార్‌ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ కె.శివాజీబాబు తెలిపారు. రెండు రోజులపాటు సెమినార్‌ ఉంటుందన్నారు.

కాల్వల్లో 'గోదావరి' పరవళ్లు

తోట్లవల్లూరు: మండలంలో మూడు ప్రధాన కాల్వల్లో పట్టిసీమ నీరు పరవళ్లు తొక్కుతూ రైతాంగానికి సాగునీరు అందిస్తుంది. కేఈబీ కెనాల్‌, బందరు, పులేటి కాల్వలు మండలం మీదుగా ప్రవహిస్తున్నాయి. కేఈబీ నుంచి రొయ్యూరు, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, కళ్లంవారిపాలెం, దేవరపల్లి, గుర్విందపల్లి, ఐలూరు గ్రామాల పొలాలకు సాగునీరందుతుండగా, బందరు కాల్వ నుంచి తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, చినపులిపాక, బొడ్డపాడు, భద్రిరాజుపాలెం, కుమ్మమూరు, కనకవల్లి, పెనమకూరు గ్రామాల పొలాలకు నీరందుతోంది. పులేటి కాల్వ నుంచి యాకమూరు పొలాలకు సాగునీరు అందుతోంది. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌సాగు అనుకున్న సమయం కంటే ముందుగా మొదలు పెట్టారు. జూన్‌లో సమృద్ధిగా వర్షాలు కురవటంతో వరినాట్లు ముమ్మరంగా సాగాయి.



తోట్లవల్లూరు వద్ద బందరు కాల్వలో ఉరకలెత్తుతోన్న గోదావరి



ఏడీఈ నవీన్‌ కుమార్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానిస్తున్న ఏఈలు

కానూరు సబ్‌ డివిజన్‌ ఏడీఈగా నవీన్‌కుమార్‌

కానూరు (పెనమలూరు రూరల్‌): కానూరు సబ్‌ డివిజన్‌ అసిస్టెంట్‌ డివిజనల్‌ ఇంజనీర్‌ (ఏడీఈ)గా మొక్కపాటి నవీన్‌ కుమార్‌ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఏడీఈ సుధాకర్‌ రూరల్‌ డీఈగా పదోన్నతిపై వెళ్లడంతో ఆయన స్థానంలో నవీన్‌ కుమార్‌ వచ్చారు. ఈ సందర్భంగా సబ్‌ డివిజన్‌ కార్యాలయంలో కానూరు, కంకిపాడు, యనమలకుదురు ఏఈలు కొడాలి మేఘనాథ్‌, నవీన్‌కుమార్‌, వంశీకృష్ణలు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతించారు.



ఉయ్యూరు హిందూ శ్మశాన వాటికలో రాళ్లు తేలిన రోడ్డు

శ్మశానవాటిక రోడ్డు అభివృద్ధి చేయరూ!

ఉయ్యూరు: హిందూ శ్మశానవాటికలో ఎంతోకాలంగా రోడ్డు అభివృద్ధికి నోచుకోక స్థానికులకు అసౌకర్యం కలుగుతుంది. అధ్వా నంగా ఉన్న శ్మశానవాటిక గురించి ఎవరు పట్టించుకోకపోవడంతో ఓ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి పలు వసతులు ఏర్పాటుచేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. లోపల రోడ్డు అభివృద్ధి చేసే బాధ్యత నగర పంచాయతీ తీసుకుని నెలలు గడుస్తున్నా దాని గురించి పట్టించుకోవడం లేదు. రోడ్డుపై బురద లేకుండా రాళ్ల రద్దు వేసిన నేపథ్యంలో శ్మశానవాటికకు వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు స్పందించి రోడ్డు అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పారిశుధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

ఉయ్యూరు: నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ప్రతినెలా వేతనాలు సకాలంలో చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బి.రాజేష్ డిమాండ్ చేశారు. నగర పంచాయతీ కమిషనర్ శేఖర్‌రావును బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలలుగా వేతనాలు లేక కార్మికులు అప్పులు చేసి జీవనం గడుపుతుతూ వడ్డీలు చెల్లించలేక ఇబ్బంది పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గత ఏడాది వీరమ్మతల్లి తిరునాళ్లలో పని చేసిన వారికి ఇంతవరకు వేతనం చెల్లించలేదన్నారు. సంఘ నాయకులు బి.రామయ్య, ఉమాశంకర్, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

ఆచరణలో తీయని 'బెల్టు'

- దుకాణాలపై పోలీసులు, ఎక్సైజ్ అధికారుల మొక్కుబడి దాడులు
- 'బెల్టు'దారులకు పోలీసుల అండ
- గతంలో కంటే రెట్టింపైన ఆదాయం



పెనమలూరు: బెల్ట్ షాపులను నియంత్రిస్తాం.. మద్యం అక్రమ విధానానికి స్వస్తి చెబుతాం.. అని ప్రభుత్వం పదేపదే చెబుతున్నా ఆచరణలో సాధ్యం కావడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలతో ఎక్సైజ్ శాఖ అధికారులు మొక్కుబడిగా దాడులు జరుపుతున్నా ఏ ఒక్క బెల్ట్‌షాపు నిర్వహ కుడిని అదుపులోకి తీసుకోలేకపోతున్నారు. అంటే మద్యం అక్రమ విక్రయదారులకు ముందుగానే స్థానిక పోలీసుల నుంచి సమాచారం అందుతుందని తెలుస్తోంది. ఎక్సైజ్ సీఐ కృష్ణకుమారి ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో బెల్టు షాపులపై దాడులు చేశారు. అయినప్పటికీ ఏ ఒక్కరిని పట్టుకోలేకపోవడమే కాకుండా ఒక్క మద్యం సీసాను కూడా స్వాధీనం చేసుకోకపోవడం విశేషం. మండలంలోని పది గ్రామాల్లో 76 బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. ఈ షాపులు ఎక్కడెక్కడ ఉన్నాయో స్థానిక పోలీసులు, ఎక్సైజ్ పోలీ సులకు తెలియంది కాదు. ఎందుకంటే గతంలో ఈ బెల్టు షాపుల నుంచి, మద్యం సరఫరా చేసే మద్యం దుకాణాల యజమానుల నుంచి ఆమ్యామ్యాలు పుచ్చుకునేవారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎక్సైజ్ సిబ్బంది రాత్రిళ్ల గంగూరులోని భోజనం హోటళ్లపై దాడులు చేసి మద్యం తాగే వారిని పట్టుకునే ప్రయత్నాలు కూడా కలిసి రాకపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. బెల్ట్ షాపులను ప్రస్తుతం నిర్వాహకుల ఇళ్లల్లో ఏర్పాటు చేసి మహిళలే విక్రయిస్తున్నారు. రాత్రిళ్ల బెల్ట్‌షాపుల వద్ద భర్తలు కాపలాగా ఉంటూ మందుబాబులకు మద్యం సరఫరా చేస్తున్నారు.

మద్యం అక్రమ విక్రయాలతో పాటు గంజాయి కూడా విక్రయిస్తున్నారు. న్యాయబద్ధంగా లైసెన్స్ పొందిన మద్యం షాపుల వ్యాపారం కంటే బెల్ట్‌షాపుల వారి వ్యాపారం మండలంలో జోరందుకుంది. వీరికి ఒక రాత్రికి రూ.1000 నుంచి రూ.1500 సొమ్ము ఆదాయం చేకూరుతుందని తెలుస్తోంది. ఇక బెల్ట్‌షాపుల వద్ద బాలురను పెట్టుకొని మందుబాబుల ఇళ్లకు డోర్ డెలివరీ చేస్తున్నారు. ఈ డెలివరీ బాయ్‌కు రాత్రి పని చేసినందుకు రూ.300 అందిస్తున్నారని సమాచారం. గతంలో కంటే బెల్ట్ షాపుల నిర్వహకులు పెరిగిపోయారు. ఆదాయమే ప్రధానంగా పెనమలూరు, కానూరు, యనమలకుదురు, గోసాల, వణుకూరు గ్రామాల్లో గతంలో కంటే బెల్ట్ షాపుల సంఖ్య పెరిగిందని స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



బురదమయమైన అయ్యప్పస్వామి ఆలయం ఎదురు రోడ్డు

బురదకయ్యగా రహదారి

గండిగుంట (ఉయ్యూరు): గండిగుంటలో అయ్యప్పస్వామి ఆలయం ఎదుట రోడ్డు ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఆలయం సమీపంలో బైపాస్ నుంచి లోపలికి వచ్చే రోడ్డు చిన్నపాటి వర్షానికి సైతం బురదగా తయారవుతుంది. వాహనాలు వెళ్లేందుకు అనువుగా లేకపోవడమే కాకుండా నడిచేందుకు సైతం వీలులేక రాత్రివేళ బురదలో జారిపడుతున్నార్నారు. రోడ్డు అభివృద్ధి చేయాలని స్థానిక నాయకులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదని స్థానికులు వాపోతున్నారు.



కౌలు రైతు గుర్తింపు కార్డులు అందిస్తున్న తహసీల్దార్ మురళీకృష్ణ

మీ ఇంటికి - మీ భూమిలో సమస్యల పరిష్కారం

పెనమలూరు: రైతు సమస్యలను పరిష్కార వేదికే మీ ఇంటికి - మీ భూమి అని తహసీల్దార్ వి.మురళీకృష్ణ తెలిపారు. యనమలకుదురు పంచాయతీ కా ర్యాలయంలో మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభ బుధవారం జరిగింది. కౌలు మానేసినా తామే చేస్తున్నట్లు కొందరు కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందారని వారు బ్యాంకుల నుంచి రుణాలు పొందడం నేరమన్నారు. కొన్ని గ్రామాల్లో ఇలా జరిగిందని, రైతులు ప్రభుత్వాన్ని మోసం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. సభలో 11 మంది పట్టాదారు పాస్‌పుస్తకాలకు దరఖాస్తు చేయగా వారికి మంజూరు చేస్తామన్నారు. పది మంది రైతులు అడంగల్‌లో చేర్పులు, మార్పులు కోసం దరఖాస్తు చేసుకున్నారు. 17 మంది కౌలు రైతులకు రుణాల మంజూరుకు గుర్తింపు కార్డులు అందించారు. ఎంపీడీవో విమాదేవి, స్థానిక నేతలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ఔట్‌డోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సిద్ధార్థ అకాడమి సెక్రటరీ పాలడుగు లక్ష్మణరావు

ఔట్‌డోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన

ఉయ్యూరు: స్థానిక ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల ఆవరణలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 12వ ప్రణాళిక నిధులు రూ.60 లక్షలతో ఔట్‌డోర్ స్టేడియం నిర్మాణానికి సిద్ధార్థ అకాడమి సెక్రటరీ పాలడుగు లక్ష్మణరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ఆవరణలోని ఆరు లైన్ల రన్నింగ్ ట్రాక్‌ను ఎనిమిది లైన్లుగా మార్చనున్నామన్నారు. ఈ ఔట్‌డోర్ స్టేడియంలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు కూర్చొని ఆటల పోటీలు తిలకించవచ్చన్నారు. గ్యాలరీలో వ్యాయామ విభాగం, మహిళల జిమ్ కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతోపాటు క్రీడాకారుల చేంజ్ రూమ్స్ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. పట్టణంలో విద్యార్థులకు ఔట్‌డోర్ స్టేడియం నిర్మాణంతో క్రీడల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ సిహెచ్.కృష్ణారావు, కన్వీనర్లు దుర్గాప్రసాద్, వి.నాగభూషణం, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్, ప్రిన్సిపాల్ చౌదయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

120 మందికి వైద్య పరీక్షలు

ఉయ్యూరు: స్థానిక 12వ వార్డులో యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు, జయ డయాబెటిక్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 120మందికి వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. డయాబెటిక్ వ్యాధి వచ్చే అవకాశాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను డాక్టర్ కమల్‌రాజేష్ తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వైరల్, ఇతర జ్వరాలు వస్తున్నందున పరిశుభ్రత, ఆరోగ్య అలవాట్లపై అవగాహన కలిగించారు. ట్రస్టు సభ్యులు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.





నదీ పరివాహక ప్రాంతంలో పర్యటిస్తున్న రాజధాని ప్రాంత రైతు, రైతు కూలీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు

నదీ పరివాహక ప్రాంతాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మద్దూరు (కంకిపాడు): నదీ పరివాహక ప్రాంతాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జల సంరక్షకుడు రాజేంద్ర సింగ్ అన్నారు. హంసలదీవి నుంచి కర్నాటకలోని బీజాపూర్ వరకు నదీ పరివాహక ప్రాంతాల పర్యటనను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాల వల్ల జీవ రాశులు అంతరించిపోతున్నాయన్నారు. మానవాళి మనుగడకు ప్రభుత్వాలు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు నదీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి 16వ తేదీన అన్నా హజారే సమక్షంలో నదీ పరివాహక ప్రాంతాల పరిరక్షణపై భవిష్యత్ కార్యచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. ప్రొఫెసర్ విక్రం సోని, సి.రామచంద్రయ్య, పాండురంగారావు, ఎస్.ప్రాన్సిస్, వైసీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తుమ్మల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దాడికి పాల్పడ్డ మహిళపై కేసు

ఉయ్యూరు: ఇద్దరి మధ్య వివాదాన్ని పురస్కరించుకుని దాడికి పాల్పడ్డ మహిళపై రూరల్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పెద ఓగిరాలలో మద్యం దుకాణం వద్ద దాసరి శివసుబ్బారావు, కట్టా బ్రహ్మానందం మధ్య మాటా మాటా పెరిగి గొడవపడి ఇళ్లకు వెళ్లారు. వివాదం గురించి తెలుసుకున్న శివసుబ్బారావు భార్య దాసరి జ్యోతి కల్పించుకుని బ్రహ్మానందం తల్లి కట్టా భూదేవి, కుమారుడు సాయిబాబును రాయితో కొట్టి గాయపరిచింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ దేవినేని రాజా

పంచాయతీ భవనానికి శంకుస్థాపన

దావులూరు (కంకిపాడు): మండలంలో శిథిలావస్థకు చేరిన పంచాయతీ భవనాల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. దావులూరు రూ.15 లక్షలతో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మంతెన, దావులూరు గ్రామాల్లో పంచాయతీ, ఎన్ఆర్ఈజీఎస్ శాఖల సంయుక్త సహకారంతో నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేస్తున్నారన్నారు. ఉప్పులూరులో కూడా పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరిందన్నారు. ఆ భవనానికి కూడా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ద్వారా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణ ప్రసాద్, సర్పంచ్ చాట్ల వాణి, టీడీపీ మండల అధ్యక్షుడు కొండవీటి శివయ్య, జల్లి కోటేశ్వరరావు, రాజ్‌కుమార్, నత్తా నాంచారయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ గురువారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ వెంకన్న గురువారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

తెలుగుజాతి ఖ్యాతిని చాటిన పింగళి

చిట్టినగర్ : తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి పింగళి వెంకయ్య అని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, సీనియర్ పాత్రికేయుడు తుర్లపాటి కుటుంబరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి భారతరత్న ఇవ్వాలన్నారు. జాతీయ పతాక రూపశిల్పి పింగళి జయంతి కార్యక్రమం పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ అండ్ స్మారక సంస్థ ఆధ్వర్యాన బుధవారం కొత్తపేట అన్నపూర్ణాదేవి వీఎంసీ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. తొలుత పింగళి వెంకయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే జాలీల్‌ఖాన్, డిప్యూటీ మేయర్ గోగుల రమణరావు, తుర్లపాటి కుటుంబరావు, కార్పొరేటర్ సుకాశి సరిత, వెంకయ్య మునిమనవరాలు సుశీల తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ గాంధీజీ నగరానికి వచ్చినప్పుడు మనకు ఓ జాతీయ పతాకం ఉండాలని కొన్ని గంటల సమయంలో పతాకాన్ని రూపొందించిన గొప్పవ్యక్తి పింగళి అన్నారు. ఆయన్ను నేటితరం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు ఆర్ మాధవ, ఎన్.వి.ఎస్ సందీప్, లక్ష్మీనారాయణ, శాంతి లక్ష్మి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. సూర్యప్రభ తదితరులు పాల్గొన్నారు.



పింగళి వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థినులు

పాలఫ్యాక్టరీ వద్ద

వెంకయ్య జయంతి వేడుకలు పింగళి స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యాన బుధవారం పాలఫ్యాక్టరీ సమీపంలోని సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కార్పొరేటర్ గుర్రం కనక దుర్గ, సంస్థ నిర్వాహకురాలు అంగడాల అనిత పింగళి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వీఎంరంగా పాఠశాల విద్యార్థులకు పంచారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ప్రభు, సుభానీ తదితరులు పాల్గొన్నారు.

తేలప్రోలు రాజా హైస్కూల్లో

● పింగళి వెంకయ్య జయంతి బుధవారం కొత్తపేట తేలప్రోలు రాజా హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. తొలుత పింగళి చిత్రపటానికి ప్రిన్సిపాల్ గంగాధర్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● **విద్యాధరపురం :** నాలుగుస్తంభాల సెంటర్ వద్ద 26వ డివిజన్ బీజేపీ కమిటీ ఆధ్వర్యాన బుధవారం పింగళి వెంకయ్య జయంతి జరిగింది. ఆ పార్టీ సీనియర్ నేత సూరె సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలు వినోద్ జైన్, దివ్వెల రామానుజనేయులు, గన్నవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



తుర్లపాటి కుటుంబరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, ఇతర సభ్యులు



పింగళి వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు



పింగళి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన

రేపు వాసవీమాతకు ప్రత్యేక పూజలు

వన్‌టౌన్ : వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కన్యకాపరమేశ్వరి అన్న సత్రంలో కన్యకా పరమేశ్వరికి ఈ నెల 4న ప్రత్యేక అభిషేకం, వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సత్రం కమిటీ అధ్యక్షుడు బి.హరేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 8 గంటలకు అమ్మవారికి 27 ద్రవ్యాలతో అభిషేకం, 9 గంటలకు వరలక్ష్మి అలంకారం, సాయంత్రం 5 గంటలకు 1,108 పుష్పాలతో పుష్పార్చన, మహిళలతో లలితా సహస్రనామ పారాయణం, సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి సారె సమర్పణ తదితర కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు.

మహిళలకు టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్లు



భవానీపురంలో మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కార్పొరేటర్ యేదుపాటి రామయ్య

విద్యాధరపురం : కార్పొరేషన్ ఆధ్వర్యాన స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్‌లో భాగంగా లలిత గిరిజన మహిళా మండలి ద్వారా టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు బుధవారం భవానీపురంలో 28వ డివిజన్ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య కార్యాలయంలో సర్టిఫికెట్లను అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి మహిళల అభివృద్ధికి వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు, సర్టిఫికెట్ల ద్వారా బ్యాంకుల్లో రుణాలు తీసుకుని వ్యాపారాలు నిర్వహించుకోవచ్చున్నారు. కార్యక్రమంలో శిక్షణ అధ్యాపకురాలు దుర్గ పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతకు కుట్ర : సీపీఎం



సితార సెంటర్‌లో సీపీఎం నిరసన

కబేళా : గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతకు కేంద్రం కుట్ర పన్నుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ తెలిపారు. సీపీఎం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యాన గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతపై బుధవారం నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇక నుంచి సబ్సిడీ లేదని, నెలకు రూ.4 చొప్పున పెంచుతూ వెళ్తామని చెప్పడం సిగ్గు చేటన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలపై భారం మోపడం దారుణమన్నారు. కేంద్ర పాలకులు పెట్టుబడీదారులకు ఊడిగం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నగర కార్యదర్శి నాగోతి ప్రసాద్, నగరకార్యవర్గ సభ్యులు ఎల్.మోహన్, విజయభాస్కరరావు, సుబ్బారెడ్డి, ఐద్వా నేత పాలవల్లి తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

చిట్టినగర్ : ఆధునిక ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని కార్పొరేటర్లు గుర్రం కనకదుర్గ, నాగోతి నాగమణి అన్నారు. నిరుద్యోగ యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జాతీయ పట్టణ జీవనోపాధి సంస్థ సౌజన్యంతో వినాయక ఎడ్యుకేషన్ స్కిల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యాన బుధవారం కె.ఎల్.రావునగర్ రాకేష్ పబ్లిక్‌స్కూల్లో ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రారంభించారు. వక్తలు మాట్లాడుతూ నేడు మానవ జీవితంలో కంప్యూటర్ భాగమైందన్నారు. దీనిపై పరిజ్ఞానం పెంచుకుంటే ఉద్యోగం సాధించవచ్చన్నారు. 18 నుంచి 35 ఏళ్ల వయస్సు ఉన్న పేద, నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తారన్నారు. మూడు నెలల పాటు డి.సి.ఎ, ఎం.ఎస్.ఆఫీస్, టాలీ, డీటీపీ, కంప్యూటర్ హార్డ్ వేర్ తదితర కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నారని, దీన్ని యువత సక్రమంగా నియోగించుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు మూడు ఫొటోలు, ఆధార్ జిరాక్స్, విద్యార్హత సర్టిఫికెట్లతో స్పందించాలన్నారు. శిక్షణ ముగిసిన తర్వాత ప్రభుత్వం సర్టిఫికెట్‌ను ఇస్తుందన్నారు. కార్యక్రమంలో రాకేష్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎన్.వి.రావు, బలివాడ శివకుమార్ పట్నాయక్, సతీష్ రెడ్డి, టీడీపీ నేత గుర్రం కొండా తదితరులు పాల్గొన్నారు.



కంప్యూటర్ శిక్షణను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కనకదుర్గ

పాఠ్య పుస్తకాల అందజేత

పటమట : విజయవాడ డివిజన్ పరిధిలో కార్పొరేషన్ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు విద్యాశాఖ అధికారులు అందజేశారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి చదివే విద్యార్థులకు సైన్సు, ఇంగ్లీషు పాఠ్య పుస్తకాల కొరతపై ఆంధ్రజ్యోతిలో "చదువుకునేదెట్లా?' శీర్షికతో ప్రచురించిన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. కలెక్టర్ ఈ అంశంపై విద్యాశాఖ అధికారులపై సీరియస్ అయినట్లు సమాచారం. పాఠశాలలు ప్రారంభించి నెలన్నర దాటుతున్నా పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలను అందించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహించారో రాతపూర్వకంగా తెలపాలంటూ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. దీంతో అధికారులు వెంటనే పాఠ్య పుస్తకాలను పాఠశాలల వారీగా వారి వద్ద ఉన్న జాబితా ప్రకారం పంపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

డ్రెయిన్ పనులు ప్రారంభం



కర్రి శ్రీరాములు వీధిలో వీఎంసీ రూ. 5లక్షల ఎస్సీ నిధులతో చేట్టిన సైడ్ డ్రెయిన్, ప్యాచ్ వర్క్ పనులను బుధవారం కార్పొరేటర్ షేక్‌బీజాన్‌బి ప్రారంభించారు. కార్యక్రమంలో వైసీపీ డివిజన్ అధ్యక్షుడు ఏనుగుల సునీల్‌కుమార్, స్థానికులు రామతులసి, మీరావలి, పొల్లమ్మ, వీఎంసీ అధికారులు పాల్గొన్నారు. **- చిట్టినగర్**

మురికికూపం

- ఊర్మిళానగర్ పార్కు అధ్వానం
- మెరక చేయించాలి
- పట్టించుకునే వారే లేరు



పాకుడుపట్టి మురికికూపంగా కనిపిస్తున్న ఊర్మిళానగర్ పార్క్



అధ్వానంగా కనిపిస్తున్న పార్కు ఆవరణ

కబేళా : ఏళ్లు గడుస్తున్నా ఊర్మిళానగర్ పార్కు అభివృద్ధికి దూరంగా.. మురికికూపంగా మారుతోంది. ఈ ప్రాంతంలో పదివేల మంది జనాభా నివసిస్తున్నారు. వీరి ఆహ్లాదానికి ఈ పార్కును ఏర్పాటుచేసిన అధికారులు దీని అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదు. దీంతో ఇది నిరుపయోగంగా మారుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు నీరు అంతా పార్కులోకి చేరడంతో ఆ నీరు నిల్వ ఉండి వాసన వస్తోంది. పార్కు ఆవరణ పల్లంగా మారటంతో కురిసిన వర్షానికి కాలువలో మురుగు పొంగి లోపలకు నీరు చేరుతోంది. దీంతో పార్కు ఆవరణ పాకుడుపట్టి దారుణంగా కనిపిస్తోంది. పిచ్చి మొక్కలు, గడ్డి పెరుగుతున్నాయి. మురుగు నిల్వతో దోమల ఉధృతి అధికమవుతోంది. పార్కు ఆవరణను మెరక చేయాలని అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.

కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం



పార్కు అభివృద్ధిపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం. ఇటీవల ఆయన పార్కును పరిశీలించారు. మెరక చేయించాలని అధికారులను ఆదేశించారు. వారు పట్టించుకోవడం లేదు.

-బి.సంధ్యారాణి, కార్పొరేటర్

పార్కులో పాములు తిరుగుతున్నాయి



పార్కులో గడ్డి పెరిగి పోవడంతో పాములు, విష పురుగులు చేరుతున్నాయి. పార్కు స్థలాన్ని మెరక చేయాలి.

-రామకృష్ణ

పారిశుధ్య సమస్యలు రానీయొద్దు

- 37వ డివిజన్‌లో వీఎంసీ కమిషనర్ పర్యటన



కొండప్రాంతంలో రిటైనింగ్ వాల్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ నివాస్

చిట్టినగర్ : కొండ ప్రాంత ప్రజలకు మెట్లు, డ్రెయిన్లు, పారిశుధ్య, మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వీఎంసీ కమిషనర్ జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 37వ డివిజన్ కొండ ప్రాంతంతోపాటు, రాఘవరెడ్డి రోడ్డు, సాయిబాబాగుడి వీధి, ఆలేటివారి వీధి, క్వారీ సెంటర్, పరశురామయ్య వీధి తదితర ప్రాంతాల్లో బుధవారం కమిషనర్ పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. తొలుత 37వ డివిజన్‌లో శానిటరీ కార్యాలయాన్ని పరిశీలించి సిబ్బంది మస్టర్ విధానాన్ని, పిన్ పాయింట్ ప్రోగ్రామ్ సమాచారంతోపాటు డివిజన్‌లోని డంపర్‌బిన్ల వివరాలను మ్యాప్‌పై పరిశీలించారు. ఎప్పటికప్పుడు చెత్త వ్యర్థాలు తొలగించాలని సూచించారు. ఆలేటి వారివీధిలో పలువురు స్థానికులు మంచినీరు సక్రమంగా రావడంలేదని కమిషనర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన వెంటనే సమస్యను పరిష్కరించి పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం కొండ ప్రాంతంలో జెండా చెట్టు వద్ద రిటైనింగ్ వాల్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి తెలిపారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అంచనాలు ఇవ్వాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. క్వారీ ప్రాంతంలో కాల్వ లేక మురుగు రోడ్లపై పారుతోందని స్థానికులు తెలపగా డ్రెయిన్లకు మరమ్మతులు చేసి చెత్త వ్యర్థాలు అడ్డుపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరశురామయ్య వీధి, సాయిబాబా గుడి ప్రాంతంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఓ వృద్ధురాలు ఎన్నిసార్లు దరఖాస్తు ఇచ్చినా పింఛన్ రావడంలేదని కమిషనర్‌కు తెలియజేయగా వెంటనే పరిశీలించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఈఈ కోటేశ్వరరావు, ఏడీహెచ్ ప్రదీప్‌కుమార్, డీఈ రంగరావు, ఏఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధమవ్వాలి

గాంధీనగర్ : రైతులు, కూలీలు పోరాటాలకు సిద్ధపడాలని ఏపీ రైతు కూలీ సంఘం అధ్యక్షుడు నంబి నరసింహయ్య పిలుపునిచ్చారు. ప్రెస్‌క్లబ్‌లో బుధవారం రైతు - కూలీ సంఘం సమావేశం జరిగింది. అభివృద్ధి నినాదాల మాటున దేశవావీ వ్యవసాయాన్ని కార్పొరేట్ దోపిడీదార్లకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, బ్యాంకు రుణాల రద్దు డిమాండ్లతో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేయనున్నట్లు తెలిపారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

చిట్టినగర్ : ఇటీవల అనారోగ్యంతో 30వ డివిజన్ మార్కుపేట కొండ ప్రాంతానికి చెందిన తమ్మిన నిరంజన్ మృతి చెందాడు. బుధవారం మృతునికి చంద్రన్న భీమా ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చిన రూ 25వేలను కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ.. నిరంజన్ భార్య అన్నపూర్ణకు అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర నాగలక్ష్మి, వీఎంసీ సీవో సుగుణ తదితరులు పాల్గొన్నారు.

- ఇటీవల అనారోగ్యంతో 34వ డివిజన్‌కు చెందిన కట్టా నాగ అప్పారావు మృతి చెందాడు. బుధవారం చంద్రన్న బీమా ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చిన రూ 5వేలను మృతుని భార్య దుర్గకు కార్పొరేటర్ సుకాశి సరిత అందజేశారు.



రూ. 25వేలను అందజేస్తున్న కార్పొరేటర్ కనకదుర్గ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్థానికులకు సూచిస్తున్న జిల్లా మలేరియా అధికారి ఆదినారాయణ

చిట్టినగర్ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా ఆఫీసర్ ఆదినారాయణ, వీఎంసీ బయాలజిస్ట్ ఎ.నూకరాజు అన్నారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా బుధవారం జక్కంపూడి హౌసింగ్ కాలనీలో యాంటీ లార్వా ఆపరేషన్, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాలనీ చుట్టు పక్కల మురుగు కాల్వల్లో దోమల లార్వా పెరగకుండా ఎంఎల్ ఆయిల్స్ బాల్స్ వేశారు. నీటి తొట్టెల్లో దోమల లార్వాలను గుర్తించి పీడీపీ (పెరి డొమస్కిక్ ప్లేస్స్) చేశారు. కార్యక్రమంలో వీఎంసీ సహాయ వైద్యాధికారి రాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సితార సెంటర్‌లో గొయ్యి



సితార సెంటర్ మలుపు వద్ద ప్రమాదకరంగా గొయ్యి కనిపిస్తోంది. భారీ వాహనాల రాకపోకలు, ఇటీవల కురిసిన వానలకు ఈ సెంటర్‌లో రోడ్డుపై పెద్ద గొయ్యి పడింది. ఇది జరిగి చాలా రోజులు గడుస్తున్నా పట్టించుకున్న వారే లేరు. ఇటీవల ద్విచక్ర వాహనచోదకులు ఈ గోతిలో పడి గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. **-కబేళా**

ఊర్మిళానగర్‌లో వరాహాల సంచారం



ఊర్మిళానగర్‌లో తిరుగుతున్న పందులు

కబేళా : నగరపాలక సంస్థ పరిధిలో వరాహాల సంచారంపై నిషేధం ఉంది. అయినా ఊర్మిళానగర్ వీధుల్లో ఇవి తిరుగుతున్నాయి. కొందరు పందుల పెంపకందార్లు ఈప్రాంతంలో ఖాళీ స్థలం కనపడితే చాలు వాటిని పెంచుతున్నారు. ఇవి ఈ ప్రాంతంలో విహారం చేస్తున్నాయి. కాల్వల్లో దిగి పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు గురువారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం అక్కడకు వెళ్లారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న గురువారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

ఈవ్‌టీజింగ్ నియంత్రణకు మహిళా రక్షక్ బృందాలు



- రౌడీషీటర్లపై నిరంతరం నిఘాకు ప్రణాళిక
- బహిరంగ ప్రాంతాల్లో ధూమపానం చేస్తే జరిమానా
- నార్త్ జోన్ ఏసీపీ శ్రావణి

అజిత్‌సింగ్‌నగర్ : బస్‌స్టాప్‌లు, కళాశాలలు, పాఠశాలల వద్ద ఈవ్‌టీజింగ్ నియంత్రణకు మహిళా రక్షక్ టీంలు పని చేస్తున్నాయని నార్త్‌జోన్ ఏసీపీ శ్రావణి చెప్పారు. రౌడీషీటర్లపై నిరంతర నిఘాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బహిరంగ ధూమపానం చేసే వారికి కౌన్సిలింగ్ చేసి జరిమానా విధిస్తున్నామన్నారు. ఇటీవల అజిత్‌సింగ్‌నగర్ పీఎస్ పరిధిలోని న్యూరాజరాజేశ్వరీపేటలో నగర బహిష్కరణలో ఉన్న రౌడీషీటర్ ఖల్‌నాయక్, తన కుమారులతో కలిసి ఓ వ్యక్తిని నడిరోడ్డుపై, పట్టపగలు హత్య చేసిన నేపథ్యంలో అజిత్‌సింగ్‌నగర్ పీఎస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టిన 'నార్త్' ఏసీపీ శ్రావణితో ఆంధ్రజ్యోతి ముఖాముఖి..

శివారులోని ముఖ్యకూడళ్లలో ఆకతాయిలు విద్యార్థినులను, మహిళలను వేధిస్తున్నారు. వీటి నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఈవ్‌టీజింగ్ ఫిర్యాదులు రావడం లేదు. అయినా ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, బస్‌స్టాప్‌ల వద్ద మహిళా రక్షక్ టీంలను ఏర్పాటు చేశాం. ఈ బృందాలు సివిల్ డ్రెస్సుల్లో.. ఆకతాయిలపై దృష్టి పెడుతున్నారు. ఇటీవల నగరవ్యాప్తంగా స్పెషల్‌డ్రైవ్ నిర్వహించిన నేపథ్యంలో ఈవ్‌టీజింగ్ కేసులు తగ్గిపోయాయి.

శివారులో పేట్రేగుతున్న రౌడీషీటర్లు, నేరగాళ్లపై నిఘా లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి ?

వారిపై నిఘా ఉంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘాకు చర్యలు చేపడుతున్నాం.

అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం పీఎస్‌ల్లో సిబ్బందితీరుతో బహిష్కరణలో ఉన్న రౌడీషీటర్లు హల్‌చల్ చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

నిర్లక్ష్యం ప్రదర్శించే సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారం సీపీకు ఉంది. త్వరలోనే రెండు స్టేషన్లలో సిబ్బంది ప్రక్షాళన కార్యక్రమం చేపడతాం.

పట్టపగలు హత్య నేపథ్యంలో శివారులో వారం గడిచినా భయం వెంటాడుతూనే ఉంది. ప్రజలకు ఎలాంటి భరోసా ఇస్తారు?

వారం రోజులుగా న్యూఆర్ఆర్ పేటలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం. అల్లర్లకు పాల్పడే రౌడీషీటర్లను అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ చేస్తున్నాం. 24 గంటల్లో హంతకులను పట్టుకుని జైలుకు పంపాం. నిఘా వైఫల్యంగా గుర్తించి స్టేషన్ సీఐను సస్పెండ్ చేశాం. అనుమానితులు సంచరించినా, అల్లర్లకు పాల్పడే వ్యక్తుల వివరాలను ప్రజలు పోలీసులకు అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతున్నాం.

స్వచ్ఛత జాడేది..!

- డంపింగ్‌యార్డ్‌లా వాంబేకాలనీ ప్రధాన రహదారి
- పరిసరాలు అస్తవ్యస్తం
- వనం-మనం ఇక్కడ నిర్వహించాలి

అజిత్‌సింగ్‌నగర్ : ఐదు వేల కుటుంబాలకు ప్రధాన రహదారి అది. ఇక్కడ ఉన్న డిస్నీల్యాండ్‌కు వచ్చే పర్యాటకులు రాకపోకలు సాగించే మార్గం అది.. అలాంటి ప్రధాన రహదారిపై రాకపోకలు సాగించాలంటే ముక్కు మూసుకోవాల్సిందే. ఇక్కడ స్వచ్ఛత జాడే కానరావడం లేదు. స్వచ్ఛతకే పెద్ద పీటంటూ పాలకులు, అధికారులు ఊకదంపుడు ప్రసంగాలు చేస్తుంటే ఇక్కడి పరిస్థితి చూసిన వారు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇలాంటి దుస్థితిలో వాంబేకాలనీ ప్రధాన రోడ్డు ఉంది. డిస్నీల్యాండ్ రోడ్డులో పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించి సుందరంగా తీర్చిదిద్దాల్సిన ప్రజారోగ్య విభాగం రోడ్డు వెంట చెత్త, వ్యర్థాలను డంప్ చేస్తోంది. వాటిలో పందులు చేరి పరిసరాలను అస్తవ్యస్తం చేస్తున్నాయి. వాంబేకాలనీ మొదట్లో స్వచ్ఛత జాడ కానరావడం లేదు. వీఎంసీ పరిధిలో పందుల నిషేధం ఉన్నా వాంబేకాలనీ ప్రధాన రోడ్డులో పందులు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. అసలే వైరల్ జ్వరాల సీజన్ వెంటాడుతున్న తరుణంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాల్సిన పాలకులు, అధికారులు ప్రధాన రహదారి.. చెత్త డంపింగ్‌యార్డుగా మారుతున్నా పట్టించుకోక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది.



వాంబేకాలనీలో డిస్నీల్యాండ్ ప్రధాన రోడ్డు వెంట చెత్త, వ్యర్థాలు

వనం-మనం ఇక్కడ నిర్వహిస్తే మేలు

పర్యావరణ-పరిరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనం-మనం కార్యక్రమాలు శివారులో మొక్కుబడిగా సాగుతున్నాయి. చూడముచ్చటగా కనిపించే ప్రాంతాల్లో నాలుగు మొక్కలు నాటి ఫొటోలకు ఫోజులిచ్చి ప్రజాప్రతినిధులు, అధికారులు జారుకుంటున్నారు. డిస్నీల్యాండ్ రోడ్డు వెంట వనం-మనం కార్యక్రమాలు నిర్వహిస్తే పరిసరాలు మెరుగుపడి నందనవనంలా ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలి మరి.

నేర ప్రవృత్తిని వీడండి

- తీరు మారకుంటే బహిష్కరణ తప్పదు
- రౌడీ షీటర్లకు డీసీపీ క్రాంతి రాణా కౌన్సెలింగ్



రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీసీపీ క్రాంతి రాణా టాటా

గుణదల : రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడాలని లేదంటే నగర బహిష్కర తప్పదని డీసీపీ క్రాంతి రాణా టాటా హెచ్చరించారు. రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చే కార్యక్రమం సూర్యారావుపేటలోని డీసీపీ కార్యాలయం వద్ద బుధవారం జరిగింది. ముందుగా రౌడీ షీటర్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సంబంధిత అధికారులను వారి ప్రవర్తనను అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తూ నేర ప్రవృత్తిని విడనాడి సత్‌ప్రవర్తనతో మెలగాలని రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై ఇప్పటికే పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ఉపేక్షించకుండా వారిపై చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సౌత్ జోన్ పరిధిలోని గవర్నర్‌పేట, సూర్యారావుపేట, కృష్ణలంక పోలీస్ స్టేషన్ల పరిధిలోని 50 మంది రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్‌జోన్ ఇన్‌చార్జ్ ఏసీపీ వి.రాజగోపాల్, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

44, 45 డివిజన్లలో భారీగా ఓట్ల గల్లంతు

మధురానగర్ : సెంట్రల్ నియోజకవర్గంలో 44, 45 డివిజన్లలో భారీగా ఓట్లు గల్లంతయ్యాయి. ఇటీవల ఓటర్ల జాబితాపై అన్ని డివిజన్లలో జరిగిన ఇంటింటి సర్వేలో ఈ వ్యవహారం వెలుగు చూసింది. 2014లో ఎన్నికలు జరిగినపుడు జాబితా తీసుకుని సర్వే చేస్తున్న అధికారులకు కొత్త జాబితాతో పోల్చుకుంటే ఈ తేడా గుర్తించారు. 44వ డివిజన్‌లో 2014 జాబితా ప్రకారం 9,067 ఓట్లు ఉండాలి. కానీ కొత్త జాబితా ప్రకారం 3,417 ఓట్లు లేవు. 45వ డివిజన్‌లో 2014 ప్రకారం 16,396 ఓట్లు ఉండాలి. కొత్తదాని ప్రకారం 6,975 ఓట్లు లావు. దీనిపై ఆయా డివిజన్ల కార్పొరేటర్లు కాకు మల్లికార్జున యాదవ్, ఆత్కూరి రవికుమార్, 45వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పీవీఆర్ స్పందించారు. జూలై 1 నుంచి ఇంటింటి సర్వే చేస్తున్న బూత్ లెవల్ అధికారులు సరిగా విధులకు రావడం లేదన్నారు. బూత్‌లెవల్ అధికారులుగా అంగన్ వాడీ టీచర్లను, శానిటరీ అధికారులను, ఆశా వర్కర్లను వేశారు. వారు పగటి పూట విధులు ముగించుకున్న తర్వాత ఓటర్ల జాబితా సర్వే చేపట్టడంతో సమయం చాలడం లేదన్నారు. మాయమైన ఓటర్ల వివరాలు కచ్చితంగా తెలిసే అవకాశం పోయిందన్నారు. ఇళ్ల ఖాళీ చేశారా, వేరే ప్రాంతాలకు వెళ్లారా అనేది గుర్తించే అవకాశం లేదని తెలిపారు.. కమిషనర్ మరోసారి బూత్ లెవల్‌లో ఇంటింటి సర్వే పెట్టాలని.. పర్యవేక్షణ కచ్చితంగా ఉంటే జాబితాలో అసలు ఓటర్ల సంఖ్య తెలుస్తుందని వారు వివరించారు.

అధికారం కోసమే జగన్.. యాగం

- ఎన్నికలలోపే జైలుకెళ్తారు
- టీడీపీ అర్బన్ కార్యాలయ కార్యదర్శి కళ్లే నాగేశ్వరరావు

అజిత్‌సింగ్‌నగర్ : అధికారమే లక్ష్యంగా వైసీపీ నేత జగన్ రెండేళ్లపాటు యాగాన్ని సంకల్పించడం విడ్డూరంగా ఉందని టీడీపీ అర్బన్ కార్యాలయ కార్యదర్శి కళ్లే నాగేశ్వరరావు విమర్శించారు. అధికారం కాదు కదా..ఎన్నికలలోపే జగన్ జైలుకెళ్లడం ఖాయమన్నారు.. అజిత్‌సింగ్‌నగర్ సెంట్రల్ టీడీపీ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సహకరించాల్సిన ప్రధాన ప్రతిపక్షం నిరంతరం అడ్డుకుంటూ ప్రజలకు దూరమవుతోందన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా అక్కడి ప్రజలు టీడీపీ అభ్యర్థికి బ్రహ్మరథం పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ ప్రాంత ప్రజలు టీడీపీ పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, తాము నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు చెప్పారని తెలిపారు. జగన్ తీరు మారకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షహోదా కూడా దక్కదని హెచ్చరించారు. సమావేశంలో 47వ డివిజన్ కార్పొరేటర్ గండూరి మహేష్, అర్బన్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు దూండి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు వాసవీ మాతకు ప్రత్యేక పూజలు

వన్‌టౌన్ :
వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కన్యకాపరమేశ్వరి అన్న సత్రంలో కన్యకా పరమేశ్వరికి ఈ నెల 4న ప్రత్యేక అభిషేకం, వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సత్రం కమిటీ అధ్యక్షుడు బి.హరేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 8 గంటలకు అమ్మవారికి 27 ద్రవ్యాలతో అభిషేకం, 9 గంటలకు వరలక్ష్మి అలంకారం, సాయంత్రం 5 గంటలకు 1,108 పుష్పాలతో పుష్పార్చన, మహిళలతో లలితా సహస్రనామ పారాయణం, సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి సారె సమర్పణ తదితర కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు.

వీరికి జరిమానా.. ఎవరు వేయాలి!


చెరువును తలపిస్తున్న రాధానగర్‌లోని ప్రభుత్వ స్థలం


ప్రభుత్వ స్థలంలో ఇలా

- వీఎంసీ ఖాళీస్థలాలు మెరక చేయించే విషయంలో నిబంధనలు పాటించని అధికారులు
- దోమలతో జనం విలవిల

పాయకాపురం : ఖాళీస్థలాలు మెరక చేయించాలంటూ ప్రైవేటు స్థలాల యజమానులకు పదే పదే హెచ్చరికలు పంపే వీఎంసీ అధికార యంత్రాంగం తమ స్థలాలను మెరక చేయించే విషయంలో మాత్రం నిబంధనలు పాటించడం లేదు. ఖాళీ స్థలాలను మెరక చేయించకుంటే ప్రజారోగ్యం దృష్ట్యా జరిమానాలు విధిస్తామని అధికారులు హెచ్చరిక బోర్డులు పెడుతున్నారని, మరి ప్రభుత్వ స్థలాలను పట్టించుకోని కార్పొరేషన్‌కు ఎవరు జరిమానా వేయాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాయకాపురం పరిసరాల్లో అనేక ప్రైవేటు, ప్రభుత్వ ఖాళీస్థలాలు ఉన్నాయి. వీటితో దోమల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో దోమల వ్యాప్తికి కారణమవుతున్న ప్రైవేటు స్థలాలను మెరక చేయించాలంటూ స్థలాల యజమానులపై ఇటీవల కార్పొరేషన్ తీవ్ర ఒత్తిడి తీసుకువస్తోంది. హెచ్చరికల బోర్డులు పెడుతూ వారికి జరిమానాలు విధిస్తోంది. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఇది మంచి పరిణామమే.. అయితే కార్పొరేషన్ స్థలాలను మెరక చేయించే విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

స్థానికంగా రాధానగర్, రాజీవ్‌నగర్, కండ్రిక కాలనీల్లో పలు ప్రభుత్వ స్థలాలను మెరక చేయించకుండా వదిలేయడంతో దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయని వాటిపై కార్పొరేషన్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. దోమల కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని, వర్షాకాలంలో ఖాళీస్థలాల్లో నీరు నిలిచి దోమలు మరింతగా వ్యాపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ అధికారులు ముందు తమ స్థలాలు మెరక చేయించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని పలువురు కోరుతున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

గవర్నరుపేట (వన్‌టౌన్) : గవర్నరుపేట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ డీఈ మురళీమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు కుమారయ్య వీధి, జయంతి అపార్ట్‌మెంట్ ఏరియా, నజరుల్లాఖాన్ వీధి, హుస్సేన్ సాహెబ్ వీధి, మౌలానా వీధి, చెరుకుపల్లి వారి వీధుల్లో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

రైతులు, కూలీలు పోరాటాలకు సిద్ధమవ్వాలి

గాంధీనగర్ : రైతులు, కూలీలు పోరాటాలకు సిద్ధపడాలని ఏపీ రైతు కూలీ సంఘం అధ్యక్షుడు నంబి నరసింహయ్య పిలుపునిచ్చారు. ప్రెస్‌క్లబ్‌లో బుధవారం రైతు - కూలీ సంఘం సమావేశం జరిగింది. అభివృద్ధి నినాదాల మాటున దేశవాప్త వ్యవసాయాన్ని కార్పొరేట్ దోపిడీదార్లకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, బ్యాంకు రుణాల రద్దు డిమాండ్లతో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేయనున్నట్లు తెలిపారు. గరగపర్రు దళితులకు ప్రభుత్వ భూములు ఇచ్చి, ఆత్మగౌరవంతో బతికడానికి ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. తీర ప్రాంత రక్షణకు ప్రాధాన్యతను ఇచ్చి, మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సమావేశంలో రైతు కూలీ సంఘ నేతలు ఎస్.వి.కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి కె.వీరాంజనేయులు పాల్గొన్నారు.

మహిళలకు టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్లు

విద్యాధరపురం : కార్పొరేషన్ ఆధ్వర్యాన స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్‌లో భాగంగా లలిత గిరిజన మహిళా మండలి ద్వారా టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు బుధవారం భవానీపురంలో 28వ డివిజన్ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య కార్యాలయంలో సర్టిఫికెట్లను అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి మహిళల అభివృద్ధికి వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు, సర్టిఫికెట్ల ద్వారా బ్యాంకుల్లో రుణాలు తీసుకుని వ్యాపారాలు నిర్వహించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో శిక్షణ అధ్యాపకురాలు దుర్గ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

చిట్టినగర్ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా ఆఫీసర్ ఆదినారాయణ, వీఎంసీ బయాలజిస్ట్ ఎ.నూకరాజు అన్నారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా బుధవారం జక్కంపూడి హౌసింగ్ కాలనీలో యాంటీ లార్వా ఆపరేషన్, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాల్వల్లో దోమల లార్వా పెరగకుండా ఎంఎల్ ఆయిల్స్ బాల్స్ వేశారు. నీటి తొట్టెల్లో దోమల లార్వాలను గుర్తించి పీడీపీ (పెరిడొమస్టిక్ ప్లేస్) చేశారు. కార్యక్రమంలో వీఎంసీ సహాయ వైద్యాధికారి రాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలు రానీయొద్దు

చిట్టినగర్ : కొండ ప్రాంత ప్రజలకు మెట్లు, డ్రెయిన్లు, పారిశుధ్య, మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వీఎంసీ కమిషనర్ జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 37వ డివిజన్ కొండ ప్రాంతంతోపాటు, రాఘవరెడ్డి రోడ్డు, సాయిబాబాగుడి వీధి, ఆలేటివారి వీధి, క్వారీ సెంటర్, పరశురామయ్య వీధి తదితర ప్రాంతాల్లో బుధవారం కమిషనర్ పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. తొలుత 37వ డివిజన్‌లో శానిటరీ కార్యాలయాన్ని పరిశీలించి సిబ్బంది మస్తర్ విధానాన్ని, పిన్ పాయింట్ ప్రోగ్రామ్ సమాచారంతోపాటు డివిజన్‌లోని డంపర్‌బిన్ల వివరాలను మ్యాప్‌పై పరిశీలించారు. ఎప్పటికప్పుడు చెత్త వ్యర్థాలు తొలగించాలని సూచించారు. ఆలేటి వారివీధిలో పలువురు స్థానికులు మంచినీరు సక్రమంగా రావడంలేదని కమిషనర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన వెంటనే సమస్యను పరిష్కరించి పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం కొండ ప్రాంతంలో జెండా చెట్టు వద్ద రిటైనింగ్ వాల్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి తెలిపారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అంచనాలు ఇవ్వాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.

క్వారీ ప్రాంతంలో కాల్వ లేక మురుగు రోడ్లపై పారుతోందని స్థానికులు తెలపగా డ్రెయిన్లకు మరమ్మతులు చేసి చెత్త వ్యర్థాలు అడ్డుపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ కోటేశ్వరరావు, ఏడీహెచ్ ప్రదీప్‌కుమార్, డీఈ రంగరావు, ఏఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం


కంప్యూటర్ శిక్షణను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కనకదుర్గ

చిట్టినగర్ : ఆధునిక ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని కార్పొరేటర్లు గుర్రం కనకదుర్గ, నాగోతి నాగమణి అన్నారు. నిరుద్యోగ యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జాతీయ పట్టణ జీవనోపాధి సంస్థ సౌజన్యంతో వినాయక ఎడ్యుకేషన్ స్కిల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యాన బుధవారం కె.ఎల్.రావునగర్ రాకేష్ పబ్లిక్‌స్కూల్లో ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రారంభించారు. వక్తలు మాట్లాడుతూ నేడు మానవ జీవితంలో కంప్యూటర్ భాగమైందన్నారు. దీనిపై పరిజ్ఞానం పెంచుకుంటే ఉద్యోగం సాధించవచ్చన్నారు. 18 నుంచి 35 ఏళ్ల వయస్సు ఉన్న పేద, నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తారన్నారు. మూడు నెలల పాటు డి.సి.ఎ, ఎం.ఎస్.ఆఫీస్, టాలీ, డీటీపీ, కంప్యూటర్ హార్డ్ వేర్ తదితర కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నారని, దీన్ని యువత సక్రమంగా నియోగించుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు మూడు ఫొటోలు, ఆధార్ జిరాక్స్, విద్యార్హత సర్టిఫికెట్లతో స్పందించాలన్నారు. శిక్షణ ముగిసిన తర్వాత ప్రభుత్వం సర్టిఫికెట్‌ను ఇస్తుందన్నారు. కార్యక్రమంలో రాకేష్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎన్.వి.రావు, బలివాడ శివకుమార్ పట్నాయక్, సతీష్ రెడ్డి, టీడీపీ నేత గుర్రం కొండా తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

అజిత్‌సింగ్‌నగర్ : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడి కుటుంబానికి చంద్రన్న బీమా అందింది. పథకంలో భాగంగా తక్షణ సాయం మంజూరైన రూ.5 వేలను బుధవారం 55వ డివిజన్ కార్పొరేటర్ పిరియా జగదాంబ.. మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నేతలు సీహెచ్.శ్రీనివాసరావు, అమర్నాథ్, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతకు కుట్ర : సీపీఎం



సీపీఎం నేతల నిరసన ప్రదర్శన

కబేళా : గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతకు కేంద్రం కుట్ర పన్నుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ తెలిపారు. సీపీఎం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యాన గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతపై బుధవారం నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇక నుంచి సబ్సిడీ లేదని, నెలకు రూ.4 చొప్పున పెంచుతూ వెళ్తామని చెప్పడం సిగ్గు చేటన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలపై భారం మోపడం దారుణమన్నారు. కేంద్ర పాలకులు పెట్టుబడీదారులకు ఊడిగం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నగర కార్యదర్శి నాగోతి ప్రసాద్, నగరకార్యవర్గ సభ్యులు ఎల్.మోహన్, విజయభాస్కరరావు, సుబ్బారెడ్డి, ఐద్వా నేత పాలవల్లి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డైరీ

గద్దె రామ్మోహన్ గురువారం గుంటూరు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న గురువారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్ Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజ్‌సర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9959545058 (పటమట)

గుంపులుగా గ్రామసింహాలు

రౌడీలను, ఆకతాయిలను, దొంగలను చూస్తే జనం భయపడేవారు. ఇప్పుడు గ్రామ సింహాలను (కుక్కలు) చూస్తే బెదురుతున్నారు. రాత్రి అయ్యిందంటే చాలు కాలనీవాసులు బయటకు రావాలన్నా, ఇంటికి వెళ్లాలన్నా ఆందోళన చెందుతున్నారు. రోడ్లపై గుంపులు గుంపులుగా కుక్కలు చేరుతున్నాయి. వీటి దాడికి చిన్నపిల్లలు సైతం బలైన సంఘటనలు నగరంలో చాలా జరిగాయి. కానీ వీటి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

- రోడ్లపై సంచారం
- రాత్రయితే దాడికి సిద్ధం
- ఒంటరిగా రావాలంటేనే జనం బెంబేలు



ఒకటో డివిజన్ కృష్ణ హోటల్ రోడ్డులో



ఈఎస్ఐ ఆస్పత్రి మెయిన్ రోడ్డుపై గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు

భారతీనగర్ : గుణదల ఈఎస్ఐ ఆస్పత్రి రోడ్డులో, వెటర్నరీ కాలనీలో, ఒకటో డివిజన్‌లోని కృష్ణ హోటల్ రోడ్డు, ఊర్మిళానగర్ పట్టా భూములు ప్రాంతంలో, కరెన్సీ నగర్ కాలనీ గురునానక్ కాలనీ సమీపంలో, జయ ప్రకాష్‌నగర్, ఎల్ఐసీ కాలనీ ప్రాంతాలలో వీధి కుక్కలు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. ఇవి రోడ్ల పక్కన ఖాళీ స్థలాలను నివాసాలుగా ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఇవి రాత్రి, పగలు తేడా లేకుండా గుంపులు గుంపులుగా ఆయా రోడ్లలో సంచరిస్తున్నాయి. ముఖ్యంగా గుణదలలోని ఈఎస్ఐ రోడ్డులో నగర పాలక సంస్థ స్కూల్ సమీపంలో, ఒకటో డివిజన్ లోని కృష్ణ హోటల్ వీధిలో కుక్కలు ఎక్కువగా ఉంటున్నాయి.

ఈ రోడ్లు ప్రధాన రహదారి కావడంతో స్థానికులు అటువైపుగా ప్రయా ణించాలంటే నానా అవస్థలు పడుతున్నారు. రాత్రివేళలో ఈ రోడ్డులో ఒంటరిగా వస్తున్న వారిపై దాడికి దిగుతున్నాయి. అధికారులు ఇటీవల వీటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశామని చెపుతున్నారు. వీటి సంఖ్య తగ్గాల్సింది పోయి రోజు రోజుకు పెరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

పాఠ్య పుస్తకాల అందజేత

పటమట : విజయవాడ డివిజన్ పరిధిలో కార్పొరేషన్ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు వి అందజేశారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి చదివే విద్యార్థులకు సైన్సు, ఇంగ్లీషు పాఠ్య పుస్తకాల కొరతపై ఆంధ్రజ్యోతిలో "చదువుకునేదెట్లా?" శీర్షికన ప్రచురించిన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. కలెక్టర్ ఈ అంశంపై విద్యాశాఖ అధికారులపై సీరియస్ అయినట్లు సమాచారం. పాఠశాలలు ప్రారంభించి నెలన్నర రోజులు అవుతున్నా పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలను అందించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహించారో రాతపూర్వకంగా తెలపాలంటూ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. దీంతో అధికారులు వెంటనే పాఠ్య పుస్తకాలను పాఠశాలల వారీగా తమ వద్ద ఉన్న జాబితా ప్రకారం పంపారు.

విద్యతో పాటు విలువలు నేర్చుకోవాలి



మాట్లాడుతున్న ఇన్నర్ వీల్ క్లబ్ చైర్మన్ శ్రీదేవి

మొగల్రాజపురం : యువత కేవలం విద్యార్జనే ధ్యేయంగా కాకుండా ఉన్నత విలువలను నేర్చుకోవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ ఆధ్వర్యంలో "భారతీయత ఔన్నత్యం-ఆధునిక పోకడలు యువత పాత్ర " అంశంపై సదస్సు నిర్వహించారు. క్లబ్ చైర్మన్ శ్రీదేవి, కార్యదర్శి యశోద, కమల, నల్లగట్ల నందిని తదితరులు మాట్లాడారు. ప్రపంచ సంస్కృతులలో భారతీయ జీవన విధానం, విలువలు ఉన్నతమైనవని, కానీ నేటి టెక్నాలజీ మోజులో మారిన కుటుంబ పరి స్థితుల నేపథ్యంలో విలువలను వదిలేస్తున్నామన్నారు. మన సంస్కృతిని పరిరక్షించు కోవాలంటే చదువుతో పాటు విలువలను కూడా పెంచుకోవాలని అపుడు సమాజం బాగుటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ బాబూరావు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ టూల్స్‌పై శిక్షణ అవసరం

టెక్నాలజీ నిపుణుడు రవికాంత్

మొగల్రాజపురం : కంప్యూటర్ విద్యార్థులకు కేవలం పుస్తక పరిజ్ఞానమే కాకుండా వివిధ రకాల సాఫ్ట్‌వేర్ టూల్స్ వాడకంపై శిక్షణ అవసరని టెక్నాలజీ నిపుణుడు రవికాంత్ అన్నారు. పీబీ సిద్ధార్థ డిగ్రీ విభాగం కంప్యూటర్ సైన్సు విద్యార్థులకు రెండు రోజుల పాటు సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ టూల్స్ అంశంపై శిక్షణ కార్యక్రమాలు కళాశాలలో బుధవారం ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ వ్యాపార సంస్థలకు, పరిశ్రమలకు, విద్యా సంస్థలకు, పరిశోధనకు అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్‌లో నాణ్యతా ప్రమాణాలు ఉండాలని, చనిపోతే ఆ సాఫ్ట్‌వేర్ వాడుతున్న సంస్థ నష్టపోతుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ మేకా రమేష్, డైరెక్టర్ వి. బాబూరావు అధ్యక్షత వహి ంచగా, కంప్యూటర్ సైన్సు విభాగం అధిపతి రవికిరణ్, డిప్యూటీ హెడ్ శోభన పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతకు కుట్ర : సీపీఎం

కబేళా : గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతకు కేంద్రం కుట్ర పన్నుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.వి. కృష్ణ తెలిపారు. సీపీఎం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యాన గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతపై బుధవారం నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇక నుంచి సబ్సిడీ లేదని, నెలకు రూ.4 చొప్పున పెంచుతూ వెళ్తామని చెప్పడం సిగ్గు చేటన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలపై భారం మోపడం దారుణమన్నారు. కేంద్ర పాలకులు పెట్టుబడీదారులకు ఊడిగం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నగర కార్యదర్శి నాగోతి ప్రసాద్, నగరకార్యవర్గ సభ్యులు ఎల్.మోహన్, విజయభాస్కరరావు, సుబ్బారెడ్డి, ఐద్వా నేత పాలవల్లి తదితరులు పాల్గొన్నారు.

రేపు వాసవీమాతకు ప్రత్యేక పూజలు

వన్‌టౌన్ : వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కన్యకాపరమేశ్వరి అన్న సత్రంలో కన్యకా పరమేశ్వరికి ఈ నెల 4న ప్రత్యేక అభిషేకం, వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సత్రం కమిటీ అధ్యక్షుడు బి.హరేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 8 గంటలకు అమ్మవారికి 27 ద్రవ్యాలతో అభిషేకం, 9 గంటలకు వరలక్ష్మి అలంకారం, సాయంత్రం 5 గంటలకు 1,108 పుష్పాలతో పుష్పార్చన, మహిళలతో లలితా సహస్రనామ పారాయణం, సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి సారె సమర్పణ తదితర కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు.

ఆక్రమణల తొలగింపు

- ఐలా ఆధ్వర్యంలో
- రోడ్లపై అడ్డుగా బడ్డీకొట్లు, వాహనాల విడి భాగాల తొలగింపు



బడ్డీ కొట్టు తొలగించాలని చెపుతున్న ఐలా సభ్యులు

ఆటోనగర్ : జవహర్ ఆటోన గర్‌లో బుధవారం ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ నిర్వ హించారు. ఐలా పాలకవర్గం, ఐలా కమిషనర్ ఆధ్వర్యంలో వంద అడుగుల రోడ్డు, డిస్పోజల్ రోడ్లలో ఆక్రమణలు తొలగించారు. రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాలను క్రేన్‌తో తొలగించి ఐలా ఖాళీ స్థలంలో నిలిపారు. రోడ్లను ఆక్రమించి న బడ్డీలు, వాహనాల విడి భాగాలను తీయిం చారు. డిస్పోజల్ రోడ్డులో వ్యాపారులు తమ సామానును స్వచ్ఛందంగా తొలగించారు. ఐలా చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ మాట్లా డుతూ ఆక్రమణలపై అత్యధిక ఫిర్యాదులు రావడం వల్లే ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని విలేకరులకు తెలిపారు. ఆక్రమణల తొలగింపు లో అందరికీ ఒకే న్యాయమని, పక్షపాత వైఖరి లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐలా వైస్ చైర్మన్ పంచుమర్తి ప్రసాదరావు, కార్యదర్శి అన్నే శివనాగేశ్వరరావు, సభ్యులు దివాకరరావు, మెకానిక్ సంఘం సభ్యులు పొలాసి నాగభూషణం, గల్లా సదశివరావు (రవి) తదితరులు పాల్గొన్నారు.

బార్ పెడితే ఉద్యమం ఉధృతం



ఆందోళన చేస్తున్న ఏపీఐఐసీ కాలనీ వాసులు

ఆటోనగర్ : ఏపీఐఐసీ కాలని సమీపంలో బార్ పెడితే ఉద్యమం ఉధృతం చేస్తామని ఏటీఏ మాజీ అధ్యక్షుడు గొల్లపూడి నాగేశ్వరరావు హెచ్చ రించారు. ఏపీఐఐసీ కాలనీ ఆర్చి ఎదురుగా బార్ ఏర్పాటును నిరసిస్తూ కాలనీ మహిళలు నిర్వహిస్తున్న ధర్నా, నిరాహార దీక్షలు బుధవారానికి మూడో రోజుకు చేరు కున్నాయి. గొల్లపూడి మాట్లాడుతూ జనవాసాల మధ్య, పాఠశా లకు సమీపంలో బార్ ఏర్పాటు చేయటం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. మహిళ సంఘం నాయకు రాలు ఉమా మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ బార్‌కు అనుమతి ఇవ్వ వద్దని విజ్ఞప్తి చేశారు. అనుమతి ఇస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో గల్లా. సదాశివరావు, బెజవా డ నజీర్, పార్వతి, కుమారి, సామ్రాజ్యం, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

యనమలకుదురులో విద్యుత్‌ కోత నేడు

యనమలకుదురు (పెనమలూరు రూరల్‌): యనమలకుదురు లో గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వంశీకృష్ణ తెలిపారు. డొంకరోడ్డులో డ్రెయినేజీ నిర్మాణంలో భాగంగా విద్యుత్‌ స్తం భాలను తొలగిస్తున్న నేపథ్యంలో ఫైడియ్య వీధి నుంచి హైదరీ నగర్‌ వరకు విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు.

● కానూరు పరిధిలోని కొత్త ఆటోనగర్‌లో గురువారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కొడాలి మే ఘనాథ్‌ ఒక ప్రకటనలో తెలిపారు. పవర్‌ ట్రాన్స్‌ఫార్మర్లు మారుస్తున్న సందర్భంగా విద్యుత్‌ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

నేర ప్రవృత్తిని వీడండి

● తీరు మారకుంటే బహిష్కరణ తప్పదు
● రౌడీ షీటర్లకు డీసీపీ క్రాంతి రాణా టాటా కౌన్సెలింగ్‌


రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్‌ ఇస్తున్న డీసీపీ క్రాంతి రాణా టాటా

గుణదల : రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడాలని లేదంటే నగర బహిష్కర తప్పదని డీసీపీ క్రాంతి రాణా టాటా హెచ్చరించారు. రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్‌ ఇచ్చే కార్యక్రమం సూర్యారావుపేటలోని డీసీపీ కార్యాల యం వద్ద బుధవారం జరిగింది. ముందుగా రౌడీ షీటర్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సంబంధిత అధికారులను వారి ప్రవర్తనను అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్‌ ఇస్తూ నేర ప్రవృత్తిని విడనాడి సత్‌ప్రవర్తనతో మెలగాలని రౌడీషీ టర్లు, సస్పెక్ట్‌ షీటర్లపై ఇప్పటికే పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసినట్లు తెలి పారు. సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసి, ప్రజా శాంతి భద్ర తలకు విఘాతం కలిగించే వ్యక్తులను ఉపేక్షించకుండా వారిపై చట్టప ర చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. సౌత్‌ జోన్‌ పరిధిలోని గవర్నర్‌పేట, సూర్యారావుపేట, కృష్ణలంక పోలీస్‌ స్టేషన్ల పరిధిలోని 50 మంది రౌడీషీటర్లకు కౌన్సెలింగ్‌ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్‌ జోన్‌ ఇన్‌చార్జ్‌ ఏసీపీ వి.రాజాగోపాల్‌ సీఐలు,ఎస్‌ఐలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి అందజేత


సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌

పటమట : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన మొత్తాన్ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌ లబ్ధిదారులకు బుధవారం చెక్కుల రూపంలో అందజేశారు. 9వ డివిజన్‌కు చెందిన గూడవల్లి రఘురావుకు రూ 2.65 లక్షలు, రావి వీర రాఘవకు రూ 30 వేలు చెక్కును వారి నివాసాలకు వెళ్లి అందజేశారు. కోనేరు రాజేష్‌, చెన్నుపాటి ఉషారాణి, పజులుల్‌ రబ్‌, చలసాని రమణ, కోడూరు ఆంజనేయ వాసు, పొట్లూరి ప్రసాద్‌ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలతో బేజార్‌

● పేరుకుపోతున్న చెత్తకుప్పలు, ముళ్ల పొదలు
● వీధి కుక్కలకు నివాసంగా ● ఇబ్బందులు పడుతున్న స్థానికులు

భారతీనగర్‌ : నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో పేరుకు పోతున్న చెత్తకుప్పలు, ముళ్ల పొదలతో కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గురునానక్‌ కాలనీ సమీపంలోని అంబేద్కర్‌ కాలనీ రోడ్డులో మెయిన్‌ రోడ్డు, అంతర్గత రోడ్లలో నివాసాల మధ్య ఖాళీ స్థలాలున్నాయి. వీటి వైపు స్థల యజమానులు కన్నెత్తి చూడకపోవడంతో వాటిలో పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు పెరిగిపోయాయి. వీటిలో క్రిమికీటకాలు విష పురుగులు చేరుతు న్నా యని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఖాళీ స్థలంలో పెరిగిపోయిన చెత్త నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తోందని, వీధి కుక్కలు నివాసంగా మార్చు కుంటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై అధికారులు దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకుని స్థల యజ మానులకు నోటీసులు పంపించి మెరక చేయించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.


అంబేద్కర్‌ నగర్‌ మెయిన్‌ రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో పేరుకుపోయిన చెత్త

పీవీపీ సిద్ధార్థ అధ్యాపకుడు కృష్ణప్రసాద్‌కు డాక్టరేట్‌



కానూరు (పెనమలూరు రూరల్‌): పీవీపీ సిద్ధార్థ కళాశాల అధ్యాపకుడు పి.ఇ.ఎస్‌.ఎన్‌.కృష్ణ ప్రసాద్‌కు కంప్యూటర్‌ సైన్స్‌ అండ్‌ ఇంజనీరింగ్‌లో రాయలసీమ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ కె.శివాజీబాబు ఒక ప్రకటనలో తెలిపారు. డిజైన్‌ అండ్‌ డెవలప్‌మెంట్‌ ఆఫ్‌ ఇంటెలిజెన్స్‌ సిస్టమ్స్‌ త్రూ కాంటెక్స్ట్‌ సెన్సిటీవ్‌ అసోసియేటివ్‌ న్యూరల్‌ మెమోరీస్‌ అనే అంశంపై పరిశోధన జరిపినందుకు ఈ డాక్టరేట్‌ ప్రదానం చేశారని పేర్కొన్నారు.

నేడు, రేపు పీవీపీ సిద్ధార్థలో సెమినార్‌

కానూరు (పెనమలూరు రూరల్‌): పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్‌ కళాశాలలో ఫినిట్‌ ఎనాలిసిస్‌ ఎలిమెంట్స్‌ సాఫ్ట్‌వేర్‌పై గురువారం సెమినార్‌ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ కె.శివాజీబాబు తెలి పారు. రెండు రోజులపాటు సెమినార్‌ ఉంటుందన్నారు.

రవీంద్ర భారతిలో ఇంగ్లీషు క్లబ్‌



పటమటలంకలోని నెల్లూరి రవీంద్ర భారతి పాఠశాలలో బుధవారం ఇంగ్లీషు క్లబ్‌ నిర్వహించారు. విద్యార్థులు ఐదు 5 నిమిషాల పాటు ఆంగ్ల భాషలో మాట్లాడే పోటీలను నిర్వహించారు. ఆంగ్ల భాషలో విద్యార్థులు పట్టు సాధించాలనే ఉద్దేశ్యంతో నెలకొకసారి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్‌ ముత్తవరపు మంజుల తెలిపారు. విజేతలకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. - పటమట

కుందావారికండ్రిక సొసైటీలో చోరీ యత్నం

● కిటికీ ఊచలు వంచి లోపలికి ప్రవేశించిన వైనం
● లాకర్‌ తాళం బద్దల కొట్టేందుకు విఫలయత్నం

కుందావారికండ్రిక (విజయవాడ రూరల్‌) : విజయవాడ రూరల్‌ మండలం నున్న సమీపంలోని 59వ డివిజన్‌ కుందావారి కండ్రిక కో ఆపరేటివ్‌ సొసైటీలో మంగళవారం అర్ధరాత్రి తర్వాత చోరీ యత్నం జరిగింది. సొసైటీలో నగదు, ఇతర పత్రాలు భద్రం గానే ఉన్నాయి. ఈ ఘటన బుధవారం ఉదయం వెలుగు చూసిం ది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నున్న-అంబాపురం ఆర్‌ అండ్‌ బీ రోడ్డు పక్కన ఉన్న సొసైటీ కిటికీని పగలకొట్టి, ఊచలు వంచి కార్యాల యంలోకి ప్రవేశించారు. లాకరు గది తాళాలు పగలగొట్టి అందులోని సొమ్మును దొంగిలించేందుకే గుర్తు తెలియని వ్యక్తులు ప్రయ త్నించారని పోలీసులు అనుమానిస్తున్నారు. మంగళవారం ఎరువుల అమ్మకం ద్వారా వచ్చిన లక్షన్నరతోసహా మూడున్నర లక్షల రూపా యలు లాకరులో ఉంచారు. సొసైటీ కార్యాలయం ఊడ్చేందుకు రోజువారీ వర్కర్‌గా పనిచేస్తున్న తిరుపతరావు తాళాలు తీయగా, లోపల చిందరవందరగా ఉండటంతో సొసైటీ అధ్యక్షుడు అంజన రావు, ఉపాధ్యక్షుడు పెద వెంకటరత్నంకు సమాచారం అందిం చారు. అనంతరం నున్న రూరల్‌ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సైలు శ్రీనివాస్‌, దాస్‌ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. సీసీఎస్‌ ఏసీపీ వర్మ వచ్చి పరిశీలించారు. క్లూస్‌ టీంను రంగంలోకి దించి లాకర్‌ను ఓపెన్‌ చేసి చూడగా అందులోని రూ.3.50 లక్షలు, ఇతర పత్రాలు భద్రంగానే ఉన్నాయి. దీంతో సొసైటీ పాలకవర్గం, అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. సొసైటీ క్యాషియర్‌ బి.వెంకటేశ్వరరావు, రోజు వారీ వర్కర్‌ తిరుపతిరావు, ఇతర సిబ్బం దిని పోలీసులు విచారణ చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుధ్య సమస్యలు రానీయొద్దు

● వీఎంసీ కమిషనర్‌ పర్యటన

చిట్టినగర్‌ : కొండ ప్రాంత ప్రజలకు మెట్లు, డ్రెయిన్లు, పారిశుధ్య, మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వీఎంసీ కమిషనర్‌ జె.నివాస్‌ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముప్పై ఏడో డివిజన్‌ కొండ ప్రాంతంతోపాటు, రాఘవరెడ్డి రోడ్డు, సాయిబాబాగుడి వీధి, ఆలేటివారి వీధి, క్వారీ సెంటర్‌, పరశురామయ్య వీధి తదితర ప్రాంతాల్లో బుధవారం కమిషనర్‌ పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. తొలుత 37వ డివిజన్‌లో శానిటరీ కార్యాలయాన్ని పరిశీలించి సిబ్బంది మస్టర్‌ విధానాన్ని, పిన్‌ పాయింట్‌ ప్రోగ్రామ్‌ సమాచారంతోపాటు డివిజన్‌లోని డంపర్‌బిన్ల వివరాలను మ్యాప్‌పై పరిశీలించారు. ఎప్పటికప్పుడు చెత్త వ్యర్థాలు తొలగించాలని సూచించారు. ఆలేటి వారివీధిలో పలువురు స్థానికులు మంచినీరు సక్రమంగా రావడంలేదని కమిషనర్‌ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన వెంటనే సమస్యను పరిష్కరించి పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం కొండ ప్రాంతంలో జెండా చెట్టు వద్ద రిటైనింగ్‌ వాల్‌ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కార్పొరేటర్‌ గాదె ఆదిలక్ష్మి తెలిపారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి రిటైనింగ్‌ వాల్‌ నిర్మాణానికి అంచనాలు ఇవ్వాలని ఇంజనీరింగ్‌ అధికారులకు సూచించారు. క్వారీ ప్రాంతంలో కాల్వ లేక మురుగు రోడ్లపై పారుతోందని స్థానికులు తెలపగా డ్రెయిన్లకు మరమ్మతులు చేసి చెత్త వ్యర్థాలు అడ్డుపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.


కొండప్రాంతంలో రిటైనింగ్‌ వాల్‌ను పరిశీలిస్తున్న కమిషనర్‌ నివాస్‌